ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 327 పేజీలు: 12 వెల: 6.50


ఆర్థికరంగ నిపుణులతో ప్రధాని మోడీ భేటీ

5లో

అధికార లాంఛనాలతో శ్యాంబెనెగల్ అంత్యక్రియలు

## కృష్ణా జలాలపై ఇంకా ఎడతెగని వివాదం

### తెలంగాణ వాదనను వ్యతిరేకించిన ఎపి

### వేర్వేరుగానే చర్చలు జరగాలని ట్రిబ్యునల్‌కు విన్నపం

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జలాలకు సంబంధించి ఏపీ,తెలంగాణా రాష్ట్రాల నడుమ వివాదం కొనసాగుతుంది.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ఇచ్చిన మార్గదర్శకాలను, అంతర్రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 ప్రకారం 2023 అక్టోబర్ లో ఇచ్చిన తదుపరి సూచనలను కలిపి వినాలన్న తెలంగాణ వాదనను ఏపీ వ్యతిరేకించింది. బ్రిజేష్‌కుమార్ ట్రెబ్యునల్‌కు ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన సమాధానం ప్రకారం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన రెండు నోటిఫికేషన్లు పరస్పరం భిన్నమైనవని పేర్కొంది. తెలంగాణ వాటిని తప్పుగా అర్థం చేసుకుందని తెలిపింది. అంతర్రాష్ట్ర జల వివాద చట్టంలోని సెక్షన్ 5(23), 12లోని అధికారాలను వినియోగించుకొని పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89లోని నిబంధన ఎ, బి కింద తదుపరి నివేదిక ఇవ్వాలని 2014 మే 15న కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ ట్రెబ్యునల్ ని ఆదేశించిందని ఏపీ పేర్కొంది. అంతర్రాష్ట్ర జల వివాద చట్టం ప్రకారం ఏర్పాటైన ట్రెబ్యునల్ ప్రాజెక్టుల వారీ కేటాయింపులు చేయనిపక్షంలో చేయాలని, నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ప్రాజెక్టుల వారీగా నీటి విడుదలకు ఆపరేషన్ ప్రొటోకాల్ నిర్ణయించాలని సూచించిందని తెలిపింది. ఆ ప్రకారం నిర్ణయించిన తేదీకి ముందు ప్రాజెక్టుల వారీగా ట్రెబ్యునల్ అవార్డులు ఉన్న పక్షంలో వాటిని పునర్విభజన ద్వారా ఏర్పడే రాష్ట్రాలు గౌరవించాల్సి ఉంటుందని ఏపీ వివరించింది. దీనికి సంబంధించి సాక్ష్యాల సేకరణ గత సంవత్సరం మార్చి 23తో ముగిసిన తర్వాత సెక్షన్ 89 కింద ప్రధాన కేసు వాదనలు 2023 అక్టోబర్ 18న ప్రారంభమైనట్లు తెలిపింది. అంతర్రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 ప్రకారం తదుపరి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌ను 2023 అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిందని పేర్కొంది. దీనిని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ 2023 అక్టోబర్ 31న సుప్రీంకోర్టును ఆశ్రయించిందని వెల్లడించింది. ట్రెబ్యునల్ ఎదుట ఏపీ వాదనలు వినిపించాలని, రిట్ పిటిషన్ తుది తీర్పునకు లోబడి ఉంటుందని 2023 నవంబర్ 7న సుప్రీంకోర్టు చెప్పిందని వివరించింది. తాము దాఖలు చేసిన రిట్ పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో తెలంగాణ కోరినట్లుగా రెండూ కలిపి వాదనలు వినడానికి వీల్లేదని తెలిపింది. మొదట పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం వేరుగా వాదనలు వినాల్సిన అవసరం ఉందని ట్రెబ్యునల్‌కు ఆంధ్రప్రదేశ్ విన్నవించింది.

## ఫైబర్ నెట్ నుంచి 410 మంది తొలగింపు



### అవసరానికి మించి గతంలో నియమించారన్న చైర్మన్ జివిరెడ్డి

### ఆర్థిక అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఏపీ ఫైబర్ నెట్ నుంచి వివాదాస్పద దర్శకుడు రాంగోల్ వర్మకు రూ.1.50 కోట్లు అక్రమంగా చెల్లించారని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి ఆరోపించారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు నోటీసులు ఇచ్చి డబ్బు చెల్లించేందుకు 15 రోజులు సమయం ఇచ్చామని గుర్తుచేశారు. నిర్ణీత గడువులోగా డబ్బు చెల్లించకపోతే వర్మపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్‌లో అక్రమంగా అర్హత లేకున్నా ఉద్యోగులను నియమించిందని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి అన్నారు. స్టేట్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఉన్న ఫైబర్ నెట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ జీవీ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు 5 ఏళ్లలో అవసరానికి మించి ఎక్కువ మంది ఉద్యోగులను ఏవిధమైన నియామక ఉత్తర్వులు, లేకుండా కనీసం విచారణ లేకుండానే వాట్సప్ మెసేజ్ పెడితే వారికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. తీసుకున్నవారు సంస్థ కోసం పని చేస్తే పర్వాలేదు కాని వారు శాసనసభ్యుల ఇంట్లో వంట పనులు, పార్లమెంట్ సభ్యుల ఇంట్లో డ్రైవర్ల గా పనిచేస్తూ ఫైబర్ నెట్ నుంచి జీతాలు తీసుకుంటున్నారన్నారు. పని ఏమో వారికి సిఫార్సుల లేఖలు ఇచ్చిన వారి ఇళ్లల్లో జీతం ఏమో ఫైబర్ నెట్ కార్యాలయంలో తీసుకుంటు న్నారన్నారు. వారికి కనీసం అపాయింట్ మెంట్ లెటర్స్ కూడా లేకుండా డైరెక్ట్‌గా పేరోల్స్‌లోకి తీసుకున్నారన్నారు. అందుకే అలా గుర్తించిన 410 మందిని తొలగిస్తున్నామన్నారు. న్యాయపరంగా సమస్యలు రాకుండా సలహా తీసుకున్నాకే ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వైసీపీ నేతల ఆదేశాలతో అర్హతలు లేకుండా ఉద్యోగులను నియమించారని గుర్తుచేశారు.కొందరు ఫైబర్ నెట్‌లో నియమితులై వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఇళ్లలో పనిచేశారని చెప్పారు. >>2

## మహిళలకు మరింత ఉపాధి

### కోవర్కింగ్ స్పేస్, వర్క్‌ఫ్రం హోంతో మానవవనరుల సమర్థ వినియోగం


### రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు

### వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై జరిపిన సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యావంతులైన మహిళలకు ఉపాధి,ఉద్యోగ ప్రయోజనాలను కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.ఆధునీక టెక్నాలజీపై అత్యంత అవగాహన ఉన్న యువతులు ఇంటికే పరిమితం కావడం మంచి కాదన్నారు.వీరు తమ నైపుణ్యాభివృద్ధిని, సృజనాత్మక శక్తిని సద్వినియోగం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. రాష్ట్రాభివృద్ధిలో వీరి భాగస్వామ్య కీలకం కావాలన్నరు. రాష్ట్రంలో కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష చేశారు. కోవర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రెనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం అన్నారు. చదువుకున్న మహిళలు గృహిణిలుగా మిగిలిపోకూడదు, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కోవర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని... వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 లక్షల సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 5060 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశించారు.

**రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఎలైన్‌మెంట్‌లో ఎక్కువ వంపులు లేకుండా చూడాలి:** రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఎలైన్‌మెంట్‌లో ఎక్కువ వంపులు లేకుండా చూడాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఓఆర్ఆర్‌తో ఏడు జాతీయ రహదారుల్ని అనుసంధానించాలని సీఎం తెలిపారు. మంగళవారం జరిగిన సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్ఏఐ, సీఆర్‌డీఏ, ఆర్అండ్‌బీ అధికారులతో చంద్రబాబు సమీ క్షించారు. ఓఆర్ఆర్ ప్రతిపాదిత మ్యాప్‌ను అధికారులు సీఎంకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని సూచనలు >>2



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధి చెందిన మెదక్‌లోని వందేళ్ల చరిత్రగలిగిన చర్చి

## సిఎం చంద్రబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు

**విజయవాడ.డిసెంబరు 24,ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు ప్రజలందరికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు "ఎక్స్' వేదిక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పోస్టులో సీఎం చంద్రబాబు సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం. క్రిస్మస్ పర్వదినం అన్నారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నా శుభాకాంక్షలు . ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని >>2

## టిటిడిలో డిజిటల్ కార్పొరేషన్ సేవలు



మంగళవారం టిటిడి బోర్డు సమావేశ వివరాలను వెల్లడిస్తున్న ఇ.ఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

### ఆహారభద్రత విభాగం ఏర్పాటు

### భక్తుల నుండి అభిప్రాయసేకరణకు నిర్ణయం

### తిరుమలలో క్యాంటీన్లు ప్రముఖ బ్రాండెడ్ హోటళ్లకు కాంట్రాక్టు

### అన్నప్రసాదం విభాగంలో 258మంది కాంట్రాక్ట్ సిబ్బంది నియామకం

### టిటిడి ధర్మకర్తలమండలి కీలక నిర్ణయాలు

**తిరుమల,డిసెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అభిప్రాయసేకరణ (ఫీడ్‌బ్యాక్)విధానం చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఆమోదించింది. ఇందుకోసం ఫీడ్‌బ్యాక్ మేనేజ్‌మెంట్ సిస్టం ఏర్పాటుచేసి, ఏపి డిజిటల్ కార్పొరేషన్ సహకారంతో భక్తుల నుండి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణ యించింది. భక్తుల ఆరోగ్యం దృష్ట్యా ఆహారపదార్థాలను తనిఖీ చేసేందుకు టిటిడిలో ఆహారభద్రత విభాగం (ఫుడ్‌సేఫ్టీ)ఏర్పాటుకు ఆమోదించింది.అందుకు అనుగుణంగా సీనియర్‌ఫుడ్ సేఫ్టీ అధికారి పోస్టును శ్రీలక్ష్మీశ్రీనివాస మేన్‌పవర్ కార్పొరేషన్ ద్వారా భర్తీ చేయాలని ఆమోదం తెలిపింది. తిరుమ >>2

### ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకన్న ఆలయం

### విదేశాల్లోనూ ఆలయాల నిర్మాణానికి ఆమోదం

**తిరుమల,డిసెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని, ఖ్యాతిని విదేశాల్లోనూ వ్యాప్తిచేసేందుకు వీలుగా దేవదేవుడు శ్రీవారి ఆలయాలను మరిన్ని నిర్మించాలని టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయించింది. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలవేల్పు, నమ్మికొలిచే దైవంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలు చూపుతున్నారు. దేశంలోనే గాక విదేశాల్లోనూ ఆయా దేశాలు, రాష్ట్రాల్లో స్థిరపడిన హిందువులు, శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుల నుండి వస్తున్న విజ్ఞప్తుల మేరకు దేవుని ఆలయాలను విస్తృతంగా నిర్మించాలని యోచిస్తున్నారు. వేంకటేశ్వర స్వామి అందరి దేవుడుగా కీర్తింపబడుతుండటంతో దేశంలోనేగాక విదేశాల్లోనూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయాలను నిర్మించాలని యోచించింది. ఇదే విష యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం తిరుమలలో జరిగిన టిటిడి బోర్డు సమా వేశంలోనూ టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావు,అదనపుఇఒ చిరుమామి >>2

## ఓబుళాపురం గనుల కేసు విజయవాడ కోర్టుకు హాజరైన ఎపి,తెలంగాణ నేతలు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో ఓబులాపురం గనుల్లో 2007 జులై 21న అక్రమ మైనింగ్ పరిశీలనకు వెళ్ళిన వారిపై నమోదైన కేసుకు సంబంధించి విచారణను విజయవాడ లోని ప్రజాప్రతి నిధుల ప్రత్యేక కోర్టు వచ్చే ఏడాది జనవరి 8వ తేదీకి వాయిదా వేసింది. 21 మందిపై కేసు నమోదు చేయగా,అందులో ముగ్గురు కేసు విచారణ దశలో ఉండగానే మృతి చెందారు. మిగిలిన అందరూ ఇవాళ విచారణకు హాజరు కావాల్సిందేనని గత విచారణ సమయంలో న్యాయాధికారి ఆదేశించారు. దీంతో అభియో గాలు నమోదైన ఏపీ మంత్రి అచ్చెన్నా యుడు,మాజీ మంత్రులు నాగం జనార్ధన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, దేవినేని ఉమామహేశ్వ రరావు,నిమ్మకాయల చినరాజప్ప,పడాల అరుణ,అమరనాథ్‌రెడ్డి,వేం నరేంద్రరెడ్డి,చిన్నం బాబు రమేష్,కోళ్ళ లలితకుమారి,బొమ్మడి నారాయణరావు, మసాల పద్మజ, పూల నాగరాజు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గురుమూర్తి, మెట్టు గోవిందరెడ్డి, యలమంచిలి బాబూ రాజేంద్ర ప్రసాద్ నేడు ప్రత్యేక కోర్టు న్యాయా ధికారి ముందు హాజరయ్యారు. 2007 జులై 21ఏ అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలంలోని ఓబులాపురం ఇనుప గనుల పరిశీలనకు అప్పటి తెలుగుదేశం నేతలు ఓ బృందంగా వెళ్ళినపుడు పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసులు పేర్కొన్న అంశాలపై అభియోగాలెదుర్కొంటున్న నేతల నుండి 313 స్టేట్‌మెంట్‌ను న్యాయాధికారి రికార్డు చేశారు. తమపై తప్పుడు కేసును బనాయించారని, ఎఫ్ఐఆర్‌లో పొందుపర్చిన విధంగా తాము ఎక్కడా ఎలాంటి నేరానికి పాల్పడలేదని న్యాయాధికారి ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. న్యాయస్థానంపై విశ్వాసం ఉందని, ఖచ్చితంగా న్యాయం గెలుసు ంతని విచారణ అనంతరం అభియోగాలు ఎదుర్కొంటున్న నేతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో బలమైన నేతల్లో ఒకరైన నాగం జనార్ధన్‌రెడ్డి,ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు కోర్టు కేసులో భాగంగా రాష్ట్ర విభజన అనంతరం విజయవాడ రావడం, పాత మిత్రులను కలుసుకున్న తరుణంలో ఆప్యాయంగా ఒకరి నొకరు పలకరించుకొని తాజా పరిమాణాలపై చర్చించుకున్నారు.




## కాకాణి అనుచరుడిపై కేసు నమోదు

### 14 రోజులు రిమాండ్

**వెంకటాచలం(నెల్లూరు), డిసెంబరు 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅనుచరుడు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మండల వెంకటశేషయ్య పై లైంగిక వేధింపు దాడికేసును వెంకటాచలం పోలీసులు నమోదు చేశారు.విద్యుత్‌శాఖలో పని చేస్తూ భర్తమృతి చెందడంతో అతని ఉద్యోగం భార్యకు ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసిన వెంకటాచలం పోలీసులు నెల్లూరు వద్ద శేషయ్యను అదుపులోకి తీసుకొని నెల్లూరు రూరల్ పోలీస్టేషన్‌కి తరలించారు.శేషయ్యను అరెస్టు చేశారని విషయం తెలుసుకున్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి,ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి భారీగా వైసీపీ నాయకులు,కార్యకర్తలు నెల్లూరు రూరల్ పోలీస్టేషన్‌కు చేరుకున్నారు.శేషయ్యని ఎందుకు అరెస్ట్ చేశారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రాత్రి అంతా నెల్లూరురూరల్ పోలీస్ >>2

## సిఐడి మాజీ డిజి సంజయ్‌పై ఎసిబి కేసు



### ఆయన విజయవాడ వదలి వెళ్లరాదని ఆదేశం

**విజయవాడ.డిసెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీపీతో అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన సీఐడీ మాజీ డీజీ ఎన్.సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపకశాఖ డీజీ, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన ఆయన నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం సంజయ్‌పై ఏసీబీ విచారణకు ఆదేశించింది. దీనిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏసీబీ అధికారులు లేఖ రాశారు. సీఎస్ నీరబ్ కుమార్ నుంచి అనుమతి లభించడంతో సంజయ్‌పై కేసు నమోదు అయ్యింది. ఇటీవలే సంజయ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఏ1గా సంజయ్, ఏ2గా సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా, ఏ3గా క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఆన్‌లైన్‌లో జారీ చేసేందుకు అగ్నిఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు ఎన్.సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు 59.93 లక్షల రూపాయల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు ఇచ్చి, 1.19 కోట్ల రూపాయలు చెల్లించారు.

**సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్, విజయవాడ వదిలి వెళ్లవద్దని ఆదేశాలు:** సదస్సులు మొత్తం >>2

## 2027 చివరికి 'జమిలి'

### మళ్లీ వచ్చేది వైఎస్సార్సీ ప్రభుత్వమే

### కడప ముఖ్యనేతలు, కార్పొరేటర్లతో భేటీలో మాజీ సిఎం జగన్



మంగళవారం ఇడుపులపాయలో కడపముఖ్యనేతలతో మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు 24, ప్రభాతవార్త :** కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని, కష్టాలు అనేవి శాశ్వతం కాదని మనమందరం కలిసికట్టుగా పని చేయాలని , మోసపూరిత హామీలతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాడని మనం అబద్ధాలు ఆడలేకే ప్రతిపక్షంలో ఉన్నామని మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా మొదటి రోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి ఇడుపులపాయకు చేరుకుని వైయస్సార్‌ఘాట్ వద్ద దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించిన అనంతరం అభిమానులకు అభివాదం చేస్తూ అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్లోని చర్చి నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. అనంతరం కడప ముఖ్య నేతలు, కార్పొరేటర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అలవి కానీ హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పులివెందుల పర్యటనలో అన్నారు. కష్టాలు అనేవి శాశ్వతం కావు, కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని మనమందరం కలిసికట్టుగా పని చేయాలి అని దేశ చరిత్రలోనే ఏ ఒక్కరూ చేయని మంచి పనులు చేశామని, కేవలం అపద్ధాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో ఉన్నామన్నారు. మోసపూరిత హామీలతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారన్నారు. కానీ,మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే సంప్రదాయాన్ని మనం మార్చామని >>2



మంగళవారం తిరుమలలో సమావేశమైన టిటిడి బోర్డు

# టిటిడిలో డిజిటల్ కార్పొరేషన్ సేవలు

>> లో భక్తులకు నాణ్యతతో, శుభ్రమైన అన్నప్రసాదాలు తయారీ, అందించేందుకు వీలుగా అవసరమైన వరకు వివిధ విభాగాలలో 258మంది సిబ్బందిని తీసుకునేందుకు ఆమోదించారు. మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన ధర్మకర్తలమండలి సుదీర్ఘ సమావేశం జరిగింది. టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం,సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, బోర్డు సభ్యులతో కలిసి పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం సమావేశం వివరాలను ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. దేశవిదేశాల నుండి తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారని, వీరందరికీ రుచికరమైన నాణ్యతతో కూడిన నగరమైన ధరలకు అందించేందుకు పెద్దహోటళ్లు, జనతా క్యాంటీన్ల నిర్వహణ దేశంలోని ప్రముఖసంస్థలకు క్యాంటీన్ల నిర్వహణ లైసెన్స్‌ల జారీకి నూతన విధానం అమలుకు ఆమోదించారు. సాధారణ భక్తులకు తక్కువ సమయంలో దేవదేవుడు వేంకటేశ్వరస్వామి దర్శనం కలిగించేలా ఏఐ టెక్నాలజీ సాయం తీసుకోవడంపై కసరత్తుచేస్తున్నామని, ఏఐ టెక్నాలజీ అందించే విదేశీ కంపెనీల ప్రయోగాత్మక (డెమోలను) విధానాలను పరిశీలిస్తున్నామన్నారు. మరో రెండుమూడునెలల్లో సౌలభ్యమైన విధానాన్ని అమలుచేస్తామని ఛైర్మన్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిటిడి ఆలయాలు, ఆస్తుల ప్రపంచ వ్యాప్త విస్తరణ కోసం (గ్లోబల్ ఎక్స్‌పాన్షన్) అవసరమైన సూచనల కోసం నిపుణులతో కమిటీ ఏర్పాటుకు ఆమోదించారు. ఈ కమిటీ ఇచ్చే రిపోర్టు ప్రకారం తదుపరి చర్యలు తీసుకునేందుకు నిర్ణయించారు. తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి టిటిడి బోర్డు విజ్ఞప్తి చేసింది. స్విమ్స్‌కు జాతీయ స్థాయి హోదా లభిస్తే పేదలకు మరింత విస్తృతంగా వైద్యసేవలందించడానికి వీలవుతుంది. కాలినడక మార్గాల్లో తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్యసౌకర్యం అందించేందుకు అవసరమైన సివిల్ సర్జన్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది ,అత్యాధునిక వైద్యపరికరాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న సాంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ నుండి 2కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసేందుకు బోర్డు ఆమోదం. టిటిడి ఆధ్వర్యంలోని కడపజిల్లా ఒంటిమిట్ట కోదండరామాలయంలో విమానగోపురానికి 43లక్షల రూపాయలతో బంగారుకలశం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నారు.మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంలో పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థానిక సిడ్కో కేటాయించిన 3.60ఎకరాల స్థలానికి నిర్ణయించిన 20కోట్లకుపైగా ఉన్న లీజు ధరను తగ్గించాలని నిర్ణయించారు. ఇందుకోసం మహారాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని వెల్లడించారు. ఈ మీడియా ప్రతినిధులసమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, సుచిత్ర ఎల్ల, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకన్న ఆలయం

>> కృ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు ముక్తకంఠంతో ఆమోదించారు. ఇక తెలుగురాష్ట్రాల్లోనే హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతి, కర్నూలు, తమిళనాడు, మహారాష్ట్ర, హర్యానా, కాశ్మీర్, కన్యాకుమారి, భువనేశ్వర్, కురుక్షేత్ర,ముంబై ,ఢిల్లీ నగరాల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ టిటిడి ఆధీనంలోనే నిర్వహిస్తున్నారు. ఇవేగాక దేశంలోని ప్రతి రాష్ట్రరాజధాని నగరంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకోసం ఒక కమిటీ ఏర్పాటుకు ఆమోదించారు. ఈ కమిటీలో సభ్యులు ఆయా రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి రాష్ట్రప్రభుత్వం పెద్దలు, అధికారులతో చర్చిస్తారు. ఆ తరువాత ఆయా ప్రభుత్వాల నుండి సహకారం తీసుకుని, స్థలం విరాళంగా ఇస్తే శ్రీవారిఆలయాలను నిర్మించాలని ఆలోచన. హిందూ ధర్మపరిరక్షణలో ఒక భాగంగా భావిస్తున్నారు. ఇప్పటికే ఉన్న 62 ఆలయాలేగాక దేశవిదేశాల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మిస్తే అక్కడి ప్రజలు రోజూ స్వామివారి ఆలయాన్ని సందర్శించి హిందూ ధర్మాన్ని ఆచరించే అవకాశం కలుగుతుంది.

# మహిళలకు మరింత ఉపాధి

>> చేశారు,పట్టాలెక్కబోతున్న అమరావతి ఓఆర్ఆర్ వేగవంతం చేస్తున్నారు.ఇందుకు గాను ఎలైన్‌మెంట్‌కి సీఆర్‌డీఏ ఇప్పటికే జారీ చేసింది. ఆర్ రోడ్ల భవనాలశాఖ కూడా వివిధ ఇస్తే ఆ ప్రతిపాదనను ఎన్‌హెచ్ఏఐ కేంద్ర ఉపరితల రవాణాశాఖ ఆమోదం కోసం పంపిస్తుందని అధికారులు తెలిపారు. దీనికి అక్కడ భరావైతే భూసేకరణ తదితర ప్రక్రియలు ప్రారంభమౌతాయని వెల్లడించారు. ఈ ఔటర్ రింగ్‌రోడ్డుకు అయ్యే మొత్తం ఖర్చును భరించేందుకు కేంద్రం ఇప్పటికే అంగీకారం తెలిపింది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలో 189కిలోమీటర్ల పొడవున నిర్మించనున్నారు. ఓఆర్ఆర్‌తో అనుసంధానమయ్యే జాతీయ రహదారులివే. చెన్నై-కోల్‌కతా (ఎన్‌హెచ్ 16), గుంటూరు అనంతపురం (ఎన్‌హెచ్ 544డి), మచిలీపట్నం-హైదరాబాద్ (ఎన్‌హెచ్65), కొండమోడు-పేరేచర్ల (ఎన్‌హెచ్163ఇజి), ఇబ్రహీంపట్నం-జగదల్‌పూర్ (ఎన్‌హెచ్30), విజయవాడ-ఖమ్మం-నాగ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ రహదారుల్ని (ఎన్‌హెచ్ 163జి) ఓఆర్ఆర్‌తో కలపనున్నారు. అలాగే రాయలసీమ నుంచి అనంతపురం జిల్లాలోని కొడికొండ చెక్‌పోస్టు నుంచి ముప్పవరం వరకు నిర్మిస్తున్న యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును అమరావతి ఓఆర్ఆర్ వరకు పొడిగించనున్నారు.

# 410 మంది తొలగింపు

>> వేతనాల పేరిట ఏపీ ఫైబర్ నెట్ నుంచి కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాము కక్షతో దురుద్దేశంతో ఉద్యోగులను తొలగించడం లేదని అన్నారు. ఫైబర్ నెట్ సంస్థ దివాలా అంచుకు చేరిందన్నారు వై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏపీఎస్ఎఫ్ఎల్‌కు రూ.1200 కోట్ల అప్పులు చేయడం సహా రూ. 900 కోట్లు బకాయిలు పెట్టిందన్నారు. అక్రమంగా నియమితులైన ఈ ఉద్యోగులను తీయకపోతే తాము రోడ్డున పడతామన్నారు. ఎక్కువగా మాట్లాడినా గోల చేసినా శాలరీలు రికవరీ పెట్టాల్సి వస్తుందని... కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగులను నియమించిన వారికీ లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరతామన్నారు. జగన్ ప్రభుత్వంలో అప్పటి ఎండీ లెక్కలేని తనంగా వ్యవహరించారని ఆరోపించారు. అవసరాన్ని బట్టి ఉద్యోగులను తీసుకుంటామని .. కేవలం ఉద్యోగులకెళ్లేందుకే అపాయింట్‌మెంట్లను ఇవ్వమని స్పష్టం చేశారు. మరో 200 మంది ఉద్యోగుల అపాయింట్‌మెంట్లను పరిశీలిస్తున్నామని తెలిపారు. 200మంది ఉద్యోగులను మరి కొద్ది రోజుల్లో తొలగించునున్న చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నామని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి అన్నారు.ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థలో అవసరం లేకున్నా ఎక్కువ మంది ఉద్యోగులను గత ప్రభుత్వం నియమించిందని అలాంటి వారు 410 మందిని విధుల నుంచి తొలగిస్తున్నామని, ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఎ ఇంకనూ ఉద్యోగుల్లో అనర్హులు ఉంటె వారిని కూడా తొలగిస్తామన్నారు. సంస్థకు 7075 శాతం మంది అవసరం లేకున్నా ఉద్యోగులను తీసుకున్నారన్నారు. ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించాక ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల పట్ల నాకు ఏవిధమై వ్యతిరేకత లేదన్నారు. అపాయింట్ మెంట్ లెటర్స్ లేని వాళ్లను తక్షణమే తొలగిస్తున్నామన్నారు. అలాంటి వారి వల్ల నేడు సంస్థ నెలకు రూ. 4 కోట్లు చెల్లించాల్సి రావడంతోపాటు దివాలా అంచున ఉందన్నారు. ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలయకుండా ఉందని, అలాంటి వారిని ఉపేక్షించకూడదన్నారు. మేము కక్షతో దురుద్దేశంతో ఉద్యోగులను తొలగించడం లేదన్నారు. గత ప్రభుత్వం ఎపీఎస్ఎఫ్ఎల్ కు రూ. 1200 కోట్లు అప్పులు చేయడం సహా బకాయిలు రూ. 900 పెట్టిందన్నారు. అక్రమంగా నియమితులైన ఈ ఉద్యోగులను తీయకపోతే మేము రోడ్డున పడతామన్నారు.

తొలగించిన ఉద్యోగులు ఎక్కువ మాట్లాడినా, ఇబ్బందులకు గురిచేసినా ఇంతవరకూ తీసుకువెళ్లిన శాలరీలు రికవరీ పెట్టాల్సి వస్తుంది, కేసులు పెట్టాల్సి వస్తుందన్నారు. ఉద్యోగులను నియమించిన వారికీ లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరతామన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎండీ లెక్కలేని తనంగా వ్యవహరించారన్నారు.

ఇలా ఉద్యోగుల నియామకానికి అనుమతులు ఇచ్చిన వారికి లీగల్ నోటీసులు పంపిస్తామని, అవసరమైతే రికవరీ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఇష్టమొచ్చినట్లు రిక్రూట్ చేశారు... దాన్ని సరిచేయాల్సిన బాధ్యత మా పై ఉందన్నారు.. లేకపోతే మేము తప్పు చేసినవారమవుతామన్నారు. లాభాల్లో ఉన్న సంస్థ నష్టాల్లోకి వెళ్లింది.. రూ. 2,160 కోట్ల అప్పులకు వెళ్లతారా అని ప్రశ్నించారు?.. ప్రభుత్వ రంగ సంస్థను ఒక పద్ధతి ప్రకారంగా నడపాలి అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో 108 మంది ఉద్యోగుల కి నెలకు రూ. 40 లక్షలు చెల్లించగా గత ప్రభుత్వం లో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ. 4 కోట్లు చెల్లించారన్నారు. గతంలో జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగిందన్నారు. ఈ 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను పూర్తిగా నిర్వీర్యం చేసేశారన్నారు.. పెరగాల్సిన కనెక్షన్లు 10 లక్షల నుంచి సగానికి 5 లక్షలకు తగ్గి దివాళా అంచుకి సంస్థ ను తెచ్చారన్నారు. సంస్థలో జరిగిన అక్రమాలపై ఉక్కు పాదం మోపి, పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసును ఒక పద్దతి అనేది లేకుండా గత ప్రభుత్వం సంస్థను నడిపిందని ఛైర్మన్ జి.వి.రెడ్డి అన్నారు.



క్రిస్మస్ సందర్భంగా మంగళవారం చిక్‌మగళూరులో జరిగిన వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

# కొత్త సిఎస్ ఎవరు?

## నీరబ్‌కుమార్ నెలాఖరులో పదవీ విరమణ

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ కొత్త సీఎస్ ఎవ్వరనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్నారు. ఈ ఏడాది జూన్ 7న సీఎస్‌గా బాధ్యతలు తీసుకున్న ఆయన పదవీకాలం ఆ నెలాఖరుతోనే ముగిసింది. 6 నెలల పాటు సీఎస్ పదవి కాలాన్ని పొడిగించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరడంతో ఆ మేర అనుమతులు వచ్చాయి. మరోసారి ఇంకో ఆరు నెలలు పొడిగించేందుకు అవకాశం ఉంది. కానీ ఏపీ ప్రభుత్వం నుంచి ఆ దిశగా ప్రయత్నాలేమీ లేకపోవడంతో ఈ నెలాఖరుకు నీరభ్ కుమార్ పదవీ విరమణ చేయడం ఖరారైంది. ఇప్పుడు కొత్త సీఎస్ ఎవరనేది పరిశీలిస్తే సీనియరిటీ ప్రకారం 8 మంది పేర్లు జాబితాలో ఉన్నాయి. వాస్తవానికి ప్రస్తుత సీనియారిటీ అనుసరించి యర్రా శ్రీలక్ష్మి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావాల్సి ఉంది.సీనియారిటీ ప్రకారం వివాదాస్పద అధికారిణి శ్రీలక్ష్మి వివాదస్పద అధికారిణిగా ముద్రపడ్డారు.గత ప్రభుత్వానికి ఆమె సన్నిహితంగా ఉన్నారనే అభియోగాల ఉన్నాయి.సాధారణ పరిపాలనా విభాగంలో ఆమె ఉన్నారు.పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు.శ్రీలక్ష్మి తరువాత, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఇతర సర్వీసుల్లో ఉన్న సుమిత దావ్రా, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఉన్నారు. వీరిలో వైఎస్సార్సీపీ అనుకూల అధికారులుగా అభిప్రాయపడుతున్న అజయ్ జైన్‌ను సీఎస్ ఎంపిక పరిశీలనలోకి ముఖ్యమంత్రి తీసుకోరని తెలుస్తోంది. కేంద్ర సర్వీసుల్లో ఉన్న సుమిత దావ్రా పేరు పరిశీలనలోకి రాదు. మిగిలిన ఐదుగురిలో పదవీ విరమణకు దగ్గర్లో ఉన్నవారికి సీఎం ప్రాధాన్యం ఇస్తారా? లేక సీనియారిటీ ప్రకారం పదవీకాలం ఎక్కువ ఉన్న వారిని పరిగణలోకి తీసుకుంటారా? అని వేచిచూడాలి. సీనియారిటీ ప్రకారం ఐఏఎస్‌ల సర్వీసును పరిశీలిస్తే శ్రీలక్ష్మీ 1988 బ్యాచ్‌కు చెందిన అధికారిణి.. జగన్ అక్రమాస్తుల కేసుల్లోనూ ఈమెపై అభియోగాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శ్రీలక్ష్మీ నుంచి అభినందనలు స్వీకరించడానికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇష్టపడలేదు. శ్రీలక్ష్మిని సీఎస్‌గా తీసుకుంటే ఇప్పట్లో ఆమెను మార్చే అవకాశం లేదు.19ఏళ్ల అతి చిన్న వయస్సులో ఐఏఎస్ అధికారిగా ఎన్నికైన ఆమెకు సర్వీసు ఎక్కువే ఉంటుంది.అయితే ఆమె చాన్స్ దక్కే అవకాశాలు కన్పించడం లేదు.తర్వాత సీనియర్‌గా ఉన్న అనంత్ రామ్ 1990 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. సాయిప్రసాద్, ఆర్పీ సిసోదియా, అజయ్ జైన్, సుమితా దావ్రా 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు. విజయానంద్, బుడితి రాజశేఖర్ 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు. విజయానంద్ వచ్చే ఏడాది నవంబర్‌లో పదవీ విరమణ చేయనున్నారు. సాయిప్రసాద్ 2026 మే లో, ఆర్పీ సిసోదియా 2028 జనవరిలో రిటైర్మెంట్ కానున్నారు. ఈ లెక్కన ముందుగా పదవీ విరమణ చేసే వారి జాబితాలో విజయానంద్ ఉండగా ఆ తర్వాత వరుసలో సాయిప్రసాద్, సిసోదియా ఉన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ నిర్ణయాలు పరిశీలిస్తే సీనియారిటీతో సంబంధం లేకుండా ముందుగా పదవీ విరమణ చేసే వారికి అవకాశం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి.

# ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని కీలక కార్యక్రమాలకు హాజరవడానికి వెళ్లనున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీలో జరిగే మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. వాజ్‌పేయ్ రాజకీయ మార్గదర్శకత్వం, దేశభక్తి, వంటి అనేక సేవలను గుర్తు చేసుకునేందుకు ఈ వేడుకనిర్వహిస్తున్నారు.వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా ఆయనకు చంద్రబాబు నివాళు లర్పించనున్నారు. అయితే 1980 నుంచి 2004 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వాజ్‌పేయ్, ఆ సమయంలో బీజేపీని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారని చెప్పవచ్చు. ఆయన నాయక త్వంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్డీయే కూటమిని ఈ సమా వేశంలో ఎన్డీయే కూటమిలో భాగమైన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులు, బీజేపీ నేతలు పాల్గొని, దేశ రాజకీయాలపై సమీక్ష, చర్చలు జరిపే అవకాశం ఉంది.

## వారం - వర్జ్యం

**తేది : 25-12-2024, బుధవారం**
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
దశమి రా.10.30
చిత్త మ.3.21
వర్జ్యం : రా.9.36-11.23
దు.ఉ.11.53-12.37
శుభసమయం : ఉ.10.00-10.30
సా.5.30-6.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

- **మేషం :** గతానుభవముల వలన కొన్ని సమస్యల నుండి మీరు నేర్పుతో బయటపడతారు.
- **వృషభం:** కళా, కథా, సాహిత్య సినీరంగాల వారికి అనుకూలం. శుభలేఖలను అందుకొంటారు.
- **మిథునం:** మూఢనమ్మకములను వదిలిపెట్టండి. పిల్లల యొక్క విద్యావిషయముపై దృష్టిని పెడతారు.
- **కర్కాటకం :** నిర్మాణపు పనులలో వేగం కనబడుతుంది. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.
- **సింహం:** మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు కొన్ని అవార్డులు లభించవచ్చు. ఆర్థిక లాభం.
- **కన్య :** మీరు చేసే దర్యాప్తులో కొన్ని ముఖ్య రహస్యాలు తెలుస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.
- **తుల :** లావాదేవీలు క్లెయిమ్స్, ఆర్థిక పథకములు నిధుల వినియోగ విషయములో శ్రద్ధను వహించాలి.
- **వృశ్చికం:** నూతన పెట్టుబడులకు తగిన సహాయం అందిస్తారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.
- **ధనుస్సు:** ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తీరుతాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు.
- **మకరం:** మీ ప్రగతిని చూసి అసూయచెందే వారి సంఖ్య అధికమవుతుంది. మిత్రుల కలయిక.
- **కుంభం:** కోర్టు కేసుల నుండి బయటపడతారు. పట్టుదలతో, నేర్పుతో ముందుకు సాగుతారు.
- **మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిఎం చంద్రబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు

>> తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడు స్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. ప్రేమ, కరుణ, సహ నం, దయ త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసు కుందాం. సర్వ మానవాళికి మేలు కల గాలని ప్రభువును ప్రార్థిద్దాం.

# సంజయ్‌పై ఎసిబి కేసు

>> సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు సుమారు 2 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారుఖీ అని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి 2 వేరు వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా ఇప్పటికే సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయగా తాజాగా ఏసీబీ కేసు నమోదు చేసింది.సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ సంస్థల ఖాతాల్లో జమ అయిన డబ్బు ఎవరు విత్‌డ్రా చేశారు? అంతిమంగా ఎవరి వద్దకు చేరిందనే దానిపై ఏసీబీ విచారణ చేయనుంది. క్రిత్వ్యాప్, సౌత్రికా 2ఒకే చిరునామాలో ఉన్నాయని, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ డొల్ల కంపెనీ అని విజిలెన్స్ తేల్చింది. ఆ డొల్ల కంపెనీ ఏర్పాటు వెనక ఎవరు ఉన్నారు? ఎందుకు ఏర్పాటు చేశారు? నిధులు ఎలా పక్కదారి పట్టించారనేదానిపై ఏసీబీ అధికారులు వివరాలు సేకరించనున్నారు.

# కాకాణి అనుచరుడిపై కేసు నమోదు

>> స్టేషన్లో ఉంచి ఉదయం వెంకటాచలం కి తీసుకొని వచ్చి విచారించారు.శేషయ్య వెంట మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో రావడం తో మంగళవారం శేషయ్య ను నెల్లూరు కోర్టు లో హాజరు పరచగా న్యాయ మూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు

**అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు:** రాజకీయంగా ఎదురు కోలేక అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి,జైలుకు పంపినా భయపడే ప్రసక్తేలేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.అధికారం శాశ్వతంకాదని అక్రమ కేసులు బనాయించిన అధికారులకు తిరిగి మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు.

# 2027 చివరికి 'జమిలి'

>> కోవిడ్ సమయంలో కూడా సంక్షేమాన్ని ఆపలేదన్నారు. కార్యకర్తలు కాలరు ఎగరేసుకునేలా పాలన చేశామని అధైర్య పడవద్దు అన్నారు. 2027 చివరిలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అన్నారు. ప్రతికార్యకర్తకు అండగా ఉంటాం అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలతో పాటు ఇటీవల కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను కడప నాయకులు వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్పొరేషన్లలో బలం లేకపోయినా టీడీపీ నేతలు పెత్తనం కోసం ఎలా పాకులాడుతున్నారో తమ అధినేతకు వివరించగా అందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందిస్తూ మాట మీద నిలబడితే ప్రజలు వాస్తవాలను తెలుసుకుని ఆదరిస్తారని అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం మనం ప్రజల కోసమే పోరాడాలి అని ఆయన నేతలకు సూచించారు.కూటమి ప్రభుత్వం వాళ్ళు ప్రజల దగ్గరకు వెళ్ళాలంటే భయపడే పరిస్థితి నెలకొంది అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలతో సహా నీకు రూ.15 వేలు, నీకు రూ.15 వేలు అని వారి తల్లులైతే నీకు రూ.18 వేలు, ఆ అమ్మలకు తల్లులు, అత్తలు కనిపిస్తే నీకు రూ.48 వేలు అని, 20 ఏళ్లు దాటిన పిల్లవాడు ఇంట్లో కనిపిస్తే రూ.36 వేలు అని, కండువా వేసుకుని ఇంట్లోంచి రైతు బయటకు వస్తే నీకు రూ.20 వేలు అని ఇంట్లో ఎవరినీ వదిలిపెట్టకుండా ఆశపెట్టారని చెప్పారు.

వారంతా మా డబ్బులు ఏమయ్యాయని నిలదీస్తారని ఏ టీడీపీ కార్యకర్త ఎవరి ఇంటికి వెళ్ళే పరిస్థితి లేదన్నారు. 2027 చివరిలో జమిలి ఎన్నికలు అంటున్నారు అని దీనితో చంద్ర బాబు లో వణుకు మొదలు అయిందని కానీ మనలో రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళుతున్నామన్నారు. మీకు నా తమ్ముడు అవినాష్ అందుబాటులో ఉంటాడని మీకు ఏ అవసరం వచ్చినా తనను కలవండని చెప్పారు. తప్పకుండా సాయం చేస్తారన్నారు. ఇడుపులపాయ లోని జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో జగన్మోహన్ రెడ్డి తల్లి మాజీ ఎమ్మెల్యే వైఎస్ విజయమ్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సుధీకర్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, సతీష్ రెడ్డితో పాటు వైఎస్ఆర్ బంధువులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 344273
2nd Prize Rs.7000/- 04725
3rd Prize Rs.3500/-
09985 11113 16584 35874 35959
50304 60831 68094 73912 86858
4th Prize Rs.200/-
0340 1082 4168 5228 5663
6352 7098 7187 7661 8886
5th Prize Rs.100/-
0329 2482 4190 4513 5114
6839 7042 7065 8085 9488
6th Prize Rs.50/-
0189 1704 4186 6422 7781 8893
0275 1828 4427 6489 7883 9071
0418 2206 4488 6538 7923 9248
0586 2288 4636 6597 7946 9269
0743 2459 4678 6964 8015 9356
0763 2546 4702 6993 8023 9369
0924 2633 4911 7175 8025 9433
0958 2711 5038 7183 8087 9482
0984 2997 5071 7214 8174 9487
1186 3011 5180 7307 8322 9496
1221 3030 5306 7357 8377 9524
1389 3254 5442 7358 8431 9600
1419 3261 5495 7399 8524 9687
1509 3423 5538 7434 8540 9795
1520 3515 5669 7663 8585 9862
1573 3708 5795 7726 8636
1604 4093 6194 7758 8727

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 646579
2nd Prize Rs.7000/- 92914
3rd Prize Rs.3500/-
03659 11255 14688 22673 24242
36379 42651 64900 87077 89072
4th Prize Rs.200/-
0279 2094 2888 3118 3561
4150 4400 5159 6107 7722
5th Prize Rs.100/-
0951 1215 1489 2741 3111
4607 4982 8015 9378 9658
6th Prize Rs.50/-
0131 1375 2862 4481 6258 8372
0137 1411 3100 4520 6346 8472
0238 1438 3109 4756 6348 8523
0305 1627 3133 4815 6361 8621
0393 1814 3337 4926 6627 8813
0394 2078 3355 4948 6651 9016
0505 2244 3413 4964 6674 9184
0529 2252 3560 5032 6737 9665
0699 2303 3569 5203 6768 9700
0777 2359 3676 5287 7192 9705
0853 2473 3840 5371 7207 9744
0879 2571 3859 5646 7273 9884
0966 2601 4029 5819 7569 9937
0995 2705 4269 5865 7762 9958
1138 2712 4334 5996 8027 9974
1140 2716 4382 6153 8046
1228 2762 4460 6176 8128

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 448882
2nd Prize Rs.7000/- 76690
3rd Prize Rs.3500/-
17852 19377 45517 53709 55218
56119 56716 62809 93085 97570
4th Prize Rs.200/-
2440 2615 3973 4130 4137
5704 6566 7208 8168 9171
5th Prize Rs.100/-
0802 0884 2955 3175 3877
4600 7225 7433 7542 9113
6th Prize Rs.50/-
0016 2055 3120 5096 7391 8580
0090 2068 3179 5116 7664 8670
0458 2160 3380 5202 7707 8720
0479 2162 3552 5573 7765 8749
0622 2302 3659 5626 7934 8852
0828 2306 3733 5634 8022 8929
0843 2342 3964 6086 8081 9021
0879 2381 4014 6137 8103 9310
0949 2421 4086 6258 8153 9478
1101 2521 4147 6342 8254 9548
1141 2642 4697 6449 8275 9654
1198 2693 4726 6913 8293 9756
1296 2710 4733 7011 8339 9889
1322 2730 4801 7033 8367 9902
1428 2757 4937 7097 8383 9942
1475 2774 5045 7310 8513
1522 2835 5077 7355 8566

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 612999
2nd Prize Rs.7000/- 42254
3rd Prize Rs.3500/-
14834 22526 42803 65051 77927
78686 88680 89356 89947 90172
4th Prize Rs.200/-
0568 0720 2183 2241 2272
2358 2779 3798 5776 6588
5th Prize Rs.100/-
0240 3122 3591 3893 4218
4329 4795 5405 6919 8125
6th Prize Rs.50/-
0029 1599 3092 4530 6134 8292
0060 1631 3260 4538 6318 8390
0159 1763 3269 4735 6458 8570
0176 1904 3361 4818 6553 8622
0212 1923 3388 5118 6868 8722
0453 1958 3492 5241 6903 8725
0483 2011 3581 5319 7037 8742
0515 2027 3627 5342 7242 8798
0708 2094 3660 5419 7278 8981
0806 2116 4083 5507 7373 9090
0997 2161 4089 5546 7490 9159
1296 2218 4240 5755 7564 9220
1522 2415 4244 5773 7815 9411
1557 2611 4289 5868 7911 9699
1562 2712 4356 5885 8001 9974
1566 2868 4382 5902 8153
1585 2890 4494 6046 8159

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 722797
2nd Prize Rs.7000/- 59108
3rd Prize Rs.3500/-
04086 06790 13721 29812 49115
55834 69940 70241 78444 78944
4th Prize Rs.200/-
0465 1234 1620 1682 2822
4912 5158 6843 8661 9055
5th Prize Rs.100/-
0916 1685 2138 3754 4099
4624 6554 9154 9160 9322
6th Prize Rs.50/-
0013 2078 4087 5841 7163 8551
0065 2103 4143 5930 7236 8631
0146 2152 4227 6077 7307 8702
0300 2178 4308 6114 7596 8896
0399 2541 4565 6116 7605 9069
0455 2841 4744 6188 7621 9096
0554 2903 4870 6415 7641 9182
0627 2917 4880 6448 7676 9224
0790 3144 4926 6470 7740 9401
0818 3184 5043 6488 7779 9413
1235 3465 5099 6528 7806 9637
1451 3467 5154 6535 7828 9681
1584 3504 5275 6553 8174 9692
1684 3599 5535 6576 8183 9717
1693 3796 5552 6708 8341 9722
1884 3804 5613 7059 8486
2068 4031 5795 7133 8527

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 837437
2nd Prize Rs.7000/- 46260
3rd Prize Rs.3500/-
09169 20644 23320 61852 65538
65857 79168 88805 91353 97873
4th Prize Rs.200/-
0255 1238 1499 3926 4263
4624 5095 5581 7863 9425
5th Prize Rs.100/-
0765 2073 2431 2595 2910
5624 6115 8256 9063 9383
6th Prize Rs.50/-
0056 1177 2815 3977 6231 8593
0071 1356 2918 4116 6275 8712
0102 1358 2992 4234 6362 8826
0112 1364 3046 4394 6449 8886
0118 1365 3080 4657 6773 9223
0198 1449 3092 4658 6801 9230
0234 1503 3126 4798 7030 9233
0276 1662 3157 4813 7395 9294
0322 1707 3238 4815 7500 9431
0344 1845 3388 5254 7698 9755
0510 1870 3615 5646 7706 9756
0888 1945 3684 5834 7779 9763
1120 1993 3748 5856 7805 9825
1155 2203 3826 5937 8198 9861
1168 2248 3875 5945 8261 9961
1169 2563 3893 6086 8476
1170 2712 3951 6169 8514

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 272948
2nd Prize Rs.7000/- 55684
3rd Prize Rs.3500/-
40369 43779 61213 62452 83412
83476 87764 88158 95333 99860
4th Prize Rs.200/-
1384 1985 2073 3898 3963
4856 6313 7008 7036 7057
5th Prize Rs.100/-
3335 5040 7422 7563 7672
7873 7930 8319 9873 9984
6th Prize Rs.50/-
0083 2037 3239 4837 6894 8753
0555 2145 3537 4863 6923 8942
0676 2161 3554 4994 7004 9024
0834 2294 3564 5004 7006 9166
1005 2350 3740 5023 7009 9250
1100 2550 3769 5315 7177 9389
1111 2554 3776 5561 7221 9390
1147 2693 3970 5612 7452 9417
1282 2748 3978 5615 7710 9535
1379 2750 4119 5713 7923 9703
1406 2864 4198 5933 8049 9742
1515 2885 4206 5994 8087 9833
1610 2930 4338 6053 8135 9903
1704 2937 4524 6056 8289 9924
1830 2939 4652 6150 8308 9980
1848 3004 4801 6151 8357
1895 3216 4825 6730 8363

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 549781
2nd Prize Rs.7000/- 45268
3rd Prize Rs.3500/-
07670 20374 27675 34059 43969
44038 61552 82943 90332 96166
4th Prize Rs.200/-
0512 2052 3206 3717 6232
6524 8106 8882 9142 9492
5th Prize Rs.100/-
0547 1683 3208 3961 4576
5118 5799 6146 7064 7414
6th Prize Rs.50/-
0013 1672 3330 5121 7197 8424
0304 2000 3385 5308 7426 8430
0657 2028 3414 5390 7431 8561
0661 2080 3513 5417 7492 8843
0676 2090 3949 5426 7542 9022
0701 2209 3967 5437 7565 9049
0834 2277 3989 5563 7581 9088
0838 2440 4111 6472 7624 9165
0908 2543 4112 6607 7849 9182
1002 2718 4214 6669 7911 9274
1067 2917 4442 6737 7913 9485
1168 2950 4477 6918 7947 9533
1171 2995 4600 6930 7963 9629
1366 3067 4753 6973 8006 9741
1541 3223 4759 7054 8130 9793
1622 3269 4809 7172 8288
1645 3311 5039 7188 8294

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 165288
2nd Prize Rs.7000/- 44098
3rd Prize Rs.3500/-
02987 06694 26334 48077 52098
53646 65180 82879 89918 97374
4th Prize Rs.200/-
0269 0395 1357 1593 1747
4320 7663 7914 8852 9474
5th Prize Rs.100/-
1713 1864 4147 4999 5499
6424 6425 7221 8472 8870
6th Prize Rs.50/-
0068 1466 3044 5154 7756 8736
0083 1643 3319 5328 7792 8798
0273 1669 3364 5554 7888 8880
0288 1861 3435 5660 7924 8999
0353 2165 3745 5669 7958 9053
0398 2212 3879 6027 7972 9086
0562 2234 3889 6129 8090 9151
0746 2298 4004 6703 8166 9230
0821 2395 4063 6722 8178 9241
0858 2584 4289 6883 8205 9313
0915 2645 4371 6903 8240 9476
1177 2686 4552 6909 8386 9510
1186 2698 4800 7231 8415 9542
1221 2769 4851 7529 8442 9727
1227 2874 5064 7572 8528 9976
1317 2875 5111 7687 8603
1338 2977 5124 7725 8681

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 326273
2nd Prize Rs.7000/- 04887
3rd Prize Rs.3500/-
07253 45947 46052 48090 48638
53777 64863 76810 90306 92455
4th Prize Rs.200/-
0931 1393 1566 2139 3079
3447 6318 6572 6790 8164
5th Prize Rs.100/-
0366 0974 1166 1246 1288
1781 2359 3171 3889 6191
6th Prize Rs.50/-
0110 2409 3507 4999 6676 8505
0151 2466 3570 5091 6766 8524
0194 2522 3664 5122 6934 8526
0343 2570 3799 5402 7034 8577
0518 2594 3880 5420 7058 8653
0809 2652 3931 5427 7115 8792
1054 2927 4204 5484 7215 8825
1398 2930 4207 5667 7217 8962
1517 2939 4331 5706 7221 9052
1584 3020 4364 5708 7247 9152
1639 3126 4394 5827 7630 9259
1864 3146 4421 5862 7829 9652
1885 3157 4498 5898 8141 9713
1888 3247 4720 6081 8261 9791
2097 3319 4749 6123 8303 9820
2227 3332 4758 6141 8426
2258 3356 4767 6381 8496

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 454474
2nd Prize Rs.7000/- 76721
3rd Prize Rs.3500/-
19124 21202 21558 32948 43924
54145 65201 76337 87668 98478
4th Prize Rs.200/-
0423 2091 2510 2924 3528
4700 5064 5624 6521 9308
5th Prize Rs.100/-
0268 0745 2233 3900 4695
5784 6877 6924 8439 9986
6th Prize Rs.50/-
0145 1368 3066 4483 5940 6949
0190 1492 3173 4623 5976 7198
0351 1502 3201 4658 6007 7648
0382 1786 3211 4983 6018 7667
0511 1815 3334 5123 6169 7808
0520 1894 3377 5150 6178 7944
0598 2040 3685 5192 6340 7967
0720 2104 3688 5260 6468 7994
0895 2338 3742 5382 6540 8237
0918 2344 3747 5552 6570 8837
1048 2373 3877 5591 6670 9155
1058 2502 3884 5619 6736 9329
1066 2584 3955 5656 6747 9334
1161 2713 4056 5693 6782 9831
1245 2715 4117 5741 6822 9938
1297 2790 4309 5807 6878
1363 2928 4359 5937 6937

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 153861
2nd Prize Rs.7000/- 64586
3rd Prize Rs.3500/-
18383 29215 29993 31601 42404
53319 64305 75808 86972 97253
4th Prize Rs.200/-
0574 1039 1352 1875 3877
5345 5400 6460 9099 9685
5th Prize Rs.100/-
1076 1436 2138 3067 3921
5684 5959 5982 6862 9247
6th Prize Rs.50/-
0016 1689 3060 4718 6397 8627
0067 1729 3076 4781 6443 8791
0150 1791 3163 4889 6621 8834
0202 1926 3411 5014 6639 8854
0339 2015 3426 5028 6745 8967
0462 2280 3428 5053 6746 9026
0497 2391 3445 5236 6945 9152
0557 2464 3529 5317 7025 9172
0703 2483 3537 5346 7475 9463
0817 2515 3579 5407 7553 9531
0822 2571 3615 5475 7568 9759
0986 2586 3616 5495 7757 9779
0988 2768 3976 5521 7899 9841
1184 2804 4083 5634 7927 9943
1408 2849 4150 6114 7949 9968
1474 2851 4329 6207 8449
1688 2934 4505 6254 8564

# కేంద్రం నుంచి నిధులు తెస్తా!




### - జిల్లా అభివృద్ధి బాధ్యత మీదే
### - దిశ కమిటీ సమీక్షలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లా మరింత ప్రగతి సాధించేలా అన్ని శాఖల అధికారులు చొరవ చూపాలని, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) చైర్మన్, కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన 'దిశ' సమీక్ష సమావేశంలోఆయన మాట్లాడారు. జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులు ప్రణాళికలు రూపొందిస్తే ఎన్డీఏలో కేంద్రమంత్రిగా ఉన్న తాను ఆయా కేంద్ర ప్రభుత్వ శాఖలతో మాట్లాడి, ప్రత్యేకంగా నిధుల కేటాయింపులు జరిగేలా చూస్తానని చెప్పారు. జిల్లా అభివృద్ధికి కావల్సిన నిధులు, పనుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్రమోడీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా సీఎం ఆవాస్ యోజన, టిడ్కో ఇళ్లు, జలజీవన్ మిషన్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తదితర శాఖలపై అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షించుకోవల్సి ఉందన్నారు. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ సరైన ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో గత ఏడాది ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే రూ.230 కోట్ల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని, గడచిన ఐదేళ్ల లెక్క చూస్తే రూ.1000 కోట్లుకు పైగా పనులు చేసుకోలేకపోయామని, ఇది క్షమార్హం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులతో ఉద్దానంలో గత ప్రభుత్వం చేపట్టిన మంచినీటి పథకంలో పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరిగిందని అన్నారు. పాత పథకానికి చెందిన ట్యాంకులను మళ్లీ వినియోగిస్తూ ఇప్పుడు తాగేందుకు నీరు కూడా రాకుండా చేశారన్నారు. ఉద్దానం పథకంలో గతంలో పని చేసిన వారిని తొలగించి అన్యాయం చేశారని, దీనిపై ఒక్కరోజు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం పేరుతోపెద్ద కుంభకోణమే చేసిందని ఆరోపించారు. ఇళ్లు కట్టని వారికి డబ్బులు వేసి, కట్టిన వారికి మొండిచేయి చూపారని, తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాను హైకోర్టుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, నరసన్నపేట, పలాస, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, గొండు శంకర్‌లు వారి నియోజకవర్గాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జెడ్పీ సీఈఓ శ్రీధర్‌రాజా, సీపీఓ ప్రసన్నలక్ష్మి, 33 ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు హాజరయ్యారు.

# వ్యవసాయం సంస్కృతిగా గుర్తించాలి

## - రైతు దినోత్సవంలో వక్తలు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం ప్రతి ఒక్కరు సంస్కృతిగా గుర్తించాలని పలువురు అన్నారు.మన జీవితంలో వ్యవసాయం కీలకమైందన్నారు.నిజానికి వ్యవసాయమే మన దేశంలో అత్యంత పెద్ద ఆర్థిక వనరుగా గుర్తించాలన్నారు.ఈ విషయాన్ని అందురు గుర్తించాలన్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు తీసుకుని రావాలన్నారు.రైతన్న సేవలు దేశ ప్రగతి రథచక్రాలు వారికి సముచిత స్థానం కల్పిస్తూ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ పవార్ ఆధ్వర్యంలో ఘనంగా ఫార్మర్స్ డే వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ వైవిఎల్ నాయుడు రైతులను గౌరవిస్తూ పలువురు రైతన్నలను ఘనంగా సన్మానించారుఅనంతరం సి ఐ వైవియల్ నాయుడు మాట్లాడుతూ ముందుగా శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం వారికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ ఫార్మర్స్ డే వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులలో వ్యవసాయం పట్ల ఆసక్తి కలిగిస్తున్నందుకు వారికి అ బి. న ం ద న ల ు తెలియజేస్తూ,ప్రతి విద్యార్థి ని భవిష్యత్తులో ఏమవుతావని అడిగితే డాక్టర్, ఇంజనీర్, కలెక్టరు అంటారే కానీ వ్యవసాయం చేస్తానని ఎవరు అనరు.ఈ భావన మారాలి వ్యవసాయంలో కూడా విప్లవాత్మక మార్పులు వచ్చాయని లాభాల పంటలు పండించి ఒక డాక్టర్, ఇంజనీర్ కంటే ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు.అలాగే స్కూల్ యాజమాన్యం కూడా విద్యార్థులలో ఒక ఆలోచన కలిగే విధంగా ఇలాంటి ప్రోగ్రామ్ చేయటం ఎంతైనా అభినందించదగినది అని అన్నారుఈ కార్యక్రమంలో ఎజిఎం మురళీ ఆర్ ఐ వినోద్ పాల్గొన్నారు.



రైతును సత్కరిస్తున్న దృశ్యం




## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### మంత్రి పార్థసారథి

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** క్రిస్మస్ పండుగ ప్రతీ ఒక్కరి ఇంటిలోనూ సంతోషాలు నింపాలని క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగానికి ప్రతీకైన యేసు క్రీస్తు బోధనలు ప్రతీ ఒక్కరికీ అనుసరణీయమన్నారు. ప్రేమ, శాంతి, దయాగుణాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తియేసు క్రీస్తు అని ప్రతీ ఒక్కరూ ప్రేమ, దయాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రేమ, దయాగుణాన్ని ఇతరులకు పంచాలని క్రీస్తు ప్రజలకు బోధించడమే కాక, జీవించి చూపించారన్నారు. క్రైస్తవ సోదర, సోదరీ మణులందరూ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## రూ.642.82 కోట్ల విలువైన 2.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### సంతృప్తి వ్యక్తం చేస్తున్న రైతులు

**ఏలూరు,డిశంబరు,24: ప్రభాతవార్త:** ఏలూరు జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరుగుతుంది.రైతుల నుంచి చేపడుతున్న ధాన్యం కొనుగోళ్లు,బిల్లుల చెల్లింపులపై రైతులు సృంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యం సేకరిస్తున్న విధానం బాగుందని పలువురు రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. జిల్లాలో పలుమార్లు పర్యటించి ధాన్యం సేకరణ తీరును జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు వి.శ్రీలక్ష్మి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిల ప్రత్యేక పర్యవేక్షణలో జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సాఫీగా, సజావుగా జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుట కొరకు జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించారన్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రైతుల నుంచి 244 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇంతవరకు 35 వేల 706 మంది రైతుల నుంచి 2,79,534 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.రైతు కోరిన రైస్ మిల్లుకు తరలించేందుకు 82,64,849 గోనె సంచులను 2345 వాహనములను వినియోగించారు. ఇంతవరకు 642.82 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయగా అందులో ఇప్పటికే 584.95 కోట్ల రూపాయలను రైతుల యొక్క వ్యక్తిగత ఆధార్ అనుసంధానిత బ్యాంక్ ఖాతాలలో జమచేశారు. మరో రూ.56.19 కోట్ల జమ చేయు ప్రక్రియలో ఉందన్నారు.అదేవిధంగా గత ధాన్యం బకాయిలకు సంబంధించి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రైతులకు రూ.472 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించింది.

# ఆధ్యాత్మిక నగరంలో అన్నమయ్యకు అపచారం !

## - విగ్రహాం తలపై అన్యమతదేవుని టోపీ

**తిరుపతి,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనేగాక ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా, యాత్రాస్థలంగా ఖ్యాతిచెందిన తిరుపతి నగరంలో సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై సంకీర్తనలు రచించి ఆలపించినతొల వాగ్గేయకారుడు అన్నమయ్య విగ్రహానికి అపచారం జరిగింది. హిందూ మతాన్ని,విశ్వాసాలను దెబ్బతీసేలా అన్నమయ్య విగ్రహాం తలకు గుర్తుతెలియని వ్యక్తులు అన్యమతదేవుని టోపీ పెట్టడం సంచలనంగా మారింది. ఓవైపు దేశవ్యాప్తంగా హిందూమత విశ్వాసాలు కాపాడాలని, హిందు మతాన్ని ,ధర్మాన్ని వ్యాప్తిచేయాలని హిందూసంఘాలు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రచారం సాగిస్తున్న వేళ ,ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్న సమయంలో క్రిస్మస్ పర్వదినం ముందురోజు తిరుపతిలో ఈ ఘటన చోటుచేసుకోడం కలకలం రేపింది. తిరుపతి నగరంలో ప్రతి కూడలికి ఒక ఆధ్యాత్మిక పేరు, మహనీయుల పేర్లు తో అక్కడ విగ్రహా లను ప్రజా సంఘాలేగాక టిటిడి, నగర పాలక సంస్థ ఏర్పాటు చేసింది. తిరుపతిలో సబ్‌కలెక్టర్ కార్యాలయానికి ,ఏఐఆర్ కేంద్రా నికి సమీపం లోనే ఉన్న రద్దీగా ఉండే ఏఐఆర్ బైపాస్ మార్గంలోని అన్నమయ్య కూడలిలో టిటిడి కొన్నేళ్ళ క్రిందట అన్నమయ్య విగ్రహాన్ని నెలకొల్పింది. ఈ విగ్రహానికి ప్రతిరోజూ ఆధ్యాత్మిక వేత్తలు, టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పూలదండలు వేసి పూజలు చేస్తుం టారు. మంగళవారం ఉదయం అన్న మయ్యవిగ్రహానికి ఓ అన్యమతదేవుని టోపీని ధరింపజేయడం సంచలనంగా మారింది. అయితే ఇక్కడ ఈ కూడలిలో పరిసరాల్లో సిసి కెమెరాలు ఉన్నాయి. నిఘానీడలో ఈ అపవిత్రతకు, అపచారానికి ఒడిగట్టిందెవరనేది మాత్రం మిస్టరీనే. అసలు సాహసం చేసిందెవరనేది తెలియడం లేదు. మంగళవారం ఉదయం భజరంగదళ్ కార్యకర్తలు ఈ విషయం తెలుసుకుని అక్కడకు చేరుకున్నారు. విగ్రహానికి ఉన్న అన్యమతదేవుని టోపీని గుర్తించి ఆందోళనకు దిగారు. ఈ విషయంపై మంగళవారం తిరుమలలోనే ఉన్న టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు. ఇఒ శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఇతర అధికారులకు సమాచారం తెలియడంతో ఇలాంటి సంఘట నలపై కఠినంగా వ్యవహరిస్తామని, పోలీసులు విచారణ చేయాలని ఆదేశించామన్నారు. పోలీసులు పరిసరాల్లోని సిసికెమెరాల పుటేజీని పరిశీలించి చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు.



## సిఎం చంద్రబాబుకు వాకర్స్ రూ.5లక్షల విరాళం

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం సహాయ నిధికి విజయవాడ పటమట లంక వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు విరాళం ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుని కలిసి రూ.5 లక్షల చెక్కును అందించారు. అందజేసిన వారిలో గడ్డం బుచ్చారావు, మన్నెం శ్రీనివాసరావు, కడియాల మురళీ కృష్ణ, ద్రోణవల్లి సుధాకర్, కాట్రగడ్డ రామకోటేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు, ధూళిపాళ్ళ కృష్ణమూర్తి ఉన్నారు.





## భక్తులకు అన్నప్రసాదంతో బాటు మామిడి జ్యూస్ అందించండి

### - పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ వినతి

**తిరుమల,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు టిటిడి రుచిగా,శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలతోబాటు మామిడి జ్యూస్ అందించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని చిత్తూరు జిల్లా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహన్ కోరారు. చిత్తూరు. తిరుపతి జిల్లాల్లో 4లక్షలు మామిడి రైతు కుటుంబాలు ఉన్నాయని, ప్రతి ఏటా పంటచేతికి వచ్చే సమాయానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మామిడి రైతులకు మద్దతుగా టిటిడి తమ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమలలో శ్రీవారి భక్తులకు అన్నప్రసాదంతోబాటు మామిడిజ్యూస్ పంపిణీ చేయాలని సూచించారు. క్యూలైన్లు, నడక దారుల్లో భక్తులకు మామిడిజ్యూస్ అందించడం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించవచ్చని తెలిపారు. మామిడిజ్యూస్ పంపిణీ వల్ల రైతులు, కూలీలు, జ్యూస్ ఫ్యాక్టరీల కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, ఇది వారందరికీ ఆర్థిక ప్రయోజనం కలిగిస్తుందని ఎమ్మెల్యే మురళీమోహన్ మంగళవారం తిరుమలలోని బోర్డు సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామల రావును కలసి వినతిపత్రం అందించారు. భక్తులకు కూడా విశేష అనుభూతిని అందిస్తుందని అన్నారు.

# మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు కిట్టు వేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ

**విజయవాడ,.డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయం చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని , ఆయన కుమారుడు కిట్టు వేసిన పిటిషన్లపై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. విచారణకు హాజరుకావాలంటూ మచిలీపట్నం పోలీసులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పేర్నినాని, ఆయన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారించింది. అయితే ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారని న్యాయమూర్తి గుర్తుచేశారు. గడువు ముగిసిన నేపథ్యంలో పిటిషన్ విచారణపై న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని, తిరిగి పోలీసులు నోటీసులు ఇస్తే కోర్టును ఆశ్రయించేందుకు వెసులుబాటు ఇవ్వాలని న్యాయస్థానాన్ని న్యాయవాదులు అభ్యర్థించారు. అందుకు న్యాయమూర్తి అంగీకారం తెలిపారు. మచిలీపట్నంలో వైసీపీ నేత పేర్నినాని సతీమణి జయసుధ మచిలీపట్నంలోని తన గోడౌన్‌ను పౌరసరఫరాల శాఖకు లీజుకిచ్చారు. అయితే ఇందులో నిల్వ చేసిన రేషన్ బియ్యం మాయం అయ్యాయని పేర్కొంటూ చింతం కోటిరెడ్డి అనే అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ బెయిల్ పిటీషన్ మరోసారి వాయిదా పడింది. పీపీ సెలవులో ఉండటంతో మరోసారి బెయిల్ పిటీషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. ఈరోజు ప్రాసిక్యూషన్ తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సెలవు పెట్టారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరుకాకపోవటంతో పిటిషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. అలాగే కౌంటర్ దాఖలు విషయంలో పోలీసుల తీరుపై కూడా జడ్జి అసహనం వ్యక్తం చేశారు.పేర్నినాని సతీమణి జయసుధ బెయిల్ పిటిషన్‌పై వాయిదా పడటం ఇది నాలుగోసారి. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో పేర్ని నాని సతీమణి జయసుధ పేరిట ఉన్న గోదాముల్లో రేషన్ బియ్యం మాయమైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో సుమారు 187 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు బయటకు వచ్చినప్పటి నుంచి పేర్నినాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. గత పది రోజులుగా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతంలో ఉన్నారు. కొద్దిరోజుల క్రితం పేర్నినాని బయటకు వచ్చి హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ వేశారు. బెయిల్‌పై క్లారిటీ వచ్చే వరకు పేర్నినాని సతీమణిని బయటకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు పేర్నినాని భార్యపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఇటీవల పేర్నినాని కుటుంబానికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. విచారణకు సహకరించాల్సిందిగా పేర్నినాని ఇంటికి వెళ్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే పేర్నినాని ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి గోడకు నోటీసులను అంటించారు. నోటీసులను పేర్నినాని చూడకపోవడంతో మరోసారి నోటీసులు ఇస్తామని పోలీసులు చెబుతున్నారు.


## రాజ్యాంగంపై బిజెపికి అభిమానం లేదు.. అమిత్ షాని ప్రధాని వెనకేసుకొస్తున్నారు!

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ డిసెంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యాంగంపై బీజేపీక అభిమానం లేదని ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. పార్లమెంట్‌లో డా బీఆర్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్‌షా అవమానపరిచాడని, ఆయనను ప్రధాని మోడీ వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలని డిసెంబర్ 30 వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తాం అని తెలిపారు. ఆదాని అగ్రిమెంట్‌పై అవకతవకలు జరిగాయని రాయటర్స్ పత్రిక రాసిందన , సీఎం చంద్రబాబు కూడా ఆదాని అంశంపై స్పందించడం లేదన్నారు. ఆదాని అంశంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? అని రామకృష్ణ ప్రశ్నించారు. విజయవాడ దాసరి భవన్‌లో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాజీ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్, ఇతర నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ డిసెంబర్ 26 నుండి శత వార్షికోత్సవాలు ప్రారంభం అవుతాయి. సీపీఐ శత వార్షికోత్సవ సభ ఖమ్మంలో 2026 డిసెంబర్ 26న జరుగుతుంది. దేశంలో కాంగ్రెస్ సీపీఐ మాత్రమే 100 సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీలు. సంవత్సరం పొడవునా శత వార్షికోత్సవ సభలు జరుగుతాయి. 26 న విజయవాడలో శత వార్షికోత్సవ సభలు జరుగుతాయి అని చెప్పారు. పార్లమెంట్ లో డా బీఆర్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్ షా అవమానపరిచారు . ప్రధాన అమిత్ షాని వెనకేసుకొస్తున్నారు. రాజ్యాంగంపై బీజేపీకి అభిమానం లేదు. రాజ్యాంగ పీఠిక మార్చాలని బీజేపీ ఎంపీ సుప్రీంకోర్టులో కేసు వేశారు. అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలని 30 వ తేదీన దేశ వ్యాప్తంగా ఆందోళన జరుగుతుంది. ఆదాని అగ్రిమెంట్‌పై అవకతవకలు జరిగాయని రాయటర్స్ పత్రిక రాసింది. సీఎం చంద్రబాబు కూడా ఆదాని అంశంపై స్పందించడంలేదు, ఆయన బయపడుతున్నారు. ఆదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి, చిన్న చిన్న అంశాలపై స్పందిస్తున్న సీఎం ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదు ఆదాని అంశంపై పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడంలేదు? చంద్రబాబు నిద్ర పోతున్నారా? లేక నిద్ర పోయినట్లు నటిస్తున్నారా? ఆదాని అంశంపై చర్యలు తీసుకొనే వరకు సీపీఐ పోరాట చేస్తుంది అని రామకృష్ణ తెలిపారు.

# అజ్మీర్ ఉరుసుకు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 24,ప్రభాతవార్త** ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాదించే ప్రఖ్యాత సూఫీ హాజరత్ సయ్యద్ ఖాజా గరీబ్ ఉన్ నవాజ్ చిష్తీ స్వాముల వారి 813వ ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి అజ్మీర్ వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి మదార్ జంక్షన్ వెళ్లే నెంబర్ 07119 ప్రత్యేక రైలు 2025 జనవరి 2న గురువారం ఉదయం 7గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శనివారం ఉదయం 5.15గంటలకు మదార్ జంక్షన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మదార్ జంక్షన్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07120 ప్రత్యేక రైలు జనవరి 9న గురువారం తెల్లవారుజామున 4గంటలకు మదార్ జంక్షన్ నుంచి బయలుదేరి శుక్రవారం రాత్రి 11గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గమధ్యలో రేణిగుంట,కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి,డోన్,కర్నూలు సిటీ,గద్వాల, మహబూబ్ నగర్,షాద్‌నగర్, కాచిగూడ,చర్లపల్లి, కాజీపేట్,పెద్దపల్లి, మంచిర్యాల,బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్,బల్హార్షా, చంద్రాపూర్ ,సెవగ్రామ్, నాగ్‌పూర్,ఆమ్లా, జుజ్హాపూర్, భోపాల్, ఉజ్జయిని,రత్లాం, మందాసోర్,నిమచ్, చిత్తోర్ఘర్,భిల్వారా,విజయ్‌నగర్,నసిరాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి. తిరుపతి–అజ్మీర్–తిరుపతి ప్రత్యేక రైళ్లు : తిరుపతి నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 07734ప్రత్యేక రైలు జనవరి 3న శుక్రవారం ఉదయం 10.25గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి,ఆదివారం తెల్లవారుజామున 2గంటలకు అజ్మీర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అజ్మీర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07735ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జనవరి 10న శుక్రవారం రాత్రి 11.20గంటలకు అజ్మీర్ నుంచి బయలుదేరి,ఆదివారం సాయంత్రం 4.15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గ మధ్యలో ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల,బాపట్ల, తెనాలి, విజయవాడ, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్లు, మంచిర్యాల, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హార్షా,చంద్రాపూర్, సెవగ్రామ్, నాగ్‌పూర్, ఆమ్లా,భోపాల్,హిర్ధారాం నగర్, ఉజ్జయిని, రత్లాం,మందాసోర్, నిమచ్,చిత్తోర్ఘర్, భిల్వారా, విజయ్ నగర్, నసిరాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి. హైదరాబాద్–అజ్మీర్–హైదరాబాద్‌హైదరాబాద్ నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 07730 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జనవరి 3న శుక్రవారం సాయంత్రం 4గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం చేరుకుంటుంది.



## క్రిస్మస్ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** క్రిస్మస్ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి "ఎక్స్" వేదికగా శుభాకాంక్షలు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని వైయస్ జగన్ పేర్కొన్నారు. మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు

### - ముగ్గురు మృతి - మరో ముగ్గురికి గాయాలు

**కంచిలి (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 24 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం జక్కర గ్రామానికి దగ్గరలో జాతీయ రహ దారిపై మంగళవారం ఉద యం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహేంద్ర ఎక్స్‌యువి 500 కారు అతివేగంగా విద్యుత్ స్తంభానికి ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు ప్రకటన
నెం.3-6/2024-25, తేది: 18.12.2024
కాకినాడ జిల్లా కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ.డివిజన్, కాకినాడ శాఖలో 4 పనుల మొత్తం అంచనా విలువ: రూ.55.00 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్లకు సంబంధించిన పత్రములను తేది: 02.01.2025 సా.4.30గం. నుండి www.tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, కాకినాడ.
DIPR.NO. 14961/CL/ADVT/1/1/2022-23 తేదీ: 24.12.2024

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 17/2024-25/SE(WSM&S)/E.E-II (WS-M)/DB/dt.: 21-12-2024.
Number of works - 2 Works, Value of Works (ECV): Rs. 111.84 Lakhs Downloading Starting Date-24-12-2024, Down loading Ending Date: 08-01-2025 Bid submission closing date 08-01-2025, Techniqual Qualification Stage 08-01-2025 Price bid (Commercial stage) 10-01-2025
Note: Further details @ www.apeprocurement.gov.in O/o. EE-II(WSM)-8187898428
For Comessioner

వార్త

> రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవ ప్రయత్నం ఈ రెండూ కార్యసాధన అనే రథానికి రెండు చక్రాలు.
>
> న-డబ్ల్యు. ఎమర్సన్

# నాసిరకంతో ప్రజారోగ్యానికి చేటు!

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా ఉందనే చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేదిఇన్నేళ్లు దాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ కోట్లాది మంది సకాలంలో వైద్యసహాయం అందక వచ్చీరాని నాటువైద్యం బారినపడి అసువులు కోల్పోతున్నారు. భారత్‌లో దాదాపు నలభైయేడు కోట్ల మందికి పైగా అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. దేశంలో మందుల వినియోగం రానురాను పెరిగిపోతున్నది. మధ్యతరగతి వారు పెట్టేఖర్చులో అధికశాతం మందుల కొనుగోళ్లకే వెచ్చిస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొనినకిలీ నాసిరకం మందులు విచ్చలవిడిగా తయారు చేసి మార్కెట్లో అమ్ముకుంటున్నారు. ఈ యేడాది కూడా లక్షలాది రూపాయల విలువైన నాసిరకం మందులుహైదరాబాద్‌లో పట్టుకున్నారు. గత రెండు,మూడు సంవత్సరాలుగా నిందితులు ఈ నాసిరకం మందులు అమ్ముకుంటు న్నట్లు దర్యాప్తులో తేలింది. ఆ మందులతో ఎన్ని లక్షల మంది అనారోగ్యం పాలయ్యారో,ఎందరి ప్రాణాలుపోయా యో చెప్పలేని పరిస్థితి.వాస్తవంగా పట్టుబడుతున్ననకిలీ, నాసిరకం మందులు సరఫరా అవుతున్న దాంట్లో కొద్ది శాతం కూడా ఉండకపోవచ్చునని వైద్యవర్గాలే అంచనా వేస్తున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదు అయితే అంతకురెట్టింపు స్థాయిలో నకిలీ, నాణ్యత లేని మందులు సరఫరా అవుతున్నట్లు చెప్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న నకిలీ నాసిరకం మందులు ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడంవల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీ కావు. ఇలా నకిలీ మందులు వాడడంతో గతంలో ఎందరో ప్రాణాలుగాలిలో కలిసిపోయాయి. ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటుంది. ముంబాయి నాసిరకం మందులతో డజన్ మందికి పైగా మరణించడం ఆనాటి ప్రభుత్వం జెస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయివరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతి ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు.ఆ నివేదికలో ఎన్నోప్రతిపాదనలు చేశారు. అవి కాగితాలకే పరిమితమయ్యాయి. ఆ తర్వాత కూడా నిరాటంకంగా నాసిరకం మందులు విస్తారంగానే సరఫరా అవుతున్నాయి. మన దేశంలోనే కాదు ఇతర దేశాలకు భారత్ నుండి సరఫరా అవుతున్నమందుల్లో కూడా నాసిరకం ఉండడంతో దేశప్రతిష్ట కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నది. 2022లో గాంబియాలో చోటుచేసుకున్న దుర్ఘటన ప్రపంచదేశాల్లో కలవరంరేపింది. భారత్‌లో తయారైన దగ్గుమందుల్లో ప్రమాదకర స్థాయిలో నిక్షిప్తమై ఉన్న విషపూరితాలు ఈ ఘటనకు కారణమని తెలిసింది. దీనిపై భారత్ ఔషధాల నాణ్యత, భద్రతలపై అంతర్జాతీయంగా చర్చ లేపింది. భారత్‌లో తయారయ్యే కొన్ని ఔషధాల వినియోగంలో అప్రమత్తం కావాలని ప్రపంచ ఆరోగ్యసంస్థహెచ్చరించింది. భారతీయ ఔషధఉత్పత్తులను పెద్దఎత్తున వినియోగించే అమెరికాకు చెందిన ఎఫ్‌డిఏ ఇదే అంశంపై ఆందోళన వ్యక్తం చేసింది. భారతదేశంలో మందుల తయారీ కర్మాగారాలపై తనిఖీలు నామమాత్రంగా ఉన్నట్లు పేర్కొంది. మందుల తయారీ కర్మాగారాలపై పర్యవేక్షణ, తనిఖీలు నామమాత్రంగానే ఉన్నట్లు ఆయా దేశాలు పేర్కొంటున్నాయి. దేశంలో ప్రస్తుతం అమలవుతున్న ఔషధచట్టాలు 1945లో రూపొందించినవి.1988లో ఒకసారి, 2005లో మరొకసారి ఆ పాత చట్టాలకు సవరణలు చేసినా మారినపరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా మార్పులు చేపట్టలేదనే విమర్శలున్నాయి. ఉత్పత్తి ప్రక్రియలో పాటించాల్సిన పద్ధతులను చట్టాల్లో స్పష్టంగా లేకపోవడం వల్ల నాణ్యతాప్రమాణాలు దెబ్బతింటున్నాయనే వాదనలను తోసిపుచ్చలేం. చట్టాల్లో ఉన్నలొసుగులను ఆధారంగా చేసుకొని ఈ నకిలీ, నాసిరకం మందుల వ్యాపారం రోజురోజుకు విస్తరించిపోతున్నది. ఈ నకిలీ మందులవల్ల జరుగుతున్న దుష్ప్రభావాలను అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? వాడిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలుచేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాడు. దేశంలో వైద్యరంగం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మొన్నటి కరోనా రక్కసి విజృంభణలో వెలుగుచూసింది. మందుల సంగతి అటుంచి కనీసమౌలిక వసతులు లేక ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. చివరకు ప్రాణవాయువు అందించలేకపోవడంతో ప్రాణాలు కోల్పోయారంటే మనవైద్యరంగం పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కనీసం కరోనా నేర్పిన గుణపాఠంనుంచి అయినా పాలకులు ఆ కోణంలో ఆలోచించి అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికీ మందులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. మరోపక్క రకరకాల కొత్తకొత్త వ్యాధులు విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా నిరుపేద, మధ్యతరగతి వర్గాలు ఈ వ్యాధుల వలయంలో చిక్కుకుపోతున్నారు. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం మరింత క్లిష్టపరిస్థితులు ఎదుర్కో బోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

> నిజాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. అప్పుడు అబద్ధాలను ఆశ్రయించాల్సిన అవసరమే ఉండదు.
>
> రోజర్



> బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.
>
> సిసిరో



# జమిలితోనే ఎన్నికల వ్యవస్థకు సంస్కరణలా?

**ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఇటు వంటి లోపాలు అత్యధికంగా ఉన్న ఎన్నికల వ్యవస్థను సంస్కరించకుండా జమిలి ఎన్నికలు జరపడం ఎంతవరకు సబబు? జమిలి ఎన్నికలు ఏవిధంగా ఆచరణ సాధ్యమో? ఏవిధంగా ప్రజలకు మేలు చేస్తాయో? మేధావులకు సైతం అంతు చిక్కడంలేదు. కనుక ఇప్పటికైనా మొదట ఎన్నికల వ్యవస్థలోని లోపాలను తొలగించేటట్లు చర్యలు చేపట్టి తరువాత జమిలి ఎన్నికల ఆచరణకు ఉన్న సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజాస్వామ్యబద్ధంగా, వాస్తవ పరిస్థితికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం అడుగులు వేస్తేనే దేశానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అన్ని రకాలుగా మంచిది.**



కైలసాని శివప్రసాద్

వన్ నేషన్ వన్ ఎలెక్షన్ అనే నినాదంతో 129వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశమంతా ఒకేపర్యాయం ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం చాలా వేగంగా అడుగులు వేస్తూ ఉండడం గమనార్హం. అందులో భాగంగా ఉభయసభల్లో జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టేందుకు అవసరమైన అనుమతి కొరకు ఇటీవల పార్లమెంటులో జరిగిన ఓటింగ్‌లో 467 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ ఓటింగ్లో 269 మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా198 మంది సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా ఓటువేయడం జరిగింది. దీంతో పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు అనుకూలంగా మెజారిటీ సాధించడంతో జమిలి బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటీకి కేంద్ర ప్రభుత్వం పంపింది. 90రోజుల్లో ఉభయ సభల ముందుకు ఈ బిల్లు తిరిగి రానుంది. ఉభయ సభల్లో సంపూర్ణ మద్దతు పొంది సుమారు 18 రాజ్యాంగ సవరణలు జరిగినప్పుడే జమిలి ఎన్నికల బిల్లు అమలులోకి వచ్చే అవకాశం ఉంది. బిల్లులో పొందుపరచిన ప్రకారం అంతా సవ్యంగా 2029 సంవత్సరంలోపు జరిగితేనే2034లో దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపే అవకాశం ఏర్పడుతుంది. 2029 లోపు సవ్యంగా జరగకుంటే జమిలి ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఆలోపు కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే జమిలి బిల్లు అటకెక్కే అవకాశాన్ని తోసిపుచ్చలేం. జమిలి బిల్లు ఆచరణతోపాటూ పలు అంశాలపై దేశవ్యాప్తంగా అధికభాగం ప్రజలకు, ప్రజాస్వామ్యవాదులకు, రాజకీయ పార్టీలకు అనేక అనుమానాలు ఉన్నాయి. దేశమంతా ఒకే పర్యాయం జమిలి ఎన్నికలు జరిగి ఒకవేళ కేంద్రంలో ఏ రాజకీయ పార్టీకి అధికారం చేపట్టేందుకు అవసరమైన సంపూర్ణ మెజారిటీ రాకుంటే అప్పుడు పరిస్థితి ఏమిటి? అప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల పరిస్థితి ఏమిటి? దేశమంతా ఎన్నికలు జరిగి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కొద్దికాలం తరువాత అదే పార్టీ అధికారం కోల్పోతే అప్పుడు పరిస్థితి ఏంది? అప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల పరిస్థితి ఏంది? దేశమంతా ఒకేపర్యాయం జరిగిన ఎన్నికల్లో ఏదైనా రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాకుంటే అప్పుడు పరిస్థితి ఏంది? ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్నపార్టీ కొద్దికాలం తరువాత అధికారం కోల్పోతే అప్పుడు పరిస్థితి ఏంది ? సమాజంలో ఉన్న ఇటువంటి అనేక అనుమానాలపై యుద్ధప్రాతిపదికన స్పష్టత ఇవ్వవలసిన బాధ్యత కచ్చితంగా జమిలి ఎన్నికలకు కర్త,కర్మ, క్రియగా భావించే ప్రధాని నరేంద్ర మోడీ ఈ బిల్లును సమర్థించే నాయకులు, పార్టీలపై అధికంగా ఉందనేది నిర్వివాదాంశం. ఇటువంటి అనేక అంశాలను నివృత్తి చేయకుండా జమిలి బిల్లుపై ఏకపక్షంగా ముందుకుపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం మంచిది కాదు. బిల్లులోని ప్రధాన అంశాలను ప్రజల ముందు ఉంచి వాటిపై ప్రజాభిప్రాయం స్వీకరించి ప్రజాభిప్రాయానికి తగ్గట్టుగా కేంద్రప్రభుత్వం అడుగులువేయడం ప్రజాస్వామ్య పరిపుష్టికి నిదర్శనంగా భావింపవచ్చు. వరుస ఎన్నికలతో దేశంలో అభివృద్ధి కుంటుపడడం ప్రజాధనం ఎక్కువగా ఖర్చు అవుతున్నందువలన దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరపాలని నిర్ణయంతీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెపుతూ ఉంది. జమిలి ఎన్నికల వలన ఒక శాతం మించి జిడిపి పెరుగుతుందని కూడా




కేంద్రప్రభుత్వం వెల్లడించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ పెద్దలు చెపుతున్నట్లు జిడిపి పెరుగుదల విషయంలో శాస్త్రీయత మాత్రం కానరావడం లేదు. ప్రజాధనం విషయంలో క్రమశిక్షణ పాటించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఎంత ఉందో ప్రజలపై అంతే ఉందనేది నిర్వివాదాంశం. ఎటువంటి ఆటంకాలు లేకుండా రాజ్యాంగ, ప్రజాస్వామ్యబద్ధంగా దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపి ప్రజాధనం ఆదా చేసే పరిస్థితి వాస్తవంగా ఉన్నట్లయితే దానిని అడ్డుకునే వారు ఎవరూ లేరు. కానీ ఉద్దేశ్యం ఏదైనా జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాత్రం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వకపోవడం ఆశ్చర్యకరం. జమిలి ఎన్నికలు కావాలని దేశంలోని ప్రజలు కోరుకుంటున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. అదేసమయంలో సంస్కరణలు తీసుకువచ్చి ఎన్నికల వ్యవస్థను, ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని పటిష్టపరచాలనియావత్తు భారతదేశం కోరుకుంటుంది. కేంద్రప్రభుత్వం మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా ఎన్నికల వ్యవస్థలో ఉన్న సర్వరోగాలకు జమిలి ఎన్నికలే నివారణి అన్నట్లు దేశవ్యాప్తంగా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపేందుకు వేగంగా అడుగులు వేస్తూఉంది. భారతదేశ ప్రజాస్వామ్య విలువల గూర్చి, దేశ రాజ్యాంగం ప్రాముఖ్యత గూర్చి సుదీర్ఘ సమయం పాటూ ఇటీవల ఉభయసభల్లో ప్రజాప్రతినిధులు చర్చలు చేపట్టారు. అదే ప్రజాప్రతినిధులు ఏమాత్రం భేషజాలు లేకుండా ఒక పార్టీ ద్వారా గెలిచి సులభంగా, అశాస్త్రీయంగా ఇతర పార్టీలలోకి మారిపోతున్నారు. కొందరైతే ఒక పార్టీలో గెలుపొంది ఇతర పార్టీలోకి మారి మంత్రి పదవులు స్వీకరిస్తున్న వైనం ఇటీవలి కాలంలో ఎక్కువైపోయింది. ఇలా పార్టీలు మారిన వారందరూ తమ పదవీ కాలాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్నారు. మరికొందరు ప్రజాప్రతినిధులు అధికారం దక్కకపోవడంతో ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలుగా భావించే చట్టసభల్లోకి అడుగుపెట్టడంలేదు. కానీ వీరు జీతాలు,ఇతర అలవెన్సులు ప్రభుత్వం ద్వారా లభించేఅన్ని సౌకర్యాలు పొందుతూఉండడం చర్చనీయాంశం. ఇటువంటి పరిణామాలన్నీ ప్రజాస్వామ్య విలువలను, దేశ రాజ్యాంగాన్ని అగౌరవపరిచే అంశాలు అని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఇటువంటి అంశాలను సరిదిద్దే చర్యలు చేపట్టకుండా ఆచరణకు వీలవుతుందా ? లేదా?అనేది స్పష్టత లేనిజమిలి ఎన్నికల నిర్వహణకుకేంద్రం నడుం బిగించడాన్ని ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకున్నారు. ఎన్నికల్లో ధనప్రభావాన్ని అరికట్టడంలో ఎన్నికల సంఘం చాలాకాలం నుంచి ఘోరంగా విఫలమవుతూఉంది. ప్రస్తుతం శాసనసభకు పోటీచేయాలంటే 30నుంచి50 కోట్ల రూపాయలు, పార్లమెంటుకు పోటీచేయాలంటే 70 నుంచి 100కోట్ల రూపాయల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ పరిణామం వలన సేవాతాత్పరత కలిగిన సామాన్య మానవులు ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల వ్యవస్థలోని ఇటువంటి అనేక లోపాలను సరిదిద్దే చర్యలు చేపట్టి సంస్కరణలు తీసుకువచ్చి ఎన్నికల వ్యవస్థను పటిష్టపరచమని దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు చాలా కాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఇప్పటివరకు నామమాత్రపు చర్యలు కూడా చేపట్టకపోవడం బాధాకరం. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఇటువంటి లోపాలు అత్యధికంగా ఉన్న ఎన్నికల వ్యవస్థను సంస్కరించకుండా జమిలి ఎన్నికలు జరపడం ఎంతవరకు సబబు ? జమిలి ఎన్నికలు ఏవిధంగా ఆచరణ సాధ్యమో? ఏవిధంగా ప్రజలకు మేలుచేస్తాయో? మేధావులకు సైతం అంతుచిక్కడం లేదు. కనుక ఇప్పటికైనా మొదట ఎన్నికల వ్యవస్థలోని లోపాలను తొలగించేటట్లు చర్యలు చేపట్టి తరువాత జమిలి ఎన్నికల ఆచరణకు ఉన్న సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజాస్వామ్యబద్ధంగా, వాస్తవపరిస్థితికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం అడుగులు వేస్తేనే దేశానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అన్ని రకాలుగా మంచిది. ●

# భవిష్యత్‌తో ఆటలాడుతున్న ఆన్‌లైన్ గేమ్స్

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్య కాలంలో మీడియాలో వచ్చిన ఒక వార్త తీవ్ర ఆందోళనకు కలిగించేలా వుంది. అదేమిటంటే కింగ్ 567 అనే ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడిన హర్షవర్ధన్ రెడ్డి అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదో అవసరం నిమిత్తమై తమ తల్లిదండ్రులు తన ఖాతాలోకి బదిలీ చేసిన 95 లక్షల రూపాయలను పోగొట్టుకున్న తీరును చూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు, వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించవచ్చు. అంతే కాదు ఈ బాధాకరమైన సంఘటనకు కేవలం ఆ విద్యార్థిని ఒక్కడినే బాధ్యున్ని చేయలేం. ఎందుకంటే ఈ సంఘటనలో తమ పిల్లల అలవాటును పసిగట్టలేక అత్యంత నిద్రాణావస్థలో కూరుకుపోయి, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లిదండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి వుంది. ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల వ్యవహారశైలిపై, వారి అలవాట్ల పై ఎల్లవేళలా ఒక కన్నేసి ఉంచాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో ఊహకు కూడా అందనంత రీతిలో టెక్నాలజీ తుఫాన్ వేగంతో కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో ఒక వైపు అలాంటి టెక్నాలజీ మన దేశాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, మరోవైపు విద్యార్థుల ఉజ్వల భవితకు, ఎదుగుదలకు ఒక శాపంలా ఆన్‌లైన్ గేమ్‌ల రూపంలో ఈ టెక్నాలజీ మాయ పరిణమించడం అత్యంత దురదృష్టకరమైన విషయం. కాబట్టి ఇప్పటికైనా మించిపోయిందిలేదు. ఆలస్యం అమృతం విషంలాగా పరిస్థితి తలెత్తకుండా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపట్ల, ముఖ్యంగా వారి స్నేహితుల విషయంలో అత్యంత జాగురతతోవ్యవహరించాలి. తమ పిల్లలు మంకుపట్టు పడుతున్నారనో, వారికి బోర్ కొడుతుందనో వారి చేతికి పొరపాటున స్మార్ట్‌ఫోన్ అందించి చేతులు దులుపుకున్నారు అంటే మాత్రం ముమ్ముందు భారీ మూల్యం చెల్లించక తప్పదు అనేవిషయాన్నీ ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో వివేకంతో, పరిణతితో ఒక్కసారి ఆలోచించాలి. ఎలాగంటే ఈ పాటికే స్మార్ట్‌ఫోన్‌లవల్ల విద్యార్థులు ఎంతగా తమ చదువు సంధ్యలను,జ్ఞానాన్ని కోల్పోతున్నారో, ఎలాగ ఏ రీతిలో వారి అమూల్యమైన జీవితాలను భ్రష్టు పట్టించుకుంటున్నారో అందుకు సంబంధించి ఇటీవల మీడియాలలో వచ్చిన పలువార్తలు మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తూనే వున్నాయి. ఏదిఏమైన ఇదివరకటి కంటే కూడా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై, వారి తీరుతెన్నులపై ఒక గట్టి నిఘానుపెట్టాల్సిన తరుణంఆసన్న మైంది. అంతేకాదు తరచుగా తమపిల్లలకు చదువు నేర్పుతున్న టీచర్‌లను సైతంకలిసి తమపిల్లల వ్యవహారశైలిపై, కదలికలపై వారిని వాకబు చేస్తూఉండాలి. తమ పిల్లలనునిరం తరం కనిపెట్టుకొని ఉండటంకోసం విద్యార్థుల తల్లిదండ్రులు తమకు ఎన్నిపనులు, బాధ్యతలు ఉన్నప్పటికీ వాటిని కాస్తప్రక్కకు పెట్టిపిల్లల ఎదుగుదలకోసం,వారిఉజ్వల భవిష్యత్ కోసం రోజులో కనీసం కొంత సమయాన్ని వారికి కేటాయించక తప్పనిపరిస్థితి. ఏమైనా ఆన్‌లైన్‌గేమ్‌లా బారి నపడి విద్యార్థులు తమ విలువైన జీవితాలు కోల్పోకుండా, వారు ముమ్ముందు విద్యారంగంలో రాణించి మన దేశానికి ఎనలేని పేరు,ప్రతిష్టలు సంపాదించి వారి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలబడాలంటే మాత్రం ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా శ్రమించక తప్పదు. ●

# ప్రజావాక్కు



## తప్పెవరిది?

సినిమా కేవలం ఒక వినోద సాధనం మాత్రమే. అది నేడు పక్కా కమర్షియల్ అయ్యింది. ఒకవ్యాపార సినిమా బడ్జెట్ వందల కోట్లలోఉంది. మరి ఆ సినిమాలకు బెనిఫిట్ షో ఎందుకు ఇవ్వాలి. అవేమైనా సాంఘిక చరిత్ర కలిగిన నేపథ్యనివా? అంటే అదీలేదు. సమాజానికి హాని కలిగించే విధంగా ఉన్నాయి. వాటికీ అధిక ధరలు పెట్టీ మరీ చూడాలా? ప్రభుత్వాలు రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వాలా? ఇక సంధ్యా థియేటర్ ఘటనలో తప్పు మాది కాదంటే మాది కాదు. అని అటు హీరో ఇటు సినిమా హాలుయాజమాన్యం అటుపోలీసులు అంటున్నారు. పర్మిషన్ తీసుకున్నామనిహీరో. లేదని పోలీసులు. వాదులాడుకోవడం వల్ల పోయిన నిండు ప్రాణం తిరిగి రాదు. ఇక నైనాప్రభుత్వం,సినిమా హాలు యాజమాన్యం ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## విస్తరిస్తున్న అవినీతి

దేశంలో లంచాలు పుచ్చుకునేవారిలో మంత్రులు, ముఖ్యమంత్రులు అంతకన్న పై పదవుల్లో ఉన్నవారు వారంలో కార్పొరేట్ శక్తులతో స్నేహం చేస్తు వారివద్ద నుంచి డబ్బులు తీసుకుంటూ పైకిమాత్రం తాము నిజాయితీపరులమని నిప్పులాంటి వారిమని చెప్పుకుంటూ ప్రజలను నమ్మిస్తున్నారు. యధారాజా తథాప్రజ అన్నట్టు అధికారులు, చిన్నాచితక ఉద్యోగాలు చేసేవారు లంచాలకు మరిగారు.ఎవరితోను నిజాయితీగా ఉండటంలేదు. న్యాయం, ధర్మం, సమాజంలో ఎక్కడా కనిపించటం లేదు.

-మిథునం, హైదరాబాద్

## కనుమరుగైపోతున్న సాహిత్యం

నేటి సినిమా పాటలలో మచ్చుకైనా మంచి సాహిత్యం, మళ్లీ మళ్లీపాడుకునే, వినాలనిపించే విధంగా ఉండడం లేదు. ద్వందార్థాలు, అశ్లీలం అవే పాటలు అనుకుంటున్నారు నేటి యువత. ఒక్కసారి పాత పాటలు వింటే సాహిత్యం అంటే ఏమిటో తెలుస్తుంది. ఎందరో మహానుభావులు అద్భుతంగా పాటలు వ్రాసి ఆ పాటలు ఇప్పటికి పాడుకునేలా, మనసుకు హాయిని కలిగించే విధంగా రాసేవారు. ఒక్క చిన్న పదం కూడా ద్వందార్థము లేకుండా, అందరికి అర్థమయ్యే విధంగా ఉండేవి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## ఆంగ్ల మాధ్యమంగా విద్యాబోధన

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ఇటీవల ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచేఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్య నుంచే ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలుచేపడుతున్నాయి.అందుకు అనుగుణంగా,వచ్చే విద్యాసంవత్సరంనుండే ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించటానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. 010లో భారతప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం29(2)లోఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకు మాతృ భాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## అనవసర రాద్ధాంతం

ఈ మధ్య సినీనటుడు అల్లుఅర్జున్ అరెస్టుపై చర్చోపచర్చలు జరిగాయి. ప్రతిపక్ష పార్టీలు ఇదో పెద్ద అంతర్జాతీయ సమస్య అయినట్టు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం అంటు విమర్శించాయి. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలోను పార్టీల వారు చాలా గొడవచేశారు. ముఖ్యమంత్రిని తిట్టిపోశారు. అలాగే రాజ్యాంగం గురించి లోక్‌సభలో మాట్లాడుతూ దివంగత ప్రధాన మంత్రులను నానా మాటలు అని అవమానించారు. రాష్ట్రంలోను, దేశంలోను ప్రజాప్రతినిధుల తీరు ఇలా ఉంటోంది. ప్రతిదాన్ని రాజకీయంచేస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారిని తప్పుపడుతూ విమర్శిస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడని విషయాలకు ప్రాధాన్యత ఇవ్వటం చేస్తున్నారు. వీరిలో మార్పు రావాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## పొదుపు పాటించడం ముఖ్యం

మహానగరాల్లో చదువుకొని కాస్త అవగాహన ఉన్న వ్యక్తులు వడ్డీపై అత్యాశ, లేక పొదుపు ఇతరులకు తెలియకుండా ఉండాలనే ఉద్దేశంతో లక్షల డబ్బుని వీధిలోని చేటీల పేరుతో చేసి కొంత కాలం తరువాత మొత్తం డబ్బుతో వాటి నిర్వాహకులు పారిపోతున్నారు. పొదుపుకు భారతదేశంలో తొలిబ్యాంక్ భారత తపాలశాఖది. అత్యంత భద్రతాసౌకర్యంతో ఉన్నది. ప్రస్తుతం ఆన్లైన్‌తో నడుస్తున్నది. ప్రజలు వీటినిగుర్తెరిగిపొదుపు చేయాలి.

-బొల్లోజు మేఘానాథము, విశాఖపట్నం

# సినిమా టిక్కెట్ల ధరలు పెంచడానికి ప్రామాణికం ఏమిటి?

అన్నవరపు బ్రహ్మయ్య

బెనిఫిట్ షోలు, ప్రీమియర్ షోల పేరిట విచక్షణా రహితంగా సినిమా టిక్కెట్లధరలు పెంచుకోవటానికి ప్రామాణికం ఏమిటో అర్థం కావడం లేదు. ఒకవైపు హీరోకి300 కోట్ల రూపాయలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు వినికిడి. ఇంత పెద్ద మొత్తం ప్రపంచంలో ఔషధాలు, సాంకేతిక పరికరాలు, కనిపెట్టే శాస్త్రవేత్తలకు, దేశ ప్రతిష్టను చాటిచెప్పే ఇస్రో శాస్త్రవేత్తలకు కూడా చెల్లించరు. ఇలా విచ్చలవిడిగా లభించే కోట్ల రూపాయల ఆదాయంతో పదుల సంఖ్యలో కార్లు, సొంత విమానాలు కొనుగోలు చేస్తున్నారు. ఇటువంటి వారికోసం సామాన్య ప్రజలు నిలువు దోపిడీ చేయడానికి టిక్కెట్ల ధరలను ఏకంగా 300నుంచి రూ.3000 పెంచుకోవడానికి అనుమతించడం తక్షణం నిలిపి వేయాలి. సహజంగా మనకు సంబంధం లేని సంఘటనలో ఎవరికైనా గాయాలైతే అయ్యోపాపం అంటూ సానుభూతి చూపిస్తాం. కాని సంధ్య థియేటర్ సంఘటనలో ఏకంగా ఒక మహిళ నిండు ప్రాణం పోవడం, ఆమె కుమారుడు అపస్మారకస్థితిలో కొనసాగుతున్నప్పటికీ అల్లు అర్జున్లో కానీ, ఆయన తండ్రి అల్లు అరవింద్‌లో కానీ పశ్చాతాపం కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతేకాకుండా సినిమా రంగానికి చెందిన ప్రముఖులు కూడా మృతురాలు గురించి కానీ, చావు బ్రతుకులలో వున్న పిల్లాడి గురించి కనీసం సానుభూతి ప్రదర్శించకపోవడం వింతగా అనిపిస్తోంది. సినీ ప్రముఖులకు అల్లు అర్జున్ ద్వారా లభించే సినిమా కలెక్షన్లు, డబ్బు మినహా మరేమి కన్పిస్తున్నట్లులేదు. కారణం గానే కేవలం కొన్ని గంటలపాటు జైలులో వుండివచ్చిన అర్జున్ పరామర్శించడానికి క్యూకట్టారు. అర్జున్కు ఏం జరిగిందని వీరందరూ పరామర్శించారు? అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సహజంగా ఏదైనా సంఘటనలో బాధితుని పక్షాన మాట్లాడిసానుభూతి వ్యక్తం చేస్తారు. కానీ సినిమా ప్రముఖులు బాధితుల పక్షాన కాకుండా అందుకు కారణమైన వారికి వత్తాసుగా మాట్లాడం దుర్మార్గం. సంధ్యా థియేటర్ సంఘటనకు సంబంధించి పోలీసులు సిసి కెమెరాల నుంచి సేకరించిన దృశ్యాలతో కూడిన వీడియోను చూస్తే అర్జున్ ప్రెస్‌మీట్ పూర్తిగా అబద్ధాలతో సాగిందని, ప్రజలను మోసగించే ప్రయత్నంచేశారని అర్థమవుతోంది. అర్జున్ రోడ్‌షోకి అనుమతించ లేదని, తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన విషయం వెంటనే ఎసిపి స్థాయి అధికారి స్వయంగా తెలియచెప్పినా ఖాతరు చేయకపోవడం,చివరకు డిసిపి స్వయంగా రంగంలోకి దిగి అరెస్టు చేయాల్సి వస్తుందని చెప్పిన తర్వాత మాత్రమే థియేటర్ నుంచి బయటకు వెళ్లిపోవడం వంటి అంశాలను పోలీసులుపూర్తిగా ఆధారాలతో బయట పెట్టారు. పోలీసులు ఈ వీడియో బయట పెట్టకపోతే తాను పోలీసుల అనుమతితోనే ఓపెన్ టాప్ కారులో ప్రయనించినట్టు, పోలీసులే ఓపెన్ టాప్లో ప్రయాణించమని చెప్పారని, తొక్కిసలాటలో మహిళ చనిపోయినట్టు తనకు మరుసటి రోజు ఉదయం వరకు తెలియదనే కట్టుకథలనే ప్రజలు నమ్మేవారు. పేరుకు సినిమా నిర్మించడానికి 24 క్రాఫ్టు కావాలని చెబుతున్నప్పటికీ కేవలం కొంత మంది వ్యక్తులు అన్ని క్రాఫ్టులను తమ గుప్పెట్లో పెట్టుకొంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సినిమా పరిశ్రమ కేంద్రీకృతమై కొంతమంది వ్యక్తుల చేతులలోనే మగ్గుతోంది. తెలుగు రాష్ట్రాలలో సినిమా థియేటర్లన్నింటిని లీజుకు తీసుకున్న కొంతమంది సినీ ప్రముఖులు సినిమా నిర్మించాలనే ఆశతో సినిమాలు నిర్మించే చిన్న నిర్మాతలకు థియేటర్లు కేటాయించకుండా చుక్కలు చూపిస్తున్నారు. స్వార్థపరులైన సినీపెద్దమనుషులు మాటకుముందు మాట తర్వాత పాన్ ఇండియా స్టార్ అంటూ మాట్లాడటం వింతగావుంది. ఎందు కంటే పాన్ ఇండియా పేరుతో హీరోలు ఇండియామొత్తంగా టిక్కెట్ ధరలు పెంచి ప్రజలు, అభిమానుల శ్రమను దోచు కోవడం మినహా దేశానికి జరుగుతున్న ప్రయోజనం ఏమీ లేదు. అంతేకాకుండా హీరో తనకు తాను 'పాన్ ఇండియా' సినిమాలు ద్వారా తెలుగు జాతికి ఎంతోగుర్తింపు తీసుకువస్తున్నట్టు చెప్పుకోవడంకూడా వింతగా వుంది. ఎందుకంటేకొన్ని వందల సంవత్సరాలు తెలుగుజాతి విరాజిల్లుతూనే వుంది. తెలుగుజాతికి ఎంతో అజరామరకీర్తి గుర్తింపు తెచ్చిన సీనియర్ నటుడు కీ.శే. ఎన్.టి.రామారావు కూడా ఏనాడూ తనవల్లనే తెలుగుజాతికి గుర్తింపు లభించిందనిచెప్పుకోలేదు. సందట్లో సడేమియా అన్నట్టు సంధ్యా థియేటర్ ఘటనను రాజకీయపార్టీలు, ఆ పార్టీలనేతలు తమ స్వార్థానికి వినియోగించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఒకనాయకుడు 'సినిమా సక్సెస్ మీట్లో అర్జున్ ముఖ్యమంత్రి పేరు ప్రస్తావించకపోవడం వల్లనే కక్షసాధిస్తున్నారు' అని చెప్పడంలో ఏమాత్రం విజ్ఞత కనిపించడం లేదు. ఎంతో ఉన్నత పదవి బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి ఇంత చిన్నవిషయానికికూడా గుర్తు పెట్టుకొంటాడని పామరులు కూడా అనుకోరు. ఇదే సమయంలో టిక్కెట్ల ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు సంపాదించుకోవడానికి అనుమతి పొంది కూడా అందుకు కారణమైన ముఖ్యమంత్రి పేరు మరచిపోవడం తప్పేకదా? అది హీరో అహంకారానికి నిదర్శనం కాదా? బిజెపి నేతలు బండి సంజయ్, శ్రీమతి పురంధరేశ్వరి సంఘటన నేపథ్యంలో కనీసం మరణించిన మహిళ గురించి,ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కుమారుని గురించిమాట్లాడటానికి బదులుగా అల్లుఅర్జున్ బాసటగా మాట్లాడటం వారి పెద్దరికం దెబ్బతిన్నది. ఆ నేతల మాటలు గమనిస్తే బాధితులు బాధ కంటే హీరోకు మద్దతు తెలిపితే భవిష్యత్తులో వారి అభిమానుల నుంచి లభించే ఓట్లుగురించే ఆలోచించినట్టు అనిపించింది. సంధ్యా థియేటర్ సంఘటనలో బౌన్సర్ల వ్యవహారశైలిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. బౌన్సర్లు చట్టానికి అతీతులా? వారిని ఎవరు కంట్రోల్‌చేస్తారు. వారు ఎవరినైనాకొట్టవచ్చా? హైదరాబాద్ సంధ్యా థియేటర్ సంఘటనలో అల్లు అర్జున్ వ్యక్తిగత బౌన్సర్లు, వ్యవహరించిన తీరు గమనించినవారిలో ఈతరహా ప్రశ్నలు తలెత్తాయి. సంధ్యాథియేటర్, అల్లు అర్జున్ సంఘటన మొత్తంలో వున్న అనేకఅంశాలలోబౌన్సర్ల విషయం కూడా ఒకటి. అల్లుఅర్జున్ సంధ్యా థియేటర్ లోపలికి ప్రవేశించే సమయంలో అభిమానులు, సామాన్య ప్రజలను లాఠీలతో దండించడం కనిపించింది. బౌన్సర్లకు లాఠీలను వినియోగించి ప్రజలను కొట్టే హక్కు ఎవరు ఇచ్చారు? ఆరున్నర అడుగుల ఎత్తు,కండలు తిరిగినశరీరం, నల్లటి డ్రెస్ భయంకరంగా వుండే ఈ బౌన్సర్ల దృష్టిలో సామాన్య ప్రజలు చీమలతో సమానం. వారు అభిమానులైన, సాధారణ ప్రజలైన నిర్దయగా తోసి అవతలపాడేస్తారు.వి.ఐ.పి.లు ప్రధానంగా సినిమా నటులు చుట్టూ వుండే బౌన్సర్లనుచూస్తే బీహార్లోని ప్రైవేటు సైన్యం గుర్తుకు వస్తుంది. వీరికి కండలు మినహామెదడు వుండదేమో అన్నట్టు రోబోలు మాదిరిగా వ్యవహరిస్తారు. రేవతి మరణానికి, ఆమె కుమారుడు చావుబతుకుల మధ్య వుండటానికి బౌన్సర్లు విచక్షణారహితంగా తోయడమే కారణమనే వాదన కూడా వినిపిస్తోంది. నిబంధనల ప్రకారం ప్రైవేటు సెక్యూరిటి ఏజెన్సీస్ (రెగ్యులే షన్) యాక్ట్ 2005 (పిఎస్ఎఆర్ఎ) ప్రకారం బౌన్సర్లను సప్లయి చేసే ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలన్నీ సంబంధిత కంట్రోల్ అథారిటీ నుంచి లైసెన్స్ పొందాలి. లైసెన్స్ ఫీజు 10నుంచి రూ.50 వేలు వుంటుంది. లైసెన్స్ పొందిన ఏజెన్సీలు ప్రతి ఐదు సంవత్సరాలకు రెన్యువల్ చేసుకోవాలి. లైసెన్స్ పొందడానికి ప్రభుత్వపరంగా అనేక నిబంధనలు పాటించాల్సి వుంటుంది. చాలామంది ప్రముఖులు ఏజెన్సీలతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగాజీతాలు ఇచ్చి కండలుతిరిగిన వ్యక్తులను బౌన్సర్లుగా పెట్టుకొంటున్నారు. అందువల్ల వీరికి ప్రజలతో సంబంధం లేకుండా స్వామి భక్తి ప్రదర్శిస్తూ సామాన్యులను ఇబ్బంది పెడుతుంటారు. ●

మన విన్నపం: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థికరంగ నిపుణులతో ప్రధాని మోడీ భేటీ

## బడ్జెట్ సలహాలు, సూచనలపై చర్చలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటవ తేదీనే కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్నది. ఈ క్రమం లోనే వివిధ రంగాల నిపుణులతో ఆర్థికమంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తుండగా ఈక్రమం లోనే ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థికవేత్తలు, నిపుణులతో సమావేశమయ్యారు. 2025-26 సంవత్సరం అంచనా బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. మోడీ సమీక్షలో ఆర్థిక మంత్రి సీతారామన్, నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్ సుమన్ బేరీ, నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం, ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, సుర్జిత్ భల్లా, డికె జోషి సహా ప్రముఖ ఆర్థికవేత్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రస్తుత సంవత్సరంలో ఆర్థికవృద్ధి మందగమనంతో ఉండటంతో ప్రధాని సమీక్ష చేసారు. సెప్టెంబరు త్రైమాసికంలో భారత ఆర్థికవృద్ధి 5.4శాతానికి పడిపోయింది. సుమారు రెండేళ్ల కనిష్టానికి చేరింది. ఆర్బీఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో జిడిపి ఏకంగా 8.1శాతం పెరుగుదల చోటుచేసుకుంది. గడచిన ఏప్రిల్ జూన్ త్రైమాసికంలో జిడిపి ఏకంగా 6.7 శాతానికి పరిమితం అయింది. ఈ రెండింటితోనూ పోల్చినా జిడిపి భారీ తగ్గుదల నమోదుకావడం ఆందోళన కలిగిస్తోంది. మరో వైపు రేటింగ్ ఏజెన్సీలు కూడా ఆరుశాతం ఎగువన వృద్ధి ఉండొచ్చని అంచనా వేస్తే వాటికంటే తక్కువగానే నమోదయింది. జిడిపి ఏడుశాతం పెరుగుతుందని రిజర్వుబ్యాంకు అంచనావేయగా అంచనాలకు మించి జిడిపి పతనం అయింది. రానున్న బడ్జెట్‌లో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటిస్తుందా లేక సంస్కరణలే తెస్తుందా అన్న ఆసక్తి అన్నిరంగాల్లోను పెరిగింది. జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవలే ట్రంప్ భారత్ చైనా బ్రెజిల్ సహా ఇతర దేశాల వస్తువులపై సుంకాలను పెంచుతున్నట్లు హెచ్చరించారు. మరోవైపు ఈనెల 20న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో ఆర్థికమంత్రి ప్రీబడ్జెట్ సమావేశం నిర్వహించారు. పంజాబ్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు కేంద్రంనుంచి ప్యాకేజి ప్రకటించాలని కోరారు. దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయం కోసం 50 సంవత్సరాల వడ్డీలేని రుణాల కేటాయింపును పెంచాలని కేంద్రాన్ని కోరారు.



## ప్రధాని మోడీకి యుఎస్ గాయని ప్రశంసలు

### క్రిస్మస్ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆఫ్రికా-అమెరికా గాయని, నటి మేరీ మిల్బన్ మంగళవారం ప్రశంసలతో ముంచెత్తారు. ఓ కార్యక్రమంలో ప్రధాని మోడీ జీసస్ క్రీస్ట్‌ను పార్థించడాన్ని ఆమె ప్రశంసించారు. మోడీకి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ప్రధాని మోడీ తాజాగా దేశంలోని క్యాథలిక్ చర్చి హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. దానిపై సింగర్ మేరీ మిల్బన్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో స్పందించారు. 'మీకు శుభాకాంక్షలు. జీసస్ క్రీస్ట్ ఒక గొప్ప బహుమతి. ప్రేమకు ఉదాహరణ. ఇండియన్ బిషప్స్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో మీరు బహిరంగంగా నా రక్షకుడు క్రీసు ను ప్రార్థించినందుకు కృతజ్ఞతలు. వేడుకల్లో మీ మాటలు హృదయాన్ని తాకాయి. భారత్‌లోని సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు' అని మేరీ మిల్బన్ పేర్కొన్నారు. అందుకు ప్రధాని మోడీ స్పందిస్తూ.. క్రీస్తు బోధనలు సమాజానికి ప్రేమ, శాంతి, సోదర భావాన్ని నేర్పాయని రాసుకొచ్చారు. ఆ స్ఫూర్తిని బలోపేతం చేసేందుకు మనందరం కృషి చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. కాగా మేరీ మిల్బన్ ప్రధాని మోడీని తొలిసారి 2023 జూన్‌లో అమెరికాలో కలిశారు. మోడీ అమెరికా పర్యటన సందర్భంగా వాషింగ్టన్‌లోని రోనాల్డ్ రీగన్ బిల్డింగ్‌లో మేరీ మిల్బన్ భారత జాతీయ గీతాన్ని ఆలపించారు. తర్వాత మిల్బన్ ప్రధాని మోడీ పాదాలను తాకి నమస్కరించారు. ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ చర్య ద్వారా ఆమె ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించారు. ఇటీవల మరో కార్యక్రమంలో కూడా మిల్బన్ మహిళా సాధికారత కోసం మోడీ చేస్తున్న కృషిని కొనియాడారు. మణిపూర్‌లో హింసాకాండ సాగుతున్న సమయంలో కూడా మిల్బన్ మోడీని పొగిడారు.

# ఆర్జీకర్ దర్యాప్తుపై హైకోర్టుకు బాధితురాలి తల్లిదండ్రులు



**కోల్‌కత్తా, డిసెంబరు 24:** నగరంలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో జరిగిన పిజి విద్యార్థిని హత్యాచారం కేసులో మృతురాలి తల్లితండ్రులు కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించారు. సిబిఐ దర్యాప్తుపైనా ఆందోళన వ్యక్తం చేస్తూ రాజీ పడినట్లు అనుమానాలు వ్యక్తంచేసారు. హైకోర్టు పర్యవేక్షణలోనే దర్యాప్తును కొనసాగించాలని కోరారు. జస్టిస్ తీర్థంకర్ ఘోష్ పిటిషన్‌ను స్వీకరించి స్పందించారు. ప్రస్తుతం కేసు విచారణ సుప్రీంకోర్టులో ఉందని, సుప్రీంకోర్టు ఈ దర్యాప్తును పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టత వచ్చినతర్వాత మాత్రమే విచారణచేస్తామని ప్రకటించారు. జనవరి 15వ తేదీకి కేసును వాయిదావేసారు. డాక్టర్ తల్లితండ్రులు తమ పిటిషన్‌లో బాధితులుగా తాము పూర్తి అసంతృప్తితో ఉనానమని హత్యాచారం సంఘటనలో కేంద్ర దర్యాప్తుసంస్థ రాజీపడుతున్నట్లుగా అనుమానం ఉందని వాపోయారు. ఆరోజు తమ కుమార్తెతో ఉన్న ఉద్యోగులు, సిబ్బందిని వైద్యులను ఇప్పటివరకూ కూడా విచారించకపోవడంపై అనుమానాలు వ్యక్తంచేసారు. కేవలం ఒక్క వ్యక్తినే టార్గెట్‌చేసి దర్యాపునతను కొనసాగిస్తున్నారని సంజయ్ రాయ్‌ను మాత్రమే ఈకేసులో చూపిస్తూ మిగిలిన నిందితులను వదిలేసారని ఆరోపించారు. పోస్టుమార్టం నివేదికనుంచి కూడా సంజయ్‌రాయ్ ఒక్కడే కాదని ఈకేసులో మరి కొందరు ఉన్నారని తాము అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నామన్నారు. కేసు నమోదు చేసిన వెంటనే ముందుగా కోల్‌కత్తాపోలీసులే సంజయ్ రాయ్‌ను అరెస్టు చేసారని, ఆతర్వాత సిబిఐ కేసు టేకోవర్ చేసి ఆతడిని అదుపులోకి తీసుకున్న అంశాన్ని కోర్టు దృష్టికితెచ్చారు. ఆ తర్వాత అనుబంధ ఛార్జిషీట్ దాఖలుచేసి ఆర్జీకర్ మెడికల్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌ఘోష్, స్థానిక స్టేషన్ ఇన్‌ఛార్జి అభిజీత్ మోండల్‌లను కూడా విచారించారన్నారు. అయితే ఘోష్, మోండల్‌లకు బెయిల్ వచ్చింది. సిబిఐ 90 రోజుల్లోపు ఛార్జిషీటు దాఖలుచేయకపోవడం వల్లనే వారికిబెయిల్ మంజూరయిందన్నారు. 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్‌ను ప్రభుత్వ ఆసుపత్రి సెమినార్ హాల్‌లో అత్యాచారంచేసి హత్యచేసినట్లు గుర్తించారన్నారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. అంతేకాకుండా మహిళలకు పనిచేసే ప్రాంతంలో రక్షణభద్రత మార్గదర్శకాలను కూడా సుప్రీంకోర్టు జారీచేసింది. ప్రత్యేకించి హెల్త్‌కేర్ స్టాఫ్‌కు నిర్దిష్టమైన మార్గదర్శకాలు విధిగా పాటించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.



### మధ్యధరా సముద్రంలో మునిగిన రష్యా కార్గోనౌక

#### ఇంజిన్ రూమ్‌లో పేలుడు

**మాస్కో, డిసెంబరు 24:** రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగశాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది.

ఈ కార్గోషిప్ ఈ నెల 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్స్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దాని నుంచి సిగ్నల్ అందింది. వ్లాదివోస్టోక్ పోర్ట్‌లో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధసామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈనౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి.



# తుర్కియే ఆయుధ కర్మాగారంలో భారీ పేలుడు

## 12 మంది దుర్మరణం, మరో ముగ్గురికి గాయాలు

**అంకారా, డిసెంబరు 24:** తుర్కియేలోని ఆయుధ తయారీ కేంద్రంలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలుకోల్పోగా మరో ముగ్గురు గాయపడినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీ బల్కిసెర్ ప్రావిన్స్‌లోని కవక్లి అనే పట్టణ శివార్లలో ఉంది. దీనిలో మందుగుండు, ఫ్లేయర్స్, ఇతర ఆయుధాలను తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు.

తుర్కియే కాలమానం ప్రకారం ఉదయం 8.25 గంటలకు జరిగిన ఈ పేలుడు దెబ్బకు భారీ అగ్నిగోళం గాల్లోకి ఎగసింది. జెఎస్‌ఆర్ ఎక్స్‌ప్లోజీవ్స్ ఫ్యాక్టరీలోని ప్రధాన భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. చుట్టుపక్కల భవనాలు కూడా దెబ్బతిన్నాయి. దీనిని క్యాప్సుల్ ప్రొడెక్షన్ విభాగంగా పేర్కొంటున్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు ఆ దేశ ఇంటీరియర్ మంత్రి వెల్లడించారు. ఇప్పుడే ప్రమాదానికి గల కారణాలను వెంటనే చెప్పలేమన్నారు.

పేలుడు జరిగిన వెంటనే భారీగా అగ్నిమాపక సిబ్బంది, అంబులెన్స్‌లు అక్కడికి చేరుకొన్నాయి. ప్రమాదం జరిగిన వేళ ఫ్యాక్టరీలో ఎంతమంది ఉన్నారో తెలుసుకునేందుకు అధికారులు యత్నిస్తున్నారు.

# డ్రగ్‌స్మగ్లర్ సునీల్‌యాదవ్ కాలిఫోర్నియాలో హత్య



**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** రాజస్థాన్‌కు చెందిన పేరుమోసిన డ్రగ్ స్మగ్లర్ సునీల్‌యాదవ్‌ను కాలిఫోర్నియాలో జరిగిన ఒక షూటౌట్‌లో చనిపోయాడు. కాలిఫోర్నియా రాష్ట్రంలో స్టాక్‌టన్ నగరంలో కాల్పులు జరిగాయి. రాజస్థాన్ ప్రభుత్వానికి అనేక కేసుల్లో వాంటెడ్ నేరస్తుడుగా నిలిచాడు. పాకిస్తాన్ రూటులో భారత్‌కు డ్రగ్స్‌ను రప్పించి వాటితో వ్యాపారంచేస్తున్నట్లు అధికారులు ఎకేసులునమోదుచేసారు. ఆతని మాఫియానుంచే సుమారు 300 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనంచేసుకున్నారు. గ్యాంగ్‌స్టర్ రోహిత్ గోదారా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో కీలకంగా పనిచేస్తున్న ఈతడు సునీల్ యాదవ్‌ను తామే హత్య చేసామని ప్రకటించాడు. పంజాబ్‌పోలీసులతో కుమ్మక్కయి తన సోదరుడు అంకిత్ భాడు ఎన్‌కౌంటర్లఓ చనిపోయేందుకు కారకుడయ్యాడని తెలిపాడు. ఆ ఎన్‌కౌంటర్‌లో ఆతడిప్రమేయం ఉందని మాకు తెలిసిందేనే సునీల్ యాదవ్ దేశం వీడి పరారయ్యాడని మాసోదరుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు చేరవేస్తున్నాడని చెప్పాడు. రెండేళ్లక్రితమే బోగస్ పాస్‌పోర్టు వినియోగించి అమెరికాకు పారిపోయాడని, రాహుల్‌పేరుతో పాస్‌పోర్టును సంపాదించాడన్నారు. పంజాబ్‌లోని ఫజిల్లాక జిల్లా అబోహార్‌ప్రాంతానికిచెందిన సునీల్ యాదవ్ ఒకప్పుడు లారెన్స్ బిష్ణోయ్ సన్నిహితుడుగాను, రోహిత్ గోదారాకు మిత్రుడిగాను కొనసాగాడు. అంకిత్ భాడు హత్య తర్వాత సునీల్ బిష్ణోయ్ ముఠాకు శత్రువుగా మారాడు. సునీల్ యాదవ్ అంతకుముందు దుబాయ్‌లో ఉండేవారు. రాజస్థాన్ పోలీసులు దుబాయ్ అధికారులతో సంప్రదింపులు జరిపి ఆతడిని అక్కడే అరెస్టు చేసి రప్పించారు. ఆబరణాల వ్యాపారి పంకజ్‌సోని హత్యకు సంబంధించి సునీల్‌ను అరెస్టు చేసారు. ఇపుడు పోలీసులు సునీల్‌యాదవ్ హత్యకేసును విచారణ చేపట్టారు. ఆతడిని ఎలా ఎందుకు హత్య చేసారన్న కోణంలో దర్యాప్తును ప్రారంభించారు.

### బోర్‌బావిలో చిన్నారి

#### వెలికితీతకు ఎన్డీఆర్‌ఎఫ్ విఫలయత్నం

**జైపూర్, డిసెంబరు 24:** రాష్ట్రంలోని కోట్‌పుత్లీ బెహ్రోర్ జిల్లాలో మూడేళ్ల బాలిక 700 అడుగుల లోతున్న బోరుబావిలో పడిపోయింది. గడచిన 20గంటలనుంచి ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ దళాలు రక్షించేప్రయత్నాలు చేస్తున్నాయి. చేతన అనే బాలిక తన తండ్రి పొలంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. సుమారు 150 అడుగుల లోతులో ఆమె చిక్కుకుపోయింది. ఆమె కదలికల్ని కెమేరాలతో గమనిస్తున్నారు. ఆక్సిజన్ సరఫరాచేయడానికి ఒకపైపును



బోర్‌వెల్‌లోకి పంపించారు. అధికారులు మొదట తవ్వడానికి ప్రయత్నించారు. అయితే ఆమె చుట్టూ ఉన్న మట్టి తేమ కారణంగా కుదించబడటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక రాడ్‌కి హుక్ బిగించి ఆమెను బయటకు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరికొన్ని గంటల్లో ఆమెను రక్షించగలమని అధికారులు చెపుతున్నారు. గడచిన రెండు వారాల్లో ఇది రెండో బోర్‌వెల్ ఘటన. ఈ ఘటనకు ముందు రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలోఐదేళ్ల బాలుడు బోరుబావిలోపడిపోయాడు.

56 గంటల తర్వాత అరీనా అనే బాలుడిని బోరుబావినుంచి బయటకు తీసుకువచ్చినా ప్రయోజనం లేకుం డాపోయింది. ఆతడు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై రెండు వారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది.



# అధికార లాంఛనాలతో శ్యాంబెనెగల్ అంత్యక్రియలు

**ముంబయి, డిసెంబరు 24:** ప్రముఖ సినీ దిగ్గజ దర్శకుడు శ్యామ్‌బెనగల్ అంత్యక్రియలు ముగిసాయి. మహారాష్ట్ర రాజధాని ముంబయిలోని శివాజీపార్క్ విద్యుత్ స్మశానవాటికలో రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో బెనెగల్ అంత్యక్రియలు నిర్వహించారు. శ్యామ్‌బెనెగల్ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు అభిమానులు భారీ సంఖ్యలో అంత్యక్రియలకు హాజరయ్యారు. శ్యామ్ బెనెగల్ కిడ్నీ సంబంధ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన భార్య నీరా, పీయాలతోపాటు పలువురు బాలివుడ్ ప్రముఖులు హాజరయ్యారు. నసీరుద్దీన్‌షా, రజిత్‌కపూర్, కుల్‌భూషణ్ ఖర్బందా, ఇలా అరుణ్, గుల్జార్, హన్సల్ మెహతా, గీతరచయిత జావేద్ అఖ్తర్, దివ్యాదత్తా, బొమన్ ఇరాని, కునాల్ కపూర్, అనంగ్‌దేశాయి తదితరులు స్మశానవాటికకు వచ్చారు. కేన్స్‌ఫిలిం ఉత్సవాల్లో 1976నాటి మంతన్‌ను ప్రదర్శించిన శివేంద్రసింగ్ దుంగార్‌పూర్ కూడా వచ్చారు. నటులు శ్రేయాస్ తల్పాడే మాట్లాడుతూ తనకు జీవితాన్నిచ్చిన మహనీయుడు ఇక లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యలు చేసారు.


# హసీనాపై ఐదు బిలియన్ డాలర్ల కుంభకోణం అభియోగం

## వరుస కేసులు నమోదు చేస్తున్న యూనస్ సర్కార్



**ఢాకా, డిసెంబరు 24:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ప్రస్తుతం మహ్మద్‌యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం వరుస వెంబడి కేసులు నమోదుచేస్తోంది. ఆగస్టులో చెలరేగిన విద్యార్థుల అల్లర్లలో మానవత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించి పలువురి నేరాలకు కారణం అయిందన్న అభియోగం మోపారు. షేక్ హసీనాతోపాటు ఆమె పార్టీ అవామీ లీగ్‌కార్యకర్తలపైనా కేసులునమోదయ్యాయి. ఇదిలా ఉంటే తాజాగా షేక్ హసీనా, ఆమె కుటుంబం ఐదు బిలియన్ డాలర్ల అవినీతికి పాల్పడినట్లు అభియోగాలు మోపింది. ఈకేసులో హసీనాతోపాటు మరొకరిపై అరెస్ట్ వారంట్ జారీచేసింది. బంగ్లాదేశ్‌లోని రూప్‌పూర్ అణువిద్యుత్ ప్లాంట్‌లో ఐదు బిలియన్ డాలర్లు దుర్వినియోగంచేసారన్న ఆరోపణలపై బంగ్లాదేశ్ యాంటీగ్రాఫ్ట్ ప్యానెల్ దర్యాప్తును ప్రారంభించింది. బంగ్లాలో రష్యా ప్రభుత్వసంస్థ రోసోటామ్ నిర్మిస్తున్న రూప్‌పూర్ అణువిద్యుత్ ప్లాంట్ నిర్మించడంలో భారతీయ కంపెనీలు పాల్గొంటున్నాయి. రాజధాని ఢాకాకు పశ్చిమ దిశలో 160 కిలోమీటర్ల దూరంలో బంగ్లాలోనలే తొలి అణువిద్యుత్‌కేంద్రం నిర్మితమవుతోంది. ఈ కేసులో హసీనాతోపాటు ఆమె కుమారుడు సజీబ్ వాజిద్‌జాయ్, ఆమె మేనకోడలు యుఎస్ ట్రెజరీ మంత్రి తులిప్ సిద్దిక్‌లను కూడా ప్రశ్నించినట్లు అక్కడి ప్రభుత్వం చెపుతోంది. రూప్‌పూర్ అణువిద్యుత్ ప్లాంట్‌లో ఐదు బిలియన్ డాలర్లు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలున్నాయి. రూప్‌పూర్ న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ ప్రాజెక్టునుంచి హసీనా, జాయ్ తులిప్ మలేషియా బ్యాంకుకు ఐదు బిలియన్ డాలర్లు బదిలీ చేయడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అవినీతి నిరోధక కమిషన్‌ను హైకోర్టు ఆదేశించిన రెండురోజులకే ఈ పరిణామం చోటు చేసుకుంది. ఈ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అవకతవకలతను ఎన్డీఎం ఛైర్మన్ బాబీ హజ్జాజ్ వెలుగులోకి తెచ్చారు. షేక్ హసీనా గత ఆగస్టు ఐదున బంగ్లానుంచి భారత్‌కు పారిపోయి వచ్చింది. విద్యార్థుల హింసాత్మక నిరసనల తర్వాత ఆమె భారత్ వచ్చారు. ఆమెఓ సోదరి రెహానాకూడా ఆమె వెంటనే ఉన్నారు. ఆమె కొడుకు జాయ్ ప్రస్తుతం యుకెలో నివసిస్తున్నాడు. ఆమె మేనకోడలు తులిప్ బ్రిటిష్ పార్లమెంటు సభ్యురాలు.

# కేరళ విద్యుత్ లోటును తీర్చేందుకు న్యూక్లియర్ పవర్‌స్టేషన్



**తిరువనంతపురం, డిసెంబరు 24:** కేరళలో అణువిద్యుత్ కేంద్రం స్థాపించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయంపై ఇటీవల రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి కె.కృష్ణన్‌కుట్టి, కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో అత్యున్నత స్థాయి చర్చల్లో పాల్గొన్నట్లు తెలిపాయి. తమ రాష్ట్రంలో సమృద్ధిగా ఉన్న థోరియం నిక్షేపాలను సద్వినియోగం చేసుకుని వాటి నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కేరళకు సరఫరా చేయాలని కేంద్ర మంత్రికి సమర్పించిన మెమోలో పేర్కొన్నట్లు వివరించాయి. కేంద్ర ప్రభుత్వం అణువిద్యుత్‌ను మంజూరుచేసే ఆలోచనకు సిద్ధంగా ఉందని దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం భూమిని సమకూరిస్తే న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం అవుతుందని మనోహర్‌లాల్ ఖట్టర్ సూచించినట్లు పేర్కొన్నాయి. ఈ విషయం చర్చల దశలోనే ఉందని దీనికోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. మరోవైపు రాష్ట్రంలో న్యూక్లియర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఏర్పాటును కేరళ రాష్ట్ర ప్రభుత్వం కోరలేదని, రాష్ట్రంలోని థోరియం నిక్షేపాలను కేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకోవాలని మాత్రమే సూచించిందని రాష్ట్ర విద్యుత్ మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఈ సమావేశం గురించి మంత్రి కె.కృష్ణన్‌కుట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్థికసాయం కోరామని తెలిపారు. ప్రభుత్వ అంచనాల ప్రకారం 2030నాటికి కేరళకు దాదాపు 10,000 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుంది. స్థానికంగా ఇంత పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేయడం జరగని పని. కాబట్టి కేంద్ర లేదా ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 4,260 మెగావాట్ల సరఫరాను మాత్రమే నిలువ చేసే సదుపాయాలు ఉన్నాయి. మరింత విద్యుత్ కొనుగోలు చేయడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు మనకు లేవు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కోరాం అని వెల్లడించారు.



## మనాలిపై మంచు దుప్పటి

### 1000కిపైగా నిలిచిపోయిన వాహనాలు 174 రోడ్లు మూసివేత

**సిమ్లా, డిసెంబరు 24:** శీతాకాలం కావడం అందులోను వాతావరణంలో వస్తున్న మార్పులతో ఉత్తరభారత దేశం గజగజ వణికిపోతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని ప్రముఖ పర్యాటకప్రాంతం మనాలిపై మంచు దుప్పటి కమ్మేసింది. హిమపాతం భారీగా ఉండటంతో పర్యాటకులు తీవ్ర అవస్థలకు లోనవుతున్నారు. రోహ్‌తంగ్‌లోని సొలాంగ్, అటల్ టన్నెల్‌లమధ్య సోమవారం రాత్రి తర్వాత సుమారు 1000కిపైగా వాహనాలు చిక్కుకుపోయాయి. దీనితో అప్రమత్తం అయిన పోలీసులు రెస్క్యూఆపరేషన్ నిర్వహించారు. గడచిన కొన్ని రోజులుగా భారీగా మంచుకుస్తుండటంతో మనాలికి టూరుఇస్టులు పోటెత్తారు. సోమవారం రాత్రినుంచి వాతావరణం పూర్తిగా మారిపోయింది. దట్టమైన మంచు కురుస్తుండటంతో ఎదురుగా ఉన్న వాహణాలు కనిపించడంలేదు. దీనితో ముందుకువెళ్లలేక భారీగా ట్రాఫిక్ జామయ్ అయింది. ఇక రంగంలోకి దిగిన పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఇప్పటివరకూ 700 మంది టూరిస్టులను సురక్షితప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అటల్‌టన్నెల్ మార్గంలో వాహనాల రాకపోకలు స్లోగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. రాజధాని సిమ్లాలో కూడా భారీగా మంచుకురుస్తోంది. హిమపాతం వల్ల రాష్ట్రంలోని పలు రోడ్లను అధికారులు తాత్కాలికంగా బంద్‌చేసారు. క్రిస్మస్, కొత్త సంవత్సరం నేపథ్యంలో ఏటా డిసెంబరు చివరి వారంలో మనాలికి పెద్ద సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. గత కొద్దిరోజులుగా వేల సంఖ్యలో ప్రాంతానికి వాహనాల్లో పర్యాటకులు తరలివస్తున్నట్లు అధికారులు చెపుతున్నారు. భారీ ఎత్తున మంచుకురుస్తుండటం వల్ల మొత్తం 174 రోడ్లను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

# హమాస్ నేత ఇస్మాయిల్ హనియాను మేమే హతమార్చాం

## యెమెన్ హూతీలకు కూడా గట్టి దెబ్బ తప్పదు

### ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ వెల్లడి



**జెరూసలెం, డిసెంబరు 24:** హమాస్‌నేత ఇస్మాయిల్ హనియా జులైలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య తామే చేశామని ఇజ్రాయెల్ తాజాగా ధృవీకరించింది. టెల్‌అవీవ్ రక్షణ మంత్రి కాట్జ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇటీవల కాలంలో హూతీ ఉగ్రవాద సంస్థ ఇజ్రాయెల్‌పై ఎక్కువగా క్షిపణులు ప్రయోగిస్తుంది. ఈ క్రమంలో వారికి ఓ స్పష్టమైన సందేశం అందించాలనుకుంటున్నా. హమాస్, హెచ్‌బొల్లాలను ఓడించాం. ఇరాన్ రక్షణ, ఉత్పత్తి వ్యవస్థలను నాశనం చేశాం. సిరియాలో బషర్ అల్ అసద్ పాలనను పడగొట్టాం. వారి మౌలిక సదుపాయాలను దెబ్బతీయడంతో పాటు హనియా, సిన్వర్ నస్రల్లాలను హతమార్చాం. యెమెన్‌లోని హూతీలకు కూడా గట్టి దెబ్బ తప్పదు అని కాట్జ్ హెచ్చరించారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఆ దేశ నూతన అధ్యక్షుడి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న హనియా అదే నగరంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. పథకం ప్రకారం ఇజ్రాయెల్ ఈ దాడి చేసిందని ఇరాన్ అప్పుడే ఆరోపించింది. అయితే టెల్‌అవీవ్ దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. తాజాగా ఈ విషయాన్ని ధృవీకరించడం గమనార్హం. మరోవైపు గాజాలో యుద్ధం మొదలైనప్పటి నుంచి హూతీలు ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులకు పాల్పడుతున్నారు. వీరికి ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. తాము పాలస్తీనియన్లకు సంఘీభావంగా వ్యవహరిస్తున్నామని హూతీ తిరుగుబాటుదారులు పేర్కొంటున్నారు. గాజాపై యుద్ధాన్ని ఆపేవరకు దాడులు కొనసాగిస్తామన్నారు. దీంతో హూతీల సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ మిలిటరీ దళాలు ప్రతిదాడులు చేస్తున్నాయి.

# వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన పెరగాలి:మంత్రి నాదెండ్ల మనోహర్




వినియోగదారుల సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ.డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులువుగా అరికట్టవచ్చని ఆహారం, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతోపాటు సౌకర్యాలు గురించి, అవగాహన తీసుకురావలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవ చట్టంలో ప్రతి ఏడాది అనేక మార్పులు తీసుకుంటున్నామన్నారు. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఈ చట్టం పై ప్రజల్లో అవగాహన లేదన్నారు. వినియోగదారులకు ఈ చట్టం పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం ఇతి వృత్తంగా తీసుకున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా వస్తువులు తయారు చేసినప్పుడు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేవాళ్ళన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, వినియోగదారుల చట్టాలను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ఇది ప్రతి ఒక్క వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఇబ్బందులను గుర్తించి వాట్సాప్ ద్వారా రైతుల వద్ద నుండి 22,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వారికి 48 గంటల్లో నగదు వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కాని అనుకున్న దానికన్నా ముందుగానే రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే రూ. 5,300 కోట్లు జమ చేసామన్నారు. అదేవిధంగా దీపం2 పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసినప్పుడు అనేక ఇబ్బందులు ఉన్నా, వినియోగదారులకు అనుకున్న సమయానికే 75,00,000 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గతం లో చిన్న చిన్న షాప్స్ లో మనకి ఎక్చేంజ్ ఆఫర్ ఉండేది కానీ అలా ఇప్పుడు లేదన్నారు. ప్రతి పౌరుడికి రక్షణ తో పాటు గౌరవం కూడా ఇవ్వాలన్నారు.. మన ప్రధాన హక్కులు మనం ఇపుడు మర్చిపోతున్నామన్నారు. ఈ చట్టం గురించి మనం లోతు గా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలన్నారు. మహిళలకు చట్టంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నుండి వినియోగదారుల పరిరక్షణకు చట్టం తీసుకురావడం గొప్ప కాదని, చట్టాన్ని క్షేత్రం స్థాయిలో ప్రజల ముందుకు తీసుకువెళ్ళినపుడే దానికి న్యాయం జరుగుతుందన్నారు. చట్టాన్ని గ్రామ, మండల, రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించంచడమే కాక కమిటీలు ఏర్పాటు చేయాలి.



# ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ నరేందర్

## జస్టిస్ జి.నరేందర్ తీర్పులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం

### వీడ్కోలు సభలో రాష్ట్ర చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయ వ్యవస్థ ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే విధంగా న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ ఇచ్చిన పలు తీర్పులు భవిష్యత్తు తరాల న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మార్గదర్శకంగా ఉంటాయని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ జి.నరేందర్ ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమితులై వెళుతున్న సందర్భంగా మంగళవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ సేవలను కొనియాడారు. హైకోర్టు న్యాయ మూర్తిగా స్వల్పకాలమే వీరు పనిచేసినప్పటికీ, పెద్ద సంఖ్యలో పలు కేసులను సునాయాసంగా పరిష్కరించి అందరికీ ఆదర్శనంగా నిలిచారన్నారని అభినందించారు. పలు కేసుల్లో వీరు ఇచ్చిన తీర్పులు న్యాయ వ్యవస్థ ప్రాథమిక సూత్రాలపై వీరికి ఉన్న అపారమైన జ్ఞానాన్ని, అవగాహనను ప్రతిబించే విధంగా ఉన్నాయని, అవి భవిష్యత్తు తరాల వారికి మార్గదర్శంగా ఉంటాయనడంలో ఎటు వంటి సందేహం లేదని ప్రశంసించారు. ఏ.పి. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ గా జస్టిస్ జి.నరేందర్ స్వల్ప కాలమే పనిచేసినప్పటికీ రెండు సార్లు జాతీయ లోక్ అథాలత్ లను నిర్వహించి దీర...కాలికంగా పెండింగ్ లో ఉన్న పలు కేసులను పరిష్కరించారని అభినందించారు. ఈ ఏడాది సెప్టెంబరు 14 న నిర్వహించిన జాతీయ లోక్ అథాలత్ లో దాదాపు 78,937 పెండింగ్ కేసులను, 48,106 ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించారన్నారు. ఈ నెల 14 న నిర్వహించిన మరో జాతీయ లోక్ అథాలత్ లో రికార్డు స్థాయిలో 1,22,977 కేసులను పరిష్కరించారని అభినందించారు. విజయవాడ లోని ఒక ప్రైవేటు పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించి 57 మంది బదిరులకు వినికిడి పరికరాలు పంపిణీచేయించారని, అంధులకు వైద్య పరీక్షలు చేయించి ఇద్దరు అంధులకు తిరిగి చూపు వచ్చేలా వీరు ప్రయత్నించడం ఎంతో అభినందనీయమైన విషయమన్నారు. ఈ ఏడాది అక్టోబరు, నవంబరు మాసాల్లో జాతీయ మహిళా కమిషన్ సమన్వయంతో దాదాపు 5,460 మంది మహిళలకు న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించారన్నారు. వీరి నేతృత్వంలోని లీగల్ సర్వీసెస్ అథారిటీ మండల లీగల్ సర్వీసుల ద్వారా దాదాపు 110 దివ్యాంగుల పాఠశాలలు, గృహాల్లోని దివ్యాంగుల జీవన స్థితిగతులు, ఆహార భద్రత, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై తనిఖీ చేయించారన్నారు. పరిపాలనా మరియు న్యాయ పరంగానే కాకుండా పలు కమిటీల్లో సభ్యులుగా వ్యవహరిస్తూ వీరు న్యాయ వ్యవస్థకు గుణనీయమైన సేవలు అందజేశారని ప్రశంసించారు.

# మహిళపై బంధువులే కీచకులై బరి తెగింపు

## - ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

**చిట్టమూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త** భారత దేశం స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకుంటున్నా మహిళలపై దాడులు ఆగడం లేదు. ఓ మహిళపై బంధువులే కీచకులై బరి తెగింపునకు పాల్పడటం తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం అరవపాలెంలో చర్చనీయాంశమైంది. చీర లాగుతూ.. ఎడాపెడా పిడిగుద్దులు కురిపిస్తూ దమనకాండ సాగించినా ఇసుమంతైనా అయ్యో అని కనికరం చూపని అమానవీయ ఘటన రెండురోజుల క్రితం సచివాలయానికి అత్యంత సమీపంలో చోటుచేసుకుంది. మానవత్వం మంట గలిసేలా వివస్త్రను చేసి, వీధుల్లోకి ఈడ్చిన ఘటనపై బాధితుల మొరను పోలీసులూ పట్టించుకోలేదని తెలిపారు. సచివాలయం సాక్షిగా, మానవత్వం మంట కలిసేలా జరిగిన తీరు, తనపై హత్యాయత్నానికి పాల్పడిన బంధువులపై సాక్ష్యాధారాలతో పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసినా సరైన చర్యలు తీసుకోకుండా నీరుగారేలా కేసు నమోదు చేయడాన్ని తప్పుబట్టారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పిన బాధితులు, తమకు జరిగిన అన్యాయం మరో మహిళకు జరగకుండా ప్రజా సంఘాల మద్దతు కూడగట్టి త్వరలో ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ టోయామా అవగాహన ఒప్పందం పునరుద్ధరణ

## టోయామాలో రాష్ట్ర విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు




**అమరావతి, డిసెంబరు 24.ప్రభాతవార్తప్రతినిధి:** జపాన్‌లోని టోయామా ప్రాంతానికి చెందిన గవర్నర్ హాచిరో నిట్టా నేతృత్వంలోని 14 మంది సభ్యుల బృందం ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించింది. ఈబృందం మంగళగిరి ఎపిఐఐసిలో ఇరు ప్రాంతాల మధ్య ఒక కొత్త అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసింది. 2015లో ప్రారంభమైన ఈ సహకార సంబంధాలను మరింత పటిష్టం చేసే దిశగా ఈ ఒప్పందం రూపొందించబడింది. ఒప్పందంలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. వాణిజ్య, వ్యాపార రంగాలలో పరస్పర సహకారం సాంస్కృతిక సంబంధాల పెంపు విద్యార్థులు, పరిశోధకుల మధ్య అనుసంధాన కార్యక్రమాలు డిజిటల్ రంగంలో సాంకేతిక సహకారం., తయారీ రంగంలో సహకారం 2015 నుండి సాధించిన ప్రగతిఇరు ప్రాంతాల మధ్య పలు పరస్పర పర్యటనలు. సకుర సైన్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సాంస్కృతిక వినిమయ కార్యక్రమాలు. టోయామాలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడ్డాయి ఔషధ తయారీ రంగంలో సంయుక్త చర్చా వేదికలు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జపనీస్ భాషా కేంద్రం ఏర్పాటు కావడం జరిగింది. ఈఅవగాహనా ఒప్పందం అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ మాట్లాడుతూ, "ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 25కి పైగా జపాన్ కంపెనీలు ఒకే ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలోనే ఇది అతిపెద్ద జపనీస్ పారిశ్రామిక కేంద్రాలలో ఒకటని, ముఖ్యంగా ఔషధ తయారీ రంగంలో జపాన్ కంపెనీల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. టోయామా గవర్నర్ నిట్టా మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్ల పాటు తాను ఈ పదవిలో కొనసాగనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక జపనీస్ జెన్ గార్డెన్ ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాల మధ్య సహకారం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఏఐ), ఔషధ తయారీ, రక్షణ రంగాల్లో ఉమ్మడి పని బృందాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే రాష్ట్ర విశ్వ విద్యాలయాలలో జపనీస్ భాషా పాఠశాలలను ప్రారంభించే అంశంపై చర్చించారు.

# వినియోగదారుల హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి

**ఏలూరు,డిశంబరు, 24: ప్రభాతవార్త** వినియోగదారుల శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులకు అనేక హక్కులను సమకూర్చిందని వీటిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి ఆర్.ఎస్.ఎస్.రాజు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వస్తువుల కొనుగోలులో వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే వారు తప్పనిసరిగా వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగివుండటం ముఖ్యమని స్పష్టం చేశారు. వినియోగదారుల సేవలను సులువుగా విస్తరించే క్రమంలో ఈ సంవత్సరం వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణకు మరియు డిజిటల్ సౌలభ్యం అంశంపై ప్రతి వినియోగదారుడు వస్తువుల కొనుగోళ్లపై అవగాహన పెంచుకోవాలన్నారు. కొనుగోలులో వస్తువుల ఉత్పత్తి నాణ్యతలోను, రేటులోను తదితర విషయాల్లో వినియోగదారులు మోసపోతే వెంటనే వర్చువల్ ద్వారా కేసును వినియోగదారుల ఫోరంకి ఫిర్యాదు చేయవచ్చని ఇది ఎంతో సులభతరమని తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించారని అదే విధంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు వినియోగదారు న్యాయపాలన వర్చువల్ విచారణకు మరియు డిజిటల్ సౌలభ్యం అంశంపై వ్యాసరచన, వృకృత్వ పోటీలు జరిపించారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి అభినందనలు తెలియజేస్తూ జాతీయ వినియోగదారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం ప్రెసిడెంట్ కోదండరామమూర్తి మాట్లాడుతూ ఈరోజు దేశ వ్యాప్తంగా జాతీయ వినియోగ దారుల దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు. వస్తువుల కొనుగోలులో వినియోగదారులకు మోసం జరిగితే వినియోగదారుల రక్షణచట్టం ఉపయోగించు కోవాలని తెలిపారు. వినియోగదారుల రక్షణచట్టం అనేక మార్గదర్శకాలను రూపొందించిందని దీనిని తెలుసుకొని నాణ్యమైన వస్తువలను కోనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. వినియోగదారుల మోసపూరిత వస్తువుల కొనుగోలు కేసులను వర్చువల్ విధానం ద్వారా తెలిపే అవకాశం ప్రభుత్వం కల్పించిందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని చెప్పారు.

# మొక్కలు నాటి ప్రకృతితో మమేకమవుదాం : మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాత వార్త ప్రతినిధి:** చెట్లు పెంచుతూ, సేంద్రీయ సాగు చేస్తూ ప్రకృతితో మమేకమవుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. చెట్ల పెంపకంతోనే ఆరోగ్యంతో కూడిన ఆయువు లభిస్తుందని వెల్లడించారు. నగరంలోని మొగల్రాజపురంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఏపీ ఫ్లవర్ షో ను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు.



మొక్కలను పరిశీలిస్తున్న మంత్రి సవిత

ఫ్లవర్ షో ఏర్పాటు చేసిన 70 స్టాళ్లను మంత్రి తిలకించారు. ప్రతి స్టాల్ దగ్గరకెళ్లి మొక్కలు, వాటి రకాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను కూడా మంత్రి సందర్శించి, కొనుగోలు చేశారు. ఏయే ప్రాంతాల నుంచి వచ్చారు...అమ్మకాలు ఏ మేర జరుగుతున్నాయా..? అని స్టాళ్ల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు మొక్కలు, సేంద్రీయ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. మొక్కలు కంటికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయన్నారు. విజయవాడలో వరుసగా అయిదు పర్యాయాలు ఫ్లవర్ షోలు ఏర్పాటు చేసిన నిర్వాహకుడు గరిమెళ్ల జానకీరామ్ ను అభినందించారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. గ్లోబల్ వార్మింగ్‌తో ఉష్ణోగ్రతలు భూమి వేడెక్కుతోందని ఆందోళన వ్యక్తంచేశారు.

# అమరావతికి రూ.11వేల కోట్ల హడ్కో రుణం

## సిఎండీతో చర్చించిన మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్త** ;ప్రతినిధి ;దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. హడ్కో సిఎండి సంజయ్ కులశ్రేష్ఠ,జిందాల్ సా ఛైర్మన్ పృధ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ సమావేశమయ్యారు. రాజధాని అమరావతికి రుణ సమీకరణ ప్రక్రియపై హడ్కో ఛైర్మన్‌తో నారాయణ చర్చించారు. రాజధాని నిర్మాణానికి రూ.11వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే హడ్కో అంగీకారం తెలిపిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుపై పృధ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ చర్చించారు. ఇప్పటికే గుంటూరు,

విశాఖలో 2 ప్లాంట్ల ఏర్పాటుకు జిందాల్ ఆమోదం తెలిపారు. వీటికి అదనంగా రాష్ట్రంలో మరినిన ప్లాంట్ల ఏర్పాటుపై జిందాల్‌తో నారాయణ చర్చలు జరిపారు.

# ప్రేమ, కరుణ, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ, డిసెంబర్,24 ప్రభాత వార్తప్రతినిధి:** సంతోషంగా ఉండటం అంటేనే క్రిస్మస్‌కు గుర్తు అని, ప్రతి ఒక్కరు క్రీస్తు తత్వాన్ని అనుసరించాలని, ప్రేమను పంచి, పగను తుంచాలని క్రీస్తు సూక్తిని పాటించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్షమాగుణం గల నేత మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. గత ప్రభుత్వం మైనార్టీలకు రూ. 5 కోట్ల ఖర్చు చేస్తే మా ప్రభుత్వ హయాంలో రూ. 70 కోట్ల ఖర్చు చేశామన్నారు. మైనార్టీలు, క్రిస్టియన్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రైస్తవుల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి రుణాలు అందించిన, అందిస్తున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమేనని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పర్వదినం క్రిస్ మస్ అని అన్నారు. దైవ కుమారుడి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. లోక రక్షకుడైన ఏసు ప్రభువు రాష్ట్ర ప్రజల అందరి పైన తన చల్లని దీవెనలు అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకుపండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# నారావారి పల్లి అభివృద్ధికి ప్రణాళికలు: రోడ్ల విస్తరణ పనులు వేగవంతం

## శ్రీకాళహస్తిలో ముఖ్యమంత్రి కార్యదర్శిచే జిల్లా అధికారులతో సమీక్ష



జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వగ్రామం నారా వారిపల్లి అభివృద్ధిపై, జిల్లాలో అమలు జరుగుతున్న రహదారుల విస్తర్ణకు సంబంధించి మంగళవారం ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న శ్రీకాళహస్తిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో శ్రీకాళహస్తీశ్వరాలయంలోని సమావేశం హాలులో ఆయన సమీక్షించారు. నారావారి పల్లి అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పురోగతిని వేగవంతం చేయాలని మంగళవారం జరిగిన సమావేశం లో ప్రద్యుమ్న సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ హాజరయ్యారు. తిరుపతిజిల్లాలో కీలకమైన గ్రామాల్లో నారావారిపల్లి ఒకటని ఈ గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది మార్గదర్శకం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించటంతో రాష్ట్ర రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న అధికారులతో సమీక్షించారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో సమీక్ష ఏర్పాటు చేసారు. సమావేశంలో శెట్టిపల్లి భూముల, రహదారులు, భూసేకరఅంశాలపై నిర్వహించి కార్యక్రమాలకు సమీక్షించారు.

# క్రిస్‌మస్ వేడుకలకు సర్వం సిద్ధం - విద్యుత్ వెలుగుల్లో చర్చిలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 24 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పండగలకు నిలయం. కుల మతాలు, వర్గ భేదాలు విస్మరించి ఏమతానికి సంబంధించిన పండగ వచ్చినా అందరూ కలసి మెలసి జరుపుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో నేడు క్రిస్‌మస్ పండగ. క్రిస్‌మస్ సందర్భంగా యువకుల్లోజోష్ చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి నుంచే పట్టణంలోని క్రైస్తవ సోదరుల ఇళ్ళ వద్ద సందడి చోటు చేసుకుంది. వారం రోజులుగా వివిధ చర్చిల్లో ప్రార్థనలు, ఉపవాసదీక్షలు సాగుతున్నాయి. ప్రతి రోజూ పట్టణంలో ప్రదర్శనలు జరుపుతున్నారు. క్రీస్తు జననంకు సంబంధించి పాటల్ని ఆలపిస్తూ భక్తిభావాన్ని కల్పిస్తున్నారు. క్రైస్తవులు కాపారాలుంటున్న ఇళ్ళకు నక్షత్రాల వెలుగుల్ని నింపారు. ఇక ప్రార్థనాలయాల్ని ఎంతో చక్కగా దేదీప్యమానంగా ముస్తాబు చేశారు. పండగ వాతావరణం చోటు చేసుకుంది. అప్పుడే శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. రాత్రికే చర్చిల్లో భక్తులు నిండారు. క్రీస్తు జననానికి సంబంధించి పఠిస్తున్నారు. ఓ వైపు వర్షం కురుస్తున్నా యువకులు లెక్క చేయలేదు. క్రిస్‌మస్ వేడుకలకు శ్రీకాళహస్తి పట్టణంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. ప్రాచీన చరిత్ర, మతసామరస్యాన్ని కలిగి ఉన్న లూథరన్‌చర్చి, పునీతశౌరివారి చర్చి(కాథలిక్‌చర్చి), ఇసిఐ, పెంతెకోస్తు, ఎల్ఇఎఫ్, బెతస్తప్రార్థనామందిరాలు, జెరూసలెంచర్చి, భక్తసింగ్‌చర్చి, పానగల్‌లోని చర్చి, ఎన్‌టిఆర్‌నగర్, చెంచులక్ష్మీ కాలనీ, ఎంజిఎం పక్కన చర్చి, తెట్టు వద్ద ఉన్న ప్రార్థనామందిరాలను విద్యుత్‌దీపకాంతులతో దేదీప్యమానంగా అలంకరించారు. ఎటు చూసినా క్రిస్‌మస్ సంబరాలు, కొనుగోళ్ళతో పట్టణం కళ కళ లాడింది. ఈపండుగకు క్రైస్తవసోదరులు ప్రత్యేకంగా కేక్‌లను తయారుచేశారు. పునీతశౌరివారి చర్చి వద్ద ఏసుక్రీస్తు జననాన్ని సవివరంగా తెలియజేసే రూపాలను మట్టిబొమ్మలతో ఆకర్షణీయంగా మలచడంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పునీతశౌరివారి చర్చిలో ఉన్న మేరీమాత విగ్రహానికి ప్రత్యేకాలంకరణ చేపట్టారు. ఇక ఇక్కడ బాల ఏసు జననం చిత్రాలను అద్భుతంగా రూపొందించారు. ఇక్కడ చర్చిలో ఫాస్టర్ సారథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. క్రైస్తవ సోదరుల ఇంటిపై నక్షత్ర వెలుగులు విరజిమ్ముతున్నాయి. ప్రతి ఏడాది డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్‌మస్ పండుగను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. చర్చి అభివృద్ధికే కాకుండా నిరుపేదల కోసం చర్చి ప్రాంగణంలో కొత్తగా నూతన పాఠశాలను నిర్మించి వారికి విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. దీంతో నిరుపేదలు విద్యావంతులుగా మారుతున్నారు.

# ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం: ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన : మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ, డిసెం బరు 24, ప్రభాత వార్త ప్రతి నిధి:** శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఏసు ప్రభువు బోధనలు ఎప్పటికీ అనుసరణీయమని తెలిపిన మంత్రి దుర్గేష్‌ప్రేమ భావం, సేవాతత్పరత, క్షమాగుణం బోధించిన క్రీస్తు జన్మదినాన్ని పవిత్ర పర్వదినంగా పేర్కొన్న మంత్రి దుర్గేష్‌రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా ప్రార్థించాలని, శాంతియుత స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చిన మంత్రి కందుల దుర్గేష్‌ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికీ ఆచరణీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నేడు క్రిస్మస్ సందర్భంగా విశ్వమానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమమూర్తి క్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుర్గేష్ మానవత్వాన్నిచాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. ఏసుక్రీస్తు తన జీవితమే ఒక సందేశం గా జీవించిన దయామయుడని అన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ వంటి ఎన్నో అత్యుత్తమ జీవన మార్గాలను మానవ సమాజానికి అందించి ఇతరుల కోసం జీవించడం అన్నసందేశాన్నిచ్చిన క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రమైనదిగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ క్రైస్తవులందరి జీవితాలలో వెలుగులు నింపాలని, త్యాగం, ప్రేమ, కరుణకు ప్రతీకగా జరుపుకునే క్రిస్మస్ పండగను రాష్ట్రంలోని క్రైస్తవ సోదర, సోదరీమణులు భక్తి శ్రద్ధలతో, సంతోషంగా, కుటుంబసభ్యులతో కలిసి ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఏసు దీవెనలు ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని మంత్రి కాంక్షించారు.

# క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ ను పటిష్టంగా నిర్వహించాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్



**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్‌ను పటిష్టంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్ మరియు ఇంటర్ ఆపరెబల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి అపెక్సు కమిటీ సమావేశాలు సిఎస్ అధ్యక్షతన జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాలకు లోబడి అవసరమైన సాఫ్టువేర్ పరికరాలు, ఇతర భద్రతాపరమైన పరికరాలను కొనుగోలు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అంతేగాక వాటిని ప్రొక్యూర్ చేసే ముందు సాంకేతిక కమిటీ పరిశీలన చేశాక వారి సూచనలకు లోబడి మాత్రమే వాటిని సమకూర్చు కోవాలని స్పష్టం చేశారు. వచ్చే జనవరి 31న సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరగనుందని ఆసమావేశంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్కు సిస్టమ్(దిదిగివిళీ)ప్రాజెక్టు పటిష్ట అమలు, దానికి కేంద్రం నుండి కావాల్సిన మరింత తోడ్పాటు తదితర అంశాలపై రాష్ట్రం తరుపున ప్రస్తావిద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ డిజిపి ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు చెప్పారు. ఈప్రాజెక్టు అమలుకు సంబంధించిన స్టేట్ కార్యాచరణ ప్రణాళికను కేంద్రానికి పంపాలని సూచించారు. ఈప్రాజెక్టు అమలులో కేంద్ర హోంశాఖ నియమ నిబంధనలు, మార్గదర్శకాలను తుఛ తప్పక పాటించాలని సిఎస్ పోలీస్ శాఖకు స్పష్టం చేశారు. అంతకు ముందు సిసిటిఎన్ఎస్ నోడలు అధికారి మరియు విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిసిటిఎన్ఎస్ మరియు ఐసిజెఎస్ ప్రాజెక్టుల అమలు గురించి వివరించారు. సిసిటిఎన్ఎస్, ఐసిజెఎస్ ప్రాజెక్టుల అమలుకు సంబంధించి రాష్ట్రం నుండి 238 కోట్ల రూ.ల అంచనాతో కార్యాచరణ ప్రణాళికను సమర్పించినట్లు తెలిపారు.

## క్రైస్తవ బంధువులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 24:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు విశ్వమానవులకు ప్రేమ సౌభాతత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీ యమన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోందన్నారు. శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గమన్నారు. ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం సర్వమతహితంగా పరిపాలన చేస్తుందన్నారు. అన్ని మతాల ప్రజల అబివృద్ధి కోసం ప్రజాప్రభుత్వం స్థిరసంకల్పంతో కట్టుబడి పనిచేస్తుందన్నారు.

## ఓపెన్ స్కూల్ సొసైటీలో టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు గడువు 30వ తేదీకి పెంపు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా టెన్త్, ఇంటర్‌లో చేరడానికి అడ్మిషన్ల గడువును మరోసారి పొడిగించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా టెన్త్, ఇంటర్‌లో చేరడానికి ఈ నెల 30 వరకు అవకాశం కల్పించినట్టు ఓపెన్ స్కూల్ సొసైటీ డైరక్టర్ పీవీ శ్రీహరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను ఈ నెల 30 లోగా అప్‌లోడ్ చేయాలని సూచించారు.గతంలో ఈ నెల 17 వరకు ఒకసారి.. తరువాత ఈ నెల 24 వరకు అడ్మిషన్ల గడువును పెంచగా.. ఇప్పుడు మరోసారి 30 వరకు పొడిగించారు. గడువులోపుగా అడ్మిషన్లకి సంబంధించిన అన్ని సర్టిఫికెట్లను ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ నెల 30 లోపుగా వారు చేరాలనుకున్న స్కూల్, కాలేజీల్లో వారికి అడ్మిషన్లకి సంబంధించిన అర్హత పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని డైరెక్టర్ శ్రీహరి స్పష్టం చేశారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న డా.చిన్నారెడ్డి, దివ్య

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 370

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 24, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమం లో మొత్తం 370 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 107 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 80, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 65, ప్రవాసీ ప్రజావాణికి 4, ఇతర శాఖలకు సంబంధించి 114 దరఖాస్తులు అంది నట్లు అధికారులు తెలియజేసారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజా పాలన ప్రత్యేక అధికారి దివ్య పాల్గొని ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు.

## కేంద్ర మాజీమంత్రి మణిశంకర్ అయ్యర్ మాట్లాడిన విధానం సబబుకాదు

### నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మాజీ కేంద్రమంత్రి మణిశంకర్ అయ్యర్ మాట్లాడిన విధానం అంగీకరించడం లేదని నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి అన్నారు. రాహుల్‌గాంధీ దేశంలో సమర్థవంతంగా నాయకత్వ లక్షణాలతో పని చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఒక్క కాంగ్రెస్ పార్టీకే కాదని, ఇండియా కూటమి పార్టీలకు నాయకుడు అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష నాయకులుగా అద్భుతమైన ప్రతిభ కనబరు స్తున్నారని అన్నారు. పార్లమెంట్‌లో అన్ని అంశాలలో రాహుల్ గాంధీ దేశ ప్రజల గొంతును వినిపిస్తున్నారని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర, భారత్ న్యాయయాత్రలు చేపట్టి దేశప్రజల హృదయాలను అర్థం చేసుకు న్నారని అన్నారు. దేశాన్ని ఒక్క తాటిపై ఉంచేందుకు జోడో యాత్ర జరిపా రని, పార్లమెంట్‌లో హోంమంత్రి అమిత్‌షా అంబేడ్కర్‌ను అవమాన పరి చిన అంశంపై మొదటిసారిగా స్పందించింది కూడా రాహుల్‌గాంధీ అన్నారు. అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేదంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది రాహుల్ గాంధీనే అన్నారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని మల్లు రవి అన్నారు.

## పులిపంజా దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూపిస్తాం - వైయస్సార్‌సీపీనేత సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ.డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం మాదిరిగా కక్ష సాధింపు చర్యల్లో జిత్తుల మారి తనంతో వ్యవహరించడం తమ పార్టీకి తెలియదని వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టీకరించారు.కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయించిన కేసుల్లో అరెస్టై గుంటూరు జైల్లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించిన అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి, జైలు బయట మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జునతో పాటు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, నాయకులు ఆయన వెంట ఉన్నారు.మాజీ ఎంపీ పట్ల పోలీసులు, ప్రభుత్వ తీరు దారుణం జైల్లో కనీసం నీళ్ల బాటిల్‌కు కూడా అనుమతి లేదా? మా ప్రభుత్వంలో ఇలా ఏనాడూ వ్యవహరించలేదు అక్రమ కేసులతో ఈ విధంగాఎవ్వరినీ వేధించలేదు మేము ఆ పని చేసి ఉంటే, మూడు నెలలకే చంద్రబాబు జైలుకెళ్లేవారు ఇప్పటికైనా విజ్ఞతతో ఆలోచించి పాలనపై దృష్టి పెట్టాలన్నారు.మీ కంటే బలంగా కొట్టగలిగే శక్తి వైయస్సార్‌సీపీకి ఉంది నాలుగేళ్లలో మేము తిరిగి అధికారంలోకి వస్తాం అప్పుడు మేం ఆపినా కార్యకర్తలు ఆగే పరిస్థితి ఉండదు పులిపంజా దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూపిస్తాం :తేల్చి చెప్పిన శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డిగుంటూరు: మంచి చేస్తారని చంద్రబాబుకి ప్రజలు అధికారం ఇస్తే, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులపై కక్ష తీర్చుకోవడంతోనే ఆయన పని చేస్తున్నారని వైయస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ఆక్షేపించారు. చంద్రబాబు వ్యవహారం చూస్తుంటే ఎలా వేధించాలనేది తమకు నేర్పిస్తున్నట్లుగా ఉందన్న ఆయన, ఇలా అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేయాలని శిక్షణ ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. చంద్రబాబులా తమ పార్టీకి గుంటనక్క తెలివితేటలు లేవని, నేరుగా పులిపంజా దెబ్బ రుచి చూపిస్తామని గుంటూరు జైలు వద్ద మీడియాతో మాట్లాడిన శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. శ్రీ సజ్జల రామకృష్ణారెడ్డి ప్రెస్‌మీట్ పాయింట్స్:మాజీ ఎంపీకి కనీసం వాటర్ బాటిల్‌కి కూడా అనుమతి లేదా? దళితుడు, మాజీ ఎంపీ నందిగం సురేష్ అక్రమ కేసుల్లో అరెస్ట్ అయి దాదాపు నాలుగు నెలలవుతోంది. మాజీ ఎంపీ అయినా కూడా ఆయన పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. కనీసం తాగడానికి వాటర్ బాటిల్ తెచ్చుకోవడానికే అనుమతి నిరాకరించారంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థమవుతుంది. – దీని గురించి మేం ప్రశ్నిస్తే మరింత రెచ్చిపోతున్నారు. సీఎం కొడుకు, మంత్రి నారా లోకేష్ నేరుగా ఫోన్ చేసి ఆదేశాలిచ్చే పరిస్థితి. ఆయన ఆదేశాలు పాటించకపోతే ఏమవుతుందో అని అధికారులు భయపడుతున్నారు. మూడు నాలుగేళ్ల క్రితం జరిగిన సంఘటనలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకున్నా, అప్పటికప్పుడు కేసులు బనాయిస్తున్నారు. నందిగం సురేష్‌కు బెయిల్ రాకుండా చూస్తున్నారు. అందుకే వాటిని తప్పుడు కేసులు అనాల్సి వస్తుంది. సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్న విధంగా ఆనాడు శ్రీ వైయస్ జగన్ కూడా వ్యవహరించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది.



## వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్

### డిప్యూటీ సిఎం విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్లను ఏర్పాట్లు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రెండు మెగావాట్ల వరకూ విద్యుత్ ఉత్పత్తికి అనుమలు ఇస్తామన్నారు. అంతేకాకుండా ఉత్పత్తి అయిన మిగులు విద్యుత్‌ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సిఎం కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలో ప్రధానమంత్రి కుసుమ్ కాంపా నెంట్ పథకం ద్వారా రైతుల పొలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉత్త ర్వులు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం పిఎం కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ కార్యక్రమం ద్వారా రైతుల పొలాల్లో సోలర్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసి వారికి అదనపు అదాయ మార్గాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

ఈ పథకం కింద 0.5 మెగా వాట్ల నుండి 2 మెగా వాట్ల వరకూ సామర్థ్యం గల ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు తమ భూమిని సోలార్ విద్యుత్ ప్లాంట్ అభివృద్ధి కోసం డెవలపర్లకు లీజుకు ఇచ్చుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంలో భూమి యజమానికి, డెవలపర్లకు మధ్య విద్యుత్ పంపిణీ సంస్థల ద్వారా ఒప్పంద మేరకు లీజు మొత్తం అందించబడుతుందని వివరించారు. రైతులు, రైతు బృందాలు, సహకార సంఘాలు, పంచాయితీలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ అర్గనైజర్లు, వాటర్ యూజర్ అసోసియేషన్లు సైతం ఈ పథకం కింద దరఖాస్తు చేయవచ్చున్నారు.

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఫిర్యాదుతో హెచ్‌సిఎ కార్యాలయంపై విజిలెన్స్ దాడులు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఫిర్యాదుతో హెచ్‌సిఏ కార్యాలయంపై విజిలెన్స్ దాడులు నిర్వహించారు. సెప్టెంబర్ 18న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ)లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్‌కు ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ)పై దాడులు నిర్వ హించారు. అక్రమ టెండర్ల ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి అన్ని రికార్డు లను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో రవాణా, కేటరింగ్ కాంట్రాక్టులు ఇవ్వడంలో కొందరు హెచ్‌సిఏ సభ్యులు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. హెచ్‌సిఏ ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## సంపాదనే లక్ష్యంగా సినిమాలు తీస్తున్నారు

### శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### యేడాదిపాటు పార్టీ ఆవిర్భావ వేడుకలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** గతంలో సినిమాలు సమాజం మార్పు కోసం అభివృద్ధి కోసం తీస్తే, ఇప్పుడు సమాజంతో పని లేకుండా కేవలం సంపాదనే లక్ష్యంగా సినిమాలను తీస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. దేశంలో యేడాది పాటు ఘనంగా పార్టీ శతాబ్ధి ఉత్సవాలను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ నెల 26 నుంచి వచ్చే యేడాది డిసెంబరు 26 వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. పార్టీ నాయకులు ఈటీ నరసింహ, వెంకటస్వామి, పవన్‌తో కలిసి కూనంనేని మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంల ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అంతకు ముందు వారు సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి వచ్చారు. శ్రీతేజ్ త్వరగా కోలుకునేలా మరింత మెరుగైన వైద్య చికిత్స ను అందించాలని ఆయన వైద్యులను కోరారు. ఒక ప్పుడు సినిమాలు సమా జం మార్పు కోసం అభి. వృద్ధి కోసం తీస్తే, నేడు సమాజంతో పనిలేకుండా కేవలం సంపాదనే లక్ష్యంగా సినిమాలను తీస్తున్నారని మండిపడ్డారు. సమాజంలో మంచి, చెడు రెండు ఉంటా యని.. కానీ హీరోయిజం అనేది ఎప్పుడూ మంచి పక్షానే ఉంటూ, సమాజానికి ఓ మార్గదర్శకమైన సందే శాన్ని ఇచ్చే విధంగా ఉండాలి తప్ప, ప్రధాన కథానాయకుడు చెడుకు నాయకునిగా ఉండేలా సినిమాను రూపొందించడం దేనికి సంకేతమని కూనంనేని



ప్రశ్నించారు. సామాజిక స్పూర్తితో గతంలో మాదాల రంగారావు, ఆర్.నారాయణ మూర్తి సినిమాలు నిర్మిస్తే అనుమతించని సెన్సార్ బోర్డు, ఓ హీరో ఎర్రచందనం స్మగ్లర్ ప్రధాన కథానాయకుడు పాత్ర పోషిస్తే ఎలా అనుమతించిందని ప్రశ్నించారు. సెన్సార్ బోర్డు పూర్తిగా బడా నిర్మాతలు, హీరోల చేతుల్లో బందీగా మారిందని.. సెన్సార్ బోర్డ్‌ను పూర్తిగా సంస్కరిం చాల్సిన అవసర ముందన్నారు. సంధ్య థియేటర్లో జరిగిన సంఘటనను రాజకీయ కోణంలో కాకుండా మానవత దృక్పథంతో చూడాలన్నారు. 1925 లో డిసెంబరు 26న కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భావించిందని, ఈ నేపథ్యంలో శతాబ్ది వేడుకలను ఈ నెల 26న అక్కడి నుంచే ఘనంగా ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి వారసత్వాలకు కళాకారిణులు బ్రాండ్ అంబాసిడర్లు కావాలి

### సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 24, ప్రభాతవార్త :** అనాదికాలం నాటి భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపదలు ఎంతో ప్రాముఖ్యతను, గొప్పదనాన్ని సంతరించుకున్నాయని, వాటిని కాపాడేందుకు బ్రాండ్ అంబాసిడర్లుగా కళాకారిణులు కృషి చేయాలని సాంస్కృతిక, పర్యాటక, క్రీడాశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. పాశ్చాత్య సంస్కృతి విస్తరిస్తున్న నేటికాలంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ఖండాంతరాలకు విస్తరిం చేందుకు అశేషకృషి చేస్తున్న అమెరికాలో నెలకొల్పిన సాయి నృత్య అకా డమీ బృందం, ఇక్కడకు వచ్చి తమ ప్రదర్శనలు నిర్వహించడం అభినం




అంతర్జాతీయ కళాకారిణులతో మంత్రి జూపల్లి కృష్ణారావు, మధుయాష్కీ తదితరులు

దనీయమని సంస్థను, నిర్వాహకుల సేవలను కొనియాడారు. టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కీగౌడ్ మాట్లా డుతూ సాయినృత్య అకాడమీ 30 యేళ్లుగా అమెరికాలో భారతీయ కళలు, సంస్కృతి గొప్పదనాన్ని తెలిపేందుకు చేస్తున్న కృషిని శ్లాఘించారు. అమెరికాలో ప్రావీణ్యం పొందిన కళాకారిణులతో దేశంలోని 5 ప్రధాన నగరాల్లో పర్యటిస్తూ భారతీయ కళలను ప్రదర్శించడం మంచి పరిణామమన్నారు. వారికి తెలంగాణ ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ గురువులు సౌమ్య శ్రీధర్, శాలిని శ్రీనివాసన్, ప్యాడి శర్మ, సింగర్ జనార్ధన్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు, మధుయాష్కీ కళాకారిణులను ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

## 42 శాతం రిజర్వేషన్ల కల్పనను ఎగవేస్తే ఊరుకోం

### ముదిరాజ్, విశ్వకర్మ కుల సంఘాల నేతలతో కల్వకుంట్ల కవిత సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 24:** కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బిసిలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని, హామీల అమలు కోసం పోరాటం చేస్తామని బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా బిసిలకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, విశ్వకర్మ కుల సంఘాల నాయకులు మంగళవారం నాడు కవితను ఆమె నివాసంలో కలిశారు. తమకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బిసిల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను కుదేలు చేస్తున్నదని విమర్శించారు. కుల వృత్తుల వారికి ప్రభుత్వం కనీస మద్ధతు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యధికంగా బిసి విద్యార్థులు లబ్ది పొందే ఫీజు రీయింబర్స్‌మెంట్, పూలే స్కాలర్‌షిప్ పథకాల నిధుల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బిసిలు ఐక్యంగా ఉండాలని, ఐక్యతను చాటి హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీద్దామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో బిసిల కోసం అనేక విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని, ఇప్పుడు వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటి వరకు బిసి సంక్షేమానికి ఎంత ఖర్చు చేశారని చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎబివిపి జాతీయ కార్యదర్శి శ్రవణ్ బి.రాజు

## విద్యార్థులు, ప్రజాసమస్యలపై నిరంతర పోరుకు ఎబివిపి సిద్ధం కావాలి

### అణిచివేత పాలన సాగిస్తున్న రేవంత్‌రెడ్డిని గద్దె దించేందుకు ఉద్యమానికి సిద్ధమవుదాం

### ఎబివిపి జాతీయ కార్యదర్శి శ్రవణ్ బి.రాజు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎబివిపి విద్యార్థుల సమస్యల సాధన కోసం రాజీలేని పోరాటాలు చేస్తుందని ఎబివిపి జాతీయ కార్యదర్శి శ్రవణ్ బి.రాజు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఎబివిపి రాష్ట్ర 43వ మహాసభలలో భాగంగా రెండో రోజు మంగళవారం రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి అణిచివేత పాలన సాగిస్తున్నారని..రేవంత్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉద్యమానికి సిద్దం కావాలని ఎబివిపి కార్యకర్తకలు పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల స్మృతిని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎబివిపి 55 లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నారని విద్యార్థుల కోసం ఆత్మత్యాగం చేసిన పూర్వ కార్యకర్తలను ఆదర్శంగా తీసుకొని సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను ఎబివిపి గుండెల్లో పెట్టు కుంటుందన్నారు. జమ్మూకశ్మీర్‌లో జాతీయ జెండాను ఎగరవేయడానికి కాంగ్రెస్ భయపడడంతో ఎబివిపి నాయకులు మాత్రం అక్కడ జెండాను ఎగరవేసి సత్తాను చాటారని వివరించారు.

370 రద్దు, రామ మందిర నిర్మాణం ఎబివిపి కార్యకర్తలు సాధించిన విజయమన్నారు. ఎబివిపి విద్యార్థుల, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి సిద్దం కావాలన్నారు. వీరసావర్కర్ అడుగుజాడల్లో నడుచుకుం దామన్నారు. ఎబివిపి రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి తదితరుల మాట్లాడారు. కార్య క్రమంలో ఎబివిపి రాష్ట్ర నాయకులు రాంబాబు, ఝాన్సీ, వివేక్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 2024 అంతర్జాతీయ ఒలింపియాడ్‌లో నారాయణ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ




**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** 2024 సంవత్సరాలో నారాయణ స్కూల్స్ విద్యార్థులు జాతీయ మరియు అంతర్జాతీయ ఒలింపియాడ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. స్కూల్స్ ఖ్యాతిని ఖండాంతరాలు దాటించారు. ముఖ్యంగా అస్ట్రానమీ, సైన్స్, మ్యాథమేటిక్స్ వంటి అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో నారాయణ స్కూల్ విద్యార్థులు తిరుగులేని ప్రతిభతో సంచనాలు ఆవిష్కరిస్తున్నారు. విద్యార్థుల కలలను సాకారం చేసే క్రమంలో నారాయణ నైపుణ్యం మరియు అంకితభావం ఎంతగానో ప్రభావితం చేస్తోందనడంలో సందేహం లేదు. డిసెంబర్‌లో రొమేనియాలోని బుకారెస్టులో జరిగిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్ (జేఎస్‌వో)లో నారాయణ విజయప్రస్థానం అత్యున్నత శిఖరానికి చేరుకుంది. నారాయణ విద్యార్థులు శేతాంక్ అగర్వాల్ మరియు భవ్య గున్వాల్ అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు కైవసం చేసుకుని అబ్బుంపరిచారు. ఈ ప్రతిష్టాత్మక పోటీలో టీమ్ ఇండియా బృందం అద్భుత విజయంతో మొత్తం 6 బంగారు పతకాలను కైవసం చేసుకుంది. అంతేకాకుండా ప్రపంచ ఛాంపియన్ టైటిల్‌ను ఖాయం చేసుకుంది. ప్రతి సంవత్సరం 50,000 తెలివైన యువకులు భారతనప్రతినిధి బృందంలో స్థానం కోసం పోటీ పడుతుం డగా..వారిలో కేవలం ఆరుగురు మాత్రమే భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కైవసం చేసుకున్నారు. వారిలో ఇద్దరు నారాయణ విద్యార్థులు బంగారు పతకాలను కైవసం చేసుకోవడం విశేషం. అక్టోబర్ మాసంలో నేపాల్‌లోని ఖాట్మాండ్‌లో జరిగిన 3వ ఇంటర్నేషనల్ ఒలింపియాడ్‌లో ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోపిజిక్స్ ఒలింపియాడ్‌లో నారాయణ స్కూల్ విద్యార్థి ప్రాంజల్ దీక్షిత్ బంగారు పతకాన్ని సాధించాడు. భారత్ తరపున ముగ్గురు పాల్గొనగా ఇద్దరు బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఇది నారాయణ స్కూల్స్ అత్యుత్తమ శిక్షణ, అసాధారణ ప్రతిభకు తార్కాణంగా నిలుస్తుంది. ఆగస్టు నెలలో బ్రెజిల్‌లోని రియో డిజెనీరలో జరిగిన 17వ ఇంటర్నేషనల్ ఒలింపియాడ్‌లో అన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐవోఏఏ) సీనియర్ విభాగంలో నారాయణ విద్యార్థులు బనిబ్రత మజీ, సానిధ్యా సరాఫ్ రజత పతకాలు సాధించారు. భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన ఐదుగురు విద్యార్థుల్లో ఇద్దరు నారాయణ విద్యాసంస్థలకు చెందినవారే కావటం గమనార్హం. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ మ్యాథమేటికల్ ఒలింపియాడ్ (ఐఎన్ఎంవో)లో 144 మంది నారాయణ విద్యార్థులు అర్హత సాధించారు. 1101 మందికిగానూ జాతీయ క్వాలిఫైయర్‌లో 13 శాతం మంది నారాయణ విద్యార్థులే ఉన్నారు. గుజరాత్, హైదరాబాద్, రాజస్థాన్, తమిళనాడులోని విద్యార్థులు అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నారు. నారాయణ విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ స్కూల్స్ సాధిస్తున్న అప్రతిహత విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుతమైన విజయాలు మా విద్యార్థుల అంకిత భావానికి, మా అధ్యాపకుల అనితరసాధ్యమైన ప్రతిభకు నిదర్శనమన్నారు. నారాయణలో ప్రతి విద్యార్థి ప్రతిభా

## బిఆర్ఎస్ పాలనలో 6,121 మంది రైతులు ఆత్మహత్య

### అప్పలకుప్పగా మార్చినా రుణమాఫీ చేశాం: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** పదేళ్ల పాలనలో ఓటు బ్యాంకు రాజకీయాలతో రైతులను మోసగించిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు దొంగ ప్రేమను ఒలకబోస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు పేరిట బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను రైతు భరోసాకి పథకం కోసం సరిదిద్ది రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తుంటే బాధ్యత కలిగిన ప్రధాన ప్రతిపక్షంగా అభినం దించాల్సింది పోయి అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టడం ఎంతవరకు సమంజసమని మంగళవారం నాడు ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పదేళ్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి సేకరించిన భూములకు, సాగులో లేని రాళ్ల గుట్టలకు రైతు బంధులకు పేరిట దోచి పెట్టిన ఘనత మీకే దక్కిందంటూ ఎద్దేవా చేశారు. 2018-19 నుంచి 2022-23 వరకు రూ.25,672 కోట్ల నిధులను సాగులో లేని భూములకు చెల్లించారు. ఒక్కసారి వెనక్కి తిరిగి, మీ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో చూసుకోవాలని శ్రీధర్‌బాబు హితవు పలికారు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదని వివరించారు.

వ్యవసాయం గిట్టుబాటు కాక ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాల ఉసురు తగిలే, మీరు అధికారం కోల్పోయారని గుర్తుంచు కోవాలన్నారు. 2014-2022 వరకు తెలంగాణాలో 6,121 మంది అన్నదాతలు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడిన విషయాన్ని మర్చి పోతే ఎలా ఆయన ప్రశ్నించారు. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం ఈ బలవన్మరణాల అంకెలను 2022లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడిం చింది.

ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతుగా నిలిచి మీరు చేసిన పాపాలను కడుక్కోవాలని శ్రీధర్ బాబు సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మీరు అప్పుల కుప్పగా మార్చి దిగిపోయినా రైతులకు ఇచ్చిన మాట మేరకు ఏక కాలంలో రూ. 21 వేల కోట్లు మాఫీ చేశామని గుర్తు చేశారు. మీడియాలో కనిపించడం మానుకుని ప్రజల మధ్యకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కార మయ్యేందుకు ప్రయత్నించాలని శ్రీధర్ బాబు హితవు పలికారు.



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# సభ స్థలానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే దాట్ల



**ముమ్మిడివరం , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

ముమ్మిడివరం నియోజకవర్గం లోని తాళ్ళరేవు మండలం కోరంగి గ్రామంలో ఈనెల 28వ తేదీన మత్స్యకారులకు ఓఎన్జిసి సంస్థల నుండి రావలసిన నష్టపరిహారం 149 కోట్లు ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు నిర్విరామ కృషితో పంపిణీ చేసినందుకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం కోరంగిలో క్రైట్ కాలేజీ ప్రాంగణం దగ్గరలో అందుకోసం అవసరమైన స్థల సేకరణ సేకరించారు. సందర్భంగా మత్స్యకారులకు ఓఎన్జిసి సంస్థలు రావలసిన న 149 కోట్ల రూపాయలు సుమారు 28 వేల మంది మత్స్యకారుల అధికారులకు అందజేయనున్నారు. ఈ భారీ బహిరంగ సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి కి%శీ%జారపు అచ్చం నాయుడు, జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర మత్స్య, బిసి శాఖ మాత్యులు కొల్లు రవీందర్ లో హాజరవుతున్నారనీ ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు వెల్లడించారు. ఒక్కొక్క మత్స్యకార లబ్ధిదారుడు కీ 63,943 రూపాయలు లబ్ధి చేకూరనుంది. 23,458 లబ్ధిదారులు నష్టపరిహారం సాయం ఆనందం ఉంది .28 తారీఖున మత్స్యకారుల కు సంబంధించి ఓ ఎన్ జి సి పరిహారం అమౌంట్ వేయడం జరుగుతుంది .. దీనికి సంబంధించి తాళ్లరేవు మండలం కోరంగిలో ఏర్పాటు చేయనున్న సభ స్థలానికి ఏర్పిట్లు కు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.

# అరిగెల'ను వరించిన అవార్డు

## - వినియోగదారుల హక్కుల సాధనకు విశేష కృషి



**అంబాజీపేట , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

కోనసీమ వినియోగదారుల సంఘాల సమాఖ్య (కోకోఫెడ్) చైర్మన్ అరిగెల బలరామమూర్తిని అవార్డు వరించింది. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన బలరామమూర్తిని గుర్తించిన పౌరసరఫరాల శాఖ ఆయనను అవార్డుకు ఎంపిక చేసింది. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా అవార్డును బలరామమూర్తి అందుకున్నారు. ఆయనతోపాటు ఫెడరేషన్ కార్యదర్శి ఆదిత్య కిరణ్ కు అవార్డును అందజేశారు. అవార్డును అందుకున్న బలరామమూర్తికి టిడిపి,జనసేన, బిజెపి,వైసిపి, కాంగ్రెస్,బిఎస్పి,కమ్యూనిస్టు నాయకులతోపాటు వినియోగదారులు,కవులు, కళాకారులు, అభిమానులు, బంధువులు అభినందనలు తెలిపారు.

# సత్యదేవుని వ్రతమాచరించిన కలెక్టర్ ఎస్పీ దంపతులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ( అన్నవరం) , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. మంగళవారం అన్నవరం చేరుకున్న కలెక్టర్, ఎస్పీలకు దేవస్థానం ఛైర్మన్ ఐవి రోహిత్, ఇఓ వీర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో సిబ్బంది, వేద పండితులు వేద మంత్రాలతో ఆలయ సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు. కలెక్టర్, ఎస్పీలు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి వ్రతమాచరించి, ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలను ఇఓ అందజేసారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ డి.ఐ.జి ఆకస్మిక తనిఖీ

**ముమ్మిడివరం , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన డి.ఐ.జి శివరాం మంగళవారం సాయంత్రం ముమ్మిడివరం సబ్ రిజిస్ట్రారు కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసారు. మార్కెట్ విలువ పెంపుదలలో భాగంగా ముమ్మిడివరం ఎస్. ఆర్.ఓ. కార్యాలయంకు విచ్చేసిన డి.ఐ.జి సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సబ్ రిజిస్ట్రారు లేకపోవటంతో సిబ్బందిపై మండిపడ్డారు. సబ్ రిజిస్ట్రారు సెలవు పెట్టారని కార్యాలయ సిబ్బంది అనడంతో ఆయన వెంటనే జిల్లా రిజిస్ట్రారు కు ఫోన్ చేసి వివరాలు అడిగారు. జనవరి 1వ తేదీ నుండి మార్కెట్ విలువ పెంపుదల ఉన్న కారణంగా ఈ నెల ఆఖరు వరకు సబ్ రిజిస్ట్రారులకు సెలవు ఇవ్వకూడదు అని ఆదేశాలు ఉన్నప్పటికి మీరు ఎలా సెలవు యిచ్చారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముమ్మిడివరం సబ్ రిజిస్ట్రార్ సెలవు పెట్టిన విషయం తనకు తెలియదని జిల్లా రిజిస్ట్రారు అనడంతో ముమ్మిడివరం సబ్ రిజిస్ట్రార్ నుండి లిఖితపూర్వక వివరణ కోరాలి అని ఆదేశించారు సరియైన వివరణ ఇయ్యని యెడల శాఖాపరంగా అతనిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు..

# రహదారుల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలి

## - అధికారులకు మంత్రి సుభాష్ ఆదేశాలు
## - కె.గంగవరం మండలంలో రూ. 1.17 కోట్లతో 24 అభివృద్ధి పనులు

'ప్రభాతవార్త' కథనానికి స్పందన



**కె గంగవరం , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

రామచంద్రపురం నియోజవర్గంలోని రోడ్ల నిర్మాణాలు వచ్చే సంక్రాంతిలోగా పూర్తి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అధికారులను ఆదేశించారు. 'కె.గంగవరం గుంతలమయం' ప్రభాతవార్త కథనానికి స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి అధికారులతో రోడ్ల నిర్మాణ పురోగతిపై మంగళవారం మంత్రి సుభాష్ సమీక్షించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శిథిలావస్థలో ఉన్న రోడ్లతో పాటు, కొత్త రోడ్లు నిర్మాణం వచ్చే సంక్రాంతి నాటికి పూర్తి అయ్యేలా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఇప్పటికే పురోగతిలో ఉన్న రోడ్లు, నూతన ప్రతిపాదనలు వెరసి కోట్లాది రూపాయలు హెచ్చించినట్టు తెలిపారు.ఆర్ అండ్ బి పరిధిలో రూ.7.86 కోట్లతో 87 కిలోమీటర్ల మేర 23 పనులు జరుగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఇవి కాకుండా రూ.3.5 కోట్లతో తిప్పరాజుపాలెం నుంచి కాజులూరు రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. అలాగే కాజులూరు మండలంలో 27 పనులకు సంబంధించి 9 పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. బీటీ రోడ్ల నిర్మాణం కోసం రూ.30.5 కోట్లతో 35.95 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సుభాష్ ను కోరారు . అలాగే పల్లె పండుగ కార్యక్రమంలో రూ. 3.34 కోట్లతో 5.92 కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, 0.53 కిలోమీటర్ల మేర డ్రైన్స్ నిర్మాణం కోసం పనులు చేపట్టామని, వీటిలో 9 పనులు పూర్తయినట్లు తెలిపారు. అలాగే రామచంద్రపురంలో రూ.3.9 కోట్లతో 7.6 కిలోమీటర్లు పనులు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. కె.గంగవరం మండలంలో రూ.1.17 కోట్లతో 24 పనులు 2.69 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని వివరించారు. ఇవి కాకుండా రామచంద్రపురం ,గంగవరం మండలంలో రూ. 7.2 కోట్లతో 67 పనులకు ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలోనే పనులన్నీ పూర్తవుతాయని మంత్రి సుభాష్ కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ సత్య శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ ఏఎస్ఎన్ బాబు,డిఈఈ సూర్యనారాయణ,జెఈ లు భవాని శంకర్, వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి డిఈ కామేశ్వరరావు, జెఈ లు ప్రసన్న, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి సొమ్ములు స్వాహా చేసిన యానిమేటర్ పై చర్యలు తీసుకోవాలి..కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**కిర్లంపూడి , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

బూరుగుపూడి మహిళా సమైక్యలో స్త్రీ నిధి సొమ్ములు స్వాహా చేసి పరారిలో ఉన్న బూరుపూడి గ్రామానికి చెందిన యానిమేటర్ కంచర్ల దుర్గ పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బూరుపూడి గ్రామానికి చెందిన పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు మంగళవారం కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో పలు డ్వాక్రా సంఘాల పేరు మీద యానిమేనేటర్ కంచర్ల దుర్గ తమకు తెలియకుండా, బ్యాంకు మేనేజర్ తో కుమ్మక్కై సుమారుగా 22 లక్షల రూపాయలు స్వాహా చేసిందని వాపోయారు.పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకువచ్చినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తో గత్యంతరం లేక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి స్త్రీ నిధి సొమ్ములు స్వాహా చేసిన



దుర్గను,ఆమెకు సహకరించిన బ్యాంక్ మేనేజర్ పైనా చర్యలు తీసుకోవడమే కాకుండా, సొమ్మును స్వాధీనం చేసుకుని మాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నామని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేయడం జరిగిందని మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమం లో పలు సంఘాల డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఉత్తమ పరిశోధకుడిగా దీప్తి ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ యర్రంశెట్టి



**ముమ్మిడివరం , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

కరేబియన్ సైన్స్, టెక్నాలజీస్ ఇన్ఫైడ్ జర్నల్ లో మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగధిపతి డాక్టర్ యర్రంశెట్టి విజయ్ సత్య ప్రసాద్ సమర్పించిన "బ్యూటిఫుల్ రిలేషన్షిప్ బిట్వీన్ నానో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్" పరిశోధన పత్రానికి ఉత్తమ పరిశోధన పత్రం అవార్డు లభించింది. అలాగే నానో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ రెండూ ఒక దానిపై ఇంకోటి ఆధారపడే విధానం, కంప్యూటర్స్ లో నానో పదార్థాలు ఉపయోగపడే వైనం లాంటి విషయాలను అందులో వివరించినందుకు గాను ఆయన "ఉత్తమ పరిశోధకుడు" అవార్డు కూడా అందుకున్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో తిరుచానూర్ శ్రీ పద్మావతి స్కూల్ ఆఫ్ ఫార్మసీ లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో ఆయన ఈ అవార్డులను అందుకున్నారు. కృత్రిమ మేధ, మల్టీడిసిప్లినరీ వ్యూహాలపై జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో ఆయన పరిశోధన పత్రాన్ని సమర్పించడం ద్వారా ఆయనకు ఈ ఘనత లభించింది. ఆంధ్ర, ఆదికవి యూనివర్సిటీలు, జేఎన్టీయూకే పూర్వపు వీసీ సుంకర రామకృష్ణారావుతో పాటుగా రాష్ట్రంలో పలు యూనివర్సిటీల రిజిస్ట్రార్లు, అధికారులు ఆయనకు ఈ అవార్డు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యర్రంశెట్టిని దీప్తి విద్యా సంస్థలు చైర్మన్ డి.వి.వి.సత్యనారాయణ, సాయిదీప్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జక్కంపూడి శివ ప్రసాద్, దీప్తి సహాయ ప్రిన్సిపాల్ మోకా రంగారావు, ఆయా కళాశాలల అధ్యాపకులు మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు.

# అంతర్జాతీయ కుంగ్ ఫూ లో ఇద్దరికి బంగారు పతకాలు



**ముమ్మిడివరం , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా షాదనగర్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయి టైగర్ కుంగ్ ఫూ పోటీల్లో ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థుల్లో ఇద్దరు బంగారు,నలుగురు వెండి పతకాలను కైవసం చేసుకున్నారని కోచ్ మట్టా శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. 9వ.తరగతి విద్యార్థి యావర్ అబ్బాన్(నగరం), 3వ.తరగతి విద్యార్థి బి.పార్థైన్ (బి.సావరం)బంగారు పతకాలు సాధించగా మామిడికుదురు గ్రామానికి చెందిన ఓదూరి మన్నో శ్రీవర్షిత,కంకిపాటి తనిష్క,భూపతి యాస్మిక బాల,లూటుకుర్రు గ్రామానికి చెందిన ఇంజేటి సూర్య శరత్ లు వెండి పతకాలు సాధించినట్టు కోచ్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో పాటు పలువురు గ్రామస్తులు అభినందించారు.

# వరి వెదజల్లే పద్ధతిలో సాగు లాభదాయకం



**శంఖవరం , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

వరి వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం లాభదాయకమని మండల వ్యవసాయ అధికారి పి గాంధీ రైతులకు సూచించారు.శంఖవరం, నెల్లిపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రబీ వరి సాగుకు తయారు చేస్తున్న దమ్ము పొలాన్ని రైతులతో పరిశీలించి రబీ వరి సాగుకు ఎం టి. యు 1121, ఎం.టీ.యు.1153, ఎం . టి.యు 1156 వంటి రకాల లక్షణాలు,యాజమాన్య పద్ధతులు గూర్చి,పంట భీమా పథకం గూర్చి రైతులకు వివరించారు. నెల్లిపూడిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా సాగుకు తయారు చేస్తున్న ఎ. టి. ఎం నమూనాను పరిశీలించి సూచనలు ఇచ్చారు.వ్యవసాయ విస్తరణ అధికార్లు శ్రీనివాస్, మౌళి ప్రసాద్,ఆత్మ ఎ టీ ఏం బాబూరావు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు,మహిళలు పాల్గొన్నారు.

# డొక్కతాడు పరిశ్రమ వద్ద అగ్నిప్రమాదం రూ.2 లక్షల ఆస్తి నష్టం



**ముమ్మిడివరం , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలం బి.దొడ్డవరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున 3గం.ల సమయంలో ఎగుమతికి సిద్ధంగా ఉన్న రూ.2 లక్షలు విలువైన డొక్కతాడు అగ్నికి ఆహుతి అయ్యింది.హైదరాబాద్ ఎగుమతి చేసేందుకు గోడౌన్ బయట ఉంచిన ఆరు టన్నుల డొక్కతాడు పూర్తిగా కాలి బూడిదయ్యిందని బాధితులు చింతపల్లి శ్రీనివాస్,బొలిశెట్టి ప్రసాద్ వాపోయారు.మంటలను ఆర్పేందుకు స్థానికులు ఎంత ప్రయత్నించినా ఫలితం దక్కలేదు.సమాచారం అందుకున్న రాజోలు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

# సారా విక్రతలపై బైండోవర్ కేసు నమోదు..ఎక్సైజ్ సీఐ అర్జునరావు

**పెద్దాపురం , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో అక్రమ మద్యం నాటుసారా విక్రయిస్తున్న పాత నేరస్థులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ అర్జున్ రావు తెలిపారు. డివిజన్ పరిధిలో మంగళవారం నిర్వహించిన దాడులలో జగ్గంపేట మండలం మామిడాడ గ్రామం లో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 800 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, కేసు నమోదు చేసా మన్నారు. కాట్రావులపల్లి గ్రామం లో అక్రమ మద్యం సీసాలు అమ్ముతున్న ఒక మహిళ వద్ద నుంచి 8 మద్యం సీసాలు స్వాధీన పరచుకుని ఆమె పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు. పెద్దాపు రం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో



పాత సారాయి ముద్దాయిలను పెద్దాపురం మండల మెజిస్ట్రేట్ ,తాహసిల్దార్ జి వెంకటలక్ష్మి ఎదుట హాజరు పరచగా భారతీయ న్యాయ శిక్షాస్మృతి సెక్షన్ 129 ప్రకా రం బైండోవర్ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.

# ఇరుముడితో దుర్గమ్మ సన్నిధికి భవానీలు

## దుర్గమ్మ శరణు ఘోషతో హొరెత్తిన ఆలయ ప్రాంగణం

**అంబాజీపేట , డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :**

కఠిన నియమాలతో కూడిన మండల దీక్షను పూర్తి చేసుకున్న భవానీ మాలాదారులు మంగళవారం ఉదయం ఇరుముడిని కట్టించుకుని విజయవాడ దుర్గమ్మ సన్నిధికి బయలుదేరారు. అంబాజీపేటకు చెందిన గురు భవాని మట్టపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పశువుల సంత ఆవరణలో ఉన్న శ్రీ విజయదుర్గ అమ్మవారిఆలయ ప్రాంగణంలో ఇరుముడి కార్యక్రమ ంను విజయవంతంగా ముగించారు. ఇరుముడిని శిరస్సుపై పెట్టుకొని



దుర్గమ్మ శరణు ఘోషతో ఆలయ ప్రాంగణంను హొరెత్తించారు. ఈ సమయంలో దుర్గమ్మ మాలాదారుల బంధువుల తో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. అనంతరం సాయం సమయంలో వివిధ వాహనాల ద్వారా విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# ఉదయించె లోకరక్షకుడు

నేడు 'క్రిస్మస్' పండుగ. ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగను ఆర్భాటాలతో సంబరాలను జరుపుకుంటున్నారు. క్రిస్మస్ పండుగ అంటే క్రైస్ట్+మాస్ అంటే క్రీస్తును ఆరాధించడమే అసలైన పండుగ. నేడు క్రీస్తుకు సంబంధం లేనివిధంగా ఈ పండుగ ఉత్సవాలు జరగడం బాధాకరం. యేసుక్రీస్తు జన్మించినప్పుడు తూర్పుదేశపు జ్ఞానులు బేత్లెహేంకు వచ్చి, యూదుల రాజుగా జన్మించినవాడు ఎక్కడ ఉన్నాడు? మేం ఆయనను పూజించేందుకు వచ్చామని హేరోదు చక్రవర్తి వద్దకు వెళ్లి అడిగారు (మత్తయి 2:2). వారు ఆకాశంలో నక్షత్రాన్ని చూసి, దేవుడిని ఆరాధించేందుకు వచ్చారు. కానీ ఊర్లోకి రాగానే తమ సొంత జ్ఞానాన్ని ఆధారం చేసుకుని, రాజువద్దకు వెళ్లారు. తద్వారా అక్కడ చంటిబిడ్డలు చనిపోవాల్సి వచ్చింది. మళ్లీ వారు నక్షత్రంవైపు చూసినప్పుడు యేసువద్దకు రాగల్గారు. ఆయనను చూసి, తమ కానుకలను విప్పి, ప్రభువుకు సమర్పించారు. బంగారు, సాంబ్రాణి, బోళము అర్పించారు. బంగారం ఆయన రాజరీకానికి, బోళము ఆయన పాలనకు, సాంబ్రాణి ఆయన త్యాగానికి చిహ్నాంగా ఉన్నాయి.

చనిపోయేందుకు జన్మించాడు యేసుక్రీస్తు ఈలోకానికి వచ్చింది ఆర్భాటాలతో మనం పండుగ చేసుకునేందుకు రాలేదు. అసలు ప్రభువు జన్మదినాన్ని చేసుకున్నట్లు బైబిల్‌లో మనకు కనిపించదు. తన మహిమను, దేవదూతల ఆరాధనను విడిచిపెట్టి, పాపంలో జీవిస్తున్న సర్వలోకమానవాళిని రక్షించేందుకు వచ్చాడు. ఆయన ఇంకా పసువుల పాకలోనే లేడు. ముప్పైమూడున్న సంవత్సరాలు జీవించి, సిలువలో మరణించాడు. తిరిగి మూడవరోజున పునరుత్థానమై లేచాడు. ఈ సత్యాన్ని తెలుసుకుని, ఆయనను విశ్వసించినవారు 'రక్షణ' అనే భాగ్యాన్ని ఉచితంగా పొందుకోగలరు.

అందరూ ఆరాధించారు లూకా సువార్త మొదటి, రెండవ అధ్యాయాలను గమనిస్తే... ఎలీసబెత్, మరియ, జెకర్యా, గొర్రెల కాపరులు, సుమయెను, అన్న అనే వీరంతా ప్రభువును ఆరాధించారు. ఎలీసబెత్ మరియ వద్దకు వచ్చి, 'నా ప్రభువు తల్లి నావద్దకు వచ్చింది' (1:43) అని అన్నది. అంటే ఆమెకు ప్రభువు విమోచకుడు. మరియ కూడా 'నా ఆత్మ నా రక్షకుడైన దేవునియందు ఆనందిం చెను' (లూకా 1:48) అని ఆయనను కీర్తించింది. జెకర్యా అనే యాజకుడు సర్వమానవాళి రక్షణ నిమిత్తం అని ప్రభువును స్తుతించాడు. గొర్రెల కాపరులు బాలయేసును చూసి, తమ గ్రామాలకు వెళ్లి, ప్రభువు సువార్తను ప్రకటిస్తూ, ఆయనను ఆరాధించారు. సుమయెను అనే ప్రవక్త, అన్న అనే ప్రవక్తిని వీరంతా ప్రభువును ఘనపరిచారు. తమ నోళ్లను తెరచి, మనసారా ఆయనను కొనియాడారు. ఎందుకంటే వీరంతా భవిష్యత్తులో ప్రభువు ఏమి చేయనై ఉన్నారో గ్రహించారు కాబట్టే, ఆయన ద్వారా తమకు రక్షణ భాగ్యం ఉందని తెలుసుకున్నారు. అందుకే ఆయనను పూజించారు. క్రిస్మస్ పండుగ అంటేనే ప్రభువును పూజించడమే.

శాంటాక్లాజ్ పాపులర్ ఈ సీజన్‌లో యేసుక్రీస్తు కంటే శాంటాక్లాజ్ ఆర్భాటాలే అధికంగా కనిపించడం విచారకరం. దేవుడు మనకోసం తన ప్రాణాలను త్యాగం చేస్తే, కేవలం పేదలకు కానుకల్ని ఇచ్చిన శాంటాక్లాజ్‌ను హైలైట్ చేస్తున్నాం. శాంటాక్లాజ్ తనకున్న ధనంలో పేదలకు ఇచ్చాడు. పేదల్ని ప్రేమించాడు. అంతే కానీ, ప్రభువును చూపించాల్సిన మనం శాంటాక్లాజ్‌నే అధికంగా చూపిస్తున్నాం. అల్లరితోకూడిన ఆటపాటలతో సంఘాలను అపహాస్యం చేస్తున్నాం. క్రిస్మస్ అంటే మనసులో దేవుడి ప్రేమను నింపుకుని, మనకోసం మరణించిన దేవుడిని కొనియాడుతూ, సంతోషించాలి. ఆ సంతోషం ఇతరులకు పంచాలి. వారూ ప్రభువును సేవించేలా మార్చాలి. ఇదే దేవుడు మనకు ఇచ్చిన గొప్ప భాగ్యం. కాబట్టి క్రిస్మస్ సందర్భంగా కాలంతోపాటు కొట్టుకొచ్చిన పద్ధతులు, సంప్రదాయాలను వదిలేసి, నిజదేవుడైన యేసుక్రీస్తును అర్థవంతంగా పండుగ జరుపుకుందాం.



- పి.వాణిపుష్ప

## తిరుప్పావై


### 10వ పాశురము



నోత్తుచ్చువర్క్కమ్ పుగుగిన
అమ్మనాయ్!
మాత్తముమ్ తారారో వాశల్
తిఱవాదార్,
నాత్త త్తుకాయుడి నారాయణన్,
నమ్మాల్
పోత్తప్పఱై తరుమ్ పుణ్ణియనాల్,
పడ్డారునాళ్,
కూత్తత్తిన్ వాయ్‌వ్వన్ద
కుమ్భకరణనుమ్.
తోత్తమునక్కే పెరున్దుయిల్ తాన్
తన్దానో,
ఆత్త అనన్థలుడై యాయ్ !
అరుంగలమే!
తేత్తమాయ్ వన్దు తిఱవేలో
రెమ్బావాయ్

ఇంకొక గోపిక ముందుగానే నోమునోచినది. సుఖానుభము పొందుచున్న. సుఖానుభవము పొందుచున్నది. తలుపులు తెరువకపోయినరో మాట్లాడ గాఢనిదురను నీకు కప్పంగా ఇకమైన నిదురమత్తును. వదులు, పైకము వీడు అని గోపికను మందలిస్తున్నారు. తులసీమాలల అలంకరణతో కిరీటముగల నారాయణుడు, పుణ్యస్వరూపుడు అయిన కృష్ణుణ్ణి మంగళా. శాసనములు పాడిన ఖిపరిఖి యను వాయిద్యమును మన కిచ్చును. మాకందరకు మణిరత్నంలాంటి దానిని పొగుడుతూ త్వరగా వచ్చి తలుపు తీయవమ్మా అని వేలు పలి గోపికలు లోపలి గోపికను కోరుతున్నారు. ఫలం: "అన్ని కష్టాలు తీరుటకొరకు"

## చలికాలంలో చర్మం పైలం!



**చలికాలంతోపాటే చర్మ సమస్యలూ మొదలవుతాయి. శీతలగాలులకు ఒంట్లో తేమ తగ్గిపోయి.. దురద, చర్మం పగిలిపోవడం లాంటి ఇబ్బందులు ఎదురవుతాయి. వేడివేడి నీళ్లతో స్నానం చేయడం కూడా..** సమస్యను పెంచుతుంది. ముఖ్యంగా శీతకాలంలో పొడి చర్మం.. ప్రతిఒక్కరినీ ఇబ్బంది పెడుతుంది. జీవనశైలిలో కొన్ని మార్పులవల్ల చలికాలంలో పొడి చర్మం సమస్యనుంచి బయటపడొచ్చు. చలికాలంలో చర్మ సంరక్షణకు అందరూ ఆశ్రయించేది.. జీవనశైలిలో కొన్ని మార్పులవల్ల చలికాలంలో పొడి చర్మం సమస్యనుంచి బయటపడొచ్చు. మాయిశ్చరైజర్లు, క్రీమ్స్‌నే! అయితే, వీటి రక్షణంతా బయటి నుంచే! అదికూడా తాత్కాలికంగానే! పొడిచర్మం సమస్య పూర్తిగా పరి ష్కారం కావాలంటే.. చర్మం లోపలి నుంచీ ఆరోగ్యంగా ఉండాలి. ఇందుకోసం ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు - చేర్పులూ చేసుకోవాలి.

- చర్మం రోజంతా తేమగా ఉండాలంటే.. శరీరానికి తగినంత నీరు అందించాలి. అందుకే, దాహమైనా.. కాకున్నా రోజుకు కనీసం 8 గ్లాసుల మంచినీళ్లు తాగాలి.
- చలికాలం తీసుకునే ఆహారంలో నెయ్యి, నువ్వుల నూనె ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఇవి చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి.
- స్నానానికి ముందు గోరువెచ్చని నూనెతో శరీరాన్ని మర్దనా చేసుకోవడం వల్ల చర్మానికి కావాల్సిన పోషణ అందుతుంది. రక్త ప్రసరణ పెరిగి.. చర్మం తేమగా ఉంటుంది. ఇందుకోసం బాదం, నువ్వులు, కొబ్బరి నూనెలు ఎంచుకోవడం మంచిది.
- రెగ్యులర్‌గా ఉపయోగించే సబ్బులను పక్కన పెట్టండి. ఇవి చర్మంలోని సహజ నూనెలను తొలగిస్తాయి. దాంతో చర్మం పొడిబారుతుంది. కలబంద, పసుపు, వేప లాంటి సహజ పదార్థాలున్న సబ్బులను వాడండి. ముఖ్యంగా సున్నిపిండితో స్నానం చేయడం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ◻

## అరటి దోశ



కావలసిన పదార్థాలు అరటికాయ: ఒకటి, బియ్యం: ఒక కప్పు, పచ్చికొబ్బరి తురుము: పావుకప్పు, ఉప్పు: తగినంత, జీలకర్ర: అర టీస్పూన్, ఎండుమిర్చి: నాలుగు, నూనె: కొద్దిగా.

తయారీ విధానం ముందుగా బియ్యం కడిగి నాలుగు గంటలపాటు నాన బెట్టాలి. అరటికాయను చెక్కుతీసి ముక్కలుగా కోసుకోవాలి. మిక్సీ గిన్నెలో బియ్యం, అరటికాయ ముక్కలు, కొబ్బరి తురుము, జీలకర్ర, ఉప్పు, ఎండుమిర్చి వేసి కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ రుబ్బుకోవాలి. స్టవ్‌మీద పెనం వేడయ్యాక పిండి మిశ్రమాన్ని పలుచని దోశల్లా వేసుకుని రెండు వైపులా నూనె వేస్తూ కాల్చుకుంటే కరకరలాడే ఫలహారం సిద్ధం. ◻

## తెలుసుకుందాం..



ఈ ప్రపంచంలో అత్యంత పర్‌ఫెక్ట్ ముఖం ఎవరిదో తెలుసా? బెల్లా హాడిడ్‌ది. 'గోల్డెన్ రేషియా ఆఫ్ బ్యూటీ పై సైంటిఫిక్ కొలమానం ప్రకారం.. ఈమె ముఖం 94.35 శాతం పర్‌ఫెక్ట్‌గా ఉందట. ◻

## వంటచేయడం ఆనందం, ఆరోగ్యం

**ఇంటిల్లిపాదికి పోషకాహారాన్ని అందించాలన్నా, ఇంటికొచ్చిన విందును ఆనందపరచాలన్నా మన దగ్గరున్న ఫార్ములా... అప్యాయంగా, రుచికరంగా వండిపెట్టడం, అందుకే థెరపెట్టడం.... ఎంత గొప్పవాళ్లకైనా అమ్మచేతివంట తరవాతే మరేదైనా అని. అయితే, వంటని ఆడవాళ్లంతా ఇష్టంగానే చేస్తున్నారా? ప్రతిరోజూ అలా వండటం వాళ్లకు ప్రశాంతతను ఇస్తుందా? ఒత్తిడిని కలిగిస్తుందా?**

అరవైనాలుగు కళల్లో పాకశాస్త్రం ఒకటి. సన్నగా, ఒకే కూరగాయల ఆకారంలో తరగడమైనా, గిన్నెలో నీళ్ల మరిగే శబ్దమైనా మంచి అనుభూతిని కలిగిస్తాయన్నది నిపుణుల మాట. అంతేకాదు, చాలామందికి ఫుడ్ ఒక ఎమోషన్ కూడా. ప్రత్యేక సందర్భాలలో, పండగలప్పుడూ మనదైన సంప్రదాయ చుచుల్ని చేయించుకుని మరీ తింటారు. కొన్ని వంటల సువాసనలను బట్టి అది ఎవరు చేశారో కూడా చెప్పేస్తుంటారు. అయితే, ఇవన్నీ వంట చేసేవారికి ప్రశంసలే ఎందుకంటే.. ఎవరికైనా తాము చేసిన వంటని తిని మెచ్చుకున్నప్పుడే ఆనందం.

**వంట... ధ్యానం :** ఏంటి వంటకి ఒత్తిడిని చూరు చేసే శక్తి ఉందని తెలుసా? పాత వంటకాన్నే మళ్లీ చేసినా, మీ శైలిలో పూర్తిగా పదార్థాలు మార్చేసి చేసినా అందులో ఏదోక కొత్తదనం ఉండేలా చూసుకోవాలి. ఈసారి షాపుకి వెళ్లినప్పుడు మీరు ఎప్పుడూ తినని కూరగాయలు రకరకాల ధాన్యాలు తీసుకుంటారు. వాటితో సృజనాత్మకంగా వంట చేయడానికి ప్రయత్నించండి. దానివల్ల మెదడులోని నరాలు ఉత్తేజితమై ఒత్తిడి తగ్గుతుంది. కుటుంబంతో కలిసి వండితే వాళ్లతో జ్ఞాపకాలను పదిలపరచుకోవచ్చు. అందరూ కలిసి వండుతుంటే సరదాగానూ ఉంటుంది. అయితే, ముందుగానే కావాల్సిన పదార్థాలన్నీ సరిగా వేస్తున్నామో లేదో చూసుకోవాలి. ఉదాహరణకు కేక్ చేయాలంటే పంచదార, మైదా ఎంత పరిమాణంలో తీసుకోవాలి? ఎన్ని కోడిగుడ్లు కావాలి? అలా అన్నీ పక్కా కొలతలతో వేయాలి. అంటే పూర్తి శ్రద్ధ పెట్టాలన్నమాట దానితో మనపై మనకు నియంత్రణ ఉంటుంది. పదార్థాలను సిద్ధం చేసుకోవడం, సరైన సమయంలో ఒకదాని తర్వాత మరొకటి వేడుకోవడం, కలియబెడుతుండడం వంటివన్నీ మనకు ధ్యానంతో సమానమైన ప్రయోజనాలను ఇస్తాయని పరిశోధనలు అంటున్నాయి. ప్రశాంతంగా, మైండుగా, సృజనాత్మకంగా ఉండగలమట. ఆత్మ విశ్వాసం పెరగడంతోపాటు నెగెటివ్ ఆలోచనలూ దూరమవుతాయట. అంతేకాదు వంటల్లో సృజనాత్మకత ప్రదర్శించేవాళ్లు రోజుఆరీ జీవితంలో ఆనేందంగా ఉంటున్నట్లు పాజిటివ్ సైకాలజీ జర్నల్ ప్రచురించింది. భవోద్వేగాలపరంగా ఆరోగ్యంగా ఉండాలన్నా కుకింగ్ ఉపయోగపడుతుంది. కుంగుబాటు, ఆందోళన డిజార్డర్, ఎడిహెచ్‌డి వంటివి ఉన్నవాళ్లకూ థెరపిస్టులు ప్రస్తుతం కుకింగ్ తరగతులను సూచిసునఉతన్నారంటేనే దాని ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు.



**మంచిదే కానీ..** మనసు పెట్టి చేస్తే వంట కూడా థెరపీనే కానీ మనదేశంలో వండిపెట్టడం పూర్తిగా ఆడవాళ్ల బాధ్యత, స్టాటిస్టా స్టడీ ప్రకారం... మనదేశంలో 80శాతానికిపైగా మహిళలకు ఇంటిపని, వంటపనితోనే సమయం గడిచిపోతోందట. తమకోసం అరగంట కూడా కేటాయించలేకపోతున్నారట. ఇక, గాలూప్ సర్వే ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఆడవాళ్లు రోజుకు రెండుసార్లు వస్తారు. మనదేశం విషయానికొస్తే మహిళలు దాదాపుగా రోజుకు మూడు సార్లు, ప్రతిరోజూ, జీవితాంతం... వండుంటారు. ఎంత శ్రమ చెప్పండి. గృహిణిగా ఉన్నా. ఉద్యోగం చేస్తున్నా... ఈ పని మాత్రం ఆడవాళ్లదే పిల్లల సంరక్షణ, ఇంటి పనులు, ఉద్యోగం.. వీటన్నింటితోపాటు వంట అంటే. అది భారమే కానీ, ఆనంద అనుభూతి కాదు. దీనికితోడు పాతకాలం నాటి వంట సామాన్లే ఉన్న ఇంట్లో అయితే ఆడవాళ్లు మరింత అలసిపోతారు. ఎప్పుడో ఒకసారి వండేవారికి ఆటవిడుపులా ఉంటుందేమో కానీ రోజూ పని చేసేవారిలో ఒత్తిడిని కలిగిస్తుంది.

**మరేం చేయాలి...** వంట చేయడం ఆడవాళ్ల పనిగానే చూడకూడదు. మగవాళ్లూ ఆ బాధ్యతల్ని పంచుకోవాలి. ఇప్పటికీ వంటరాణి మగవారైతే ఆన్‌లైన్ వీడియోలు, కుక్ బుక్స్‌ని చూసి నేర్చుకోవచ్చు. అలానే పిల్లలకూ కొన్ని పనులు చెప్పాలి. దీనివల్ల వాళ్లకు జీవననైపుణ్యాలతోపాటు బాధ్యతలూ తెలుస్తాయి. అమ్మలకూ కొంత సాయమందినట్లు ఉంటుంది. ప్రేమగా చేసిపెడతారు కదా ప్రశంసించండి.. 'థాంక్యూ' చిన్న మాటే కానీ వాళ్లలో ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. వందటానికి కావాల్సిన వస్తువులన్నీ సమకూర్చాలి. చిమ్నీ, ఫ్యాను వంటి కనీస సౌకర్యాలను కిచెన్‌లో అమర్చి వంటకు సహకరించాలి. కుటుంబంకోసం కష్టపడుతోన్న మహిళలకు చేసే చిరుసాయం ఇదేగా. ఆడవాళ్లు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుంది. తద్వారా సమాజమూ బాగుంటుంది. ◻

## రంగ వల్లి



ఎ. మహాలక్ష్మి
టాటా నగర్
బెంగళూరు

17 చుక్కలు
17 వరుసలు



## పిల్లలతో 'ఊ' కొట్టించాల్సిందే!

పిల్లలకు కథలు చెప్పాల్సిందే... వారిని నిద్రపుచ్చడానికే కాదట. వారివి ఊహాలోకంలోకి తీసుకెళ్లి మనసలోతుల్లో దాగున్న సృజనాత్మక శక్తిని తట్టిలేపడానికే నంటారు నిపుణులు. ముఖ్యంగా మాట వినవి చిన్నారులకు దగ్గరవ్వాలన్నా ఇదే చక్కటి పరిష్కారమనీ సూచిస్తున్నారు. పిల్లలు టీవీలకూ, ఫోనులకూ అతుక్కుపోకూడదన్నా, చురుగ్గా ఉండాలన్నా... వారికోసం కొంత సమయాన్ని కేటాయించండి. అప్పుడు వారికిష్టమైన పాత్రలతో, ఆసక్తికరమైన విషయాలను కూర్చి చక్కగా చెప్పండి. అయ్యో మీకసలు కథ చెప్పడమే రాదంటారా? ఏం పరవాలేదు. ముందు మీరు కొన్ని కథలు చదవండి వాటిని మీకు నచ్చినట్లు పేపరు మీద రాసుకోండి. ఆ తరవాతే కథా కాలక్షేపం మొదలు పెట్టండి. నెలసరి కొందరు చిన్న విషయానికే అలుగుతుంటారు. తమని తాము తక్కువ చేసుకుంటూ ఉంటారు. ఇలాంటివారిని తేలిక పరచడానికి కథలు బాగా పనికి వస్తాయి. చరిత్ర, ఇతిహాసాలు, పురాణాల్లోని పాత్రల నిజాయతీ, ధైర్యం వంటి లక్షణాలను గొప్పగా చెప్పండి. వారిని మీ చిన్నారితో పోలుస్తూ... ఖిరాముడు కూడా అచ్చం నీలానే చేసేవాడటఖిఖి అని చెబుతుంటే ఉత్సాహంగా వింటారు. తమని తాము మార్చుకోవడానికి ప్రయత్నిస్తారు.. పసివాళ్లకు బాల్యం నుంచే కథలు చెప్పడం వల్ల వారిలో వినగలిగే సామర్థ్యం కూడా పెరుగుతుందట. ఎదుటివారి మాటను పూర్తిగా వినకపోవడం వల్లే ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీన్ని అధిగమించొచ్చు. కొత్త పదాలను నేర్చుకోవడం, నలుగురిలోనూ మాట్లాడటం, సందేహాలను వ్యక్తపరచడం వంటివి అలవరుచుకుని చదువుల్లోనూ ముందుడగలరట.



## స్మార్ట్ వర్కర్‌గా మారిపోండి..



ఇప్పుడంతా స్మార్ట్ యుగం. హార్డ్‌వర్కర్ అన్న పేరుకన్నా స్మార్ట్ వర్కర్ అన్న పదానికే ఇప్పుడు క్రేజ్ ఉంది. తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తిని ఇవ్వడం అన్నది ఇటు పనిచేసేవారికీ హాయిగొలిపే అంశమే. మీరూ స్మార్ట్ వర్కర్‌గా మారిపోవాలను కుంటే ఇదిగోండి కొన్ని టిప్స్.

పనుల జాబితా: రోజును ప్రారంభించబోయే ముందే ఆ రోజు ఏం చేయాలి అన్నదాని మీద అవగాహన ఉండాలి. స్టాండప్ కాల్స్, రివ్యూ, క్లయింట్ మీటింగ్, ఇంటర్నల్ **డిస్కషన్స్..** ఇలాంటివన్నీ ఎప్పుడెప్పుడు ఉంటాయి అన్నది ఒకసారి అవలోకించుకుంటే, ఆ సమయానికి మిమ్మల్ని మీరు చక్కగా ప్రెజెంట్ చేసుకోగలుగుతారు. ఏ గ్యాప్ దగ్గర విశ్రాంతి తీసుకోవచ్చు. ఏ సమయం లో పనిచేసు కోవచ్చు అన్నదీ తెలుస్తుంది.

**ప్రాధాన్యతా క్రమంలో..:** పనిచేసేప్పుడు కూడా ఏ పని ఎక్కువ ప్రయారిటీ అన్నది చూసుకోవాలి. అంటే 20 శాతం టాస్క్‌లు 80 శాతం పనిని పూర్తిచేస్తాయి. ముందుగా ప్రాధాన్యం ఉన్న అలాంటి వాటిని గుర్తించి, పూర్తి చేసుకుంటే మిగతావి చేయడం సులభం అవుతుంది.

**నో చెప్పండి:** చెప్పిన ప్రతి పనికీ తలూపడం కాకుండా, ముందుగా మీ దగ్గర ఉన్న పనులకు పట్టే సమయాన్నీ వాటి ప్రాధాన్యాన్ని అంచనా వేసుకోండి. అవీ ఇవీ చేయడం కష్టం అనిపిస్తే తప్పకుండా నో చెప్పండి. లేకపోతే లేనిపోని గందరగోళానికి గురై సకాలంలో ఏ పనీపూర్తి చేయ లేరు.

ఇంటర్ వెల్ ఉండాలి: సుదీర్ఘ సమయం పనిచేస్తూ ఉండటం అంటే హార్డ్ వర్క్ చేయడమే. కానీ, క్రమం తప్పకుండా బ్రేక్‌లు తీసుకుంటూ పనులు పూర్తి చేస్తే అది ఒత్తిడిగా అనిపించదు. అధ్యయనాలు చెబుతున్న విషయం ఏమిటంటే ఇలాంటప్పుడు పనులు త్వరగా పూర్తవుతాయట కూడా.

**సత్వర స్పందన:** ఏదైనా ఇష్యూ మీ దగ్గరకి వచ్చినప్పుడు, ఒక మెయిల్‌కు రెస్పాండ్ అవ్వాల్సి వచ్చినప్పుడు వెనువెంటనే దానికి రిప్లై ఇవ్వండి. అవసరమైన వారి దృష్టికి ఆ సమస్యను తీసుకెళ్లండి. దీని తర్వాతే ఆ టాస్క్‌కు సంబంధించిన పని మొదలుపెట్టండి. వెంటనే స్పందించడం అన్నది స్మార్ట్ వర్కర్ లక్షణాల్లో ప్రధానమైనది. ◻

18 చుక్కలు
4 వరుసలు
4 సరి చుక్కలు



కాసర సింధు,
రంగారెడ్డిగూడెం
ప.గో.జిల్లా



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.e mail: cheli@vaartha.com

# 'సంక్రాంతికి వస్తున్నాం' స్పెషల్ సాంగ్ షూటింగ్

విక్టరీ వెంకటేష్ హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్ టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. బ్లాక్ బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. మొదటి రెండు పాటలకు చార్ట్‌బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ గోదారిగట్టు గ్లోబల్ టాప్ 20 వీడియోస్ లిస్టులో ప్రవేశించగా, సెకండ్ సింగిల్ మీను కూడా అన్ని మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. మేకర్స్ సంక్రాంతి స్పెషల్ సాంగ్ షూటింగ్ మేకర్స్ ప్రారంభించారు. భీమ్స్ సిసిరోలియో సంక్రాంతి ఫెస్టివల్ వైబ్‌ని హైలైట్ చేసే మరో అద్భుతమైన నంబర్‌ని కంపోజ్ చేశారు. ఆర్ఎఫ్‌సీలో వేసిన వైబ్రెంట్ సెట్‌లో హీరో వెంకటేష్, హీరోయిన్స్ మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్‌పై ఈ సాంగ్‌ని చిత్రీకరిస్తున్నారు. పోస్టర్‌లో వెంకటేష్ ఐశ్వర్య, మీనాక్షి, ఇతరులతో కలిసి డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఇక్కడ అందరూ సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. ఈ ఎనర్జిటిక్, కలర్‌ఫుల్ నంబర్ కు భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ సాంగ్ సినిమా మెయిన్ హైలైట్‌లలో ఒకటిగా ఉంటుంది. వెంకటేష్ ఎక్స్ పోలీస్ పాత్రలో, ఐశ్వర్య రాజేష్‌అతని భార్యగా, మీనాక్షిచౌదరి ఎక్స్ లవర్‌గా కనిపించనున్నారు. దిల్ రాజు సమర్పిస్తున్న ఈచిత్రాన్ని శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని సమీర్ రెడ్డి నిర్వహిస్తుండగా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్, తమ్మిరాజు ఎడిటర్. చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, జుగి గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు.



# 'డాకు మహారాజ్' నుంచి రెండవ గీతం

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకు పోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి మరో వైవిధ్యభరితమైన చిత్రం డాకు మహారాజ్‌తో అలరించడా నికి సిద్ధమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. బాలకృష్ణ మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపిస్తున్న డాకు మహారాజ్‌పై అంచనాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టైటిల్ టీజర్ విశేషంగా ఆకట్టుకున్నాయి. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి, ఇటీవల విడుదలైన మొదటి గీతం ది రేజ్ ఆఫ్ డాకుకి అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతం చిన్ని విడుదలైంది. బాలకృష్ణ, తమన్ కలయిక అంటే పాటలపై సంగీత ప్రియుల్లో అంచనాలు ఉండటం సహజం. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా డాకు మహారాజ్‌కి తమన్ అద్భుతమైన సంగీతం అందించారని మొదటి గీతంతోనే అర్థమైంది. ఇక ఇప్పుడు రెండోగీతంతో బాలకృష్ణతమన్ కలయిక ఎందుకంత ప్రత్యేకమైనదో మరోసారి స్పష్టమైంది. చిన్ని పాటకు తమన్ అందించిన సంగీతం హృద్యంగా ఉంది. మనసుకి హత్తుకునే ఆ సంగీతానికి తగ్గట్టుగా అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం పాటకు మరింత అందం తీసుకొచ్చింది. ఆయన కలం నుంచి జాలువారిన నువ్వు తే అంటే నీ ముందు తారా తీరాలే. నువ్వు నవ్వుతుంటే అమావాస్యయినా దీపావళిగా మారాలే. వంటి సున్నితమైన, సుమధురమైన పంక్తులు కట్టి పడేశాయి. తన మధుర గాత్రంతో గాయకుడు విశాల్ మిశ్రా పాటను మరో స్థాయికి తీసుకెళ్ళారు. లిరికల్ వీడియోని గమనిస్తే అద్భుతమైన విజువల్స్, విశ్వ రఘు ఆకట్టుకునే కొరియోగ్రఫీ చిన్నిపాటకు జీవం పోశాయి. బాలకృష్ణ, చిన్నారి మధ్య భావోద్వేగ, ఉల్లాసభరితమైన బంధాన్ని ఆవిష్కరించారు.






# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' ప్రీ రిలీజ్ ఈవెంట్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. అనన్య నాగళ్ల, రవితేజ మహాదాస్యం, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్లు చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ బాబీ కొల్లి, కళ్యాణ్ కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబి కొల్లి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. నేను ఈవెంట్‌కి రావడం కారణం రైటర్ మోహన్. నేను, మోహన్ కలిసి ఒక డైరెక్టర్ దగ్గర రైటర్స్‌గా పని చేసాం. ఈ సినిమాతో తను దూసుకుపోతాడనే నమ్మకం ఉంది. అనన్యకి చాలా సక్సెస్‌లు వస్తాయని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మోహన్‌ని నమ్మి ఈ సినిమా చేసిన



రమణా రెడ్డికి థాంక్యూ సో మచ్ అన్నారు. నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ, వంశి చాలా కాన్ఫిడెంట్‌గా తన నెంబర్ ఇచ్చారు. డబల్ హ్యాట్రిక్ కొడుతున్నామనే కాన్ఫిడెన్స్ అది. మీరంతా సినిమా బాగుంది అనిపిస్తే కూడా కాల్ చేసి చెప్పండి. కాల్స్‌తో ఆయన ఫోన్ పగిలిపోవాలి (నవ్వుతూ). ఈ సినిమా నేను చూశాను లాస్ట్ 40 మినిట్స్ సినిమా అదిరిపోతుంది. ఇందులో చాలా సస్పెన్స్ ఎలిమెంట్స్ ఉంటాయి. లాస్ట్ వరకు ఫుల్‌గా ఎంగేజ్ చేస్తుంది కంటెంట్ చూసి ఈ సినిమాని వంశీ తీసుకున్నారు. ఆయన జడ్జ్మెంట్ బాగా నమ్ముతాము. అన్ని సినిమాల లాగే ఈ సినిమా కూడా పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టి వంశీకి చాలా ఎక్కువ డబ్బులు తీసుకురావాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. రెండు రోజుల క్రితం ఈ సినిమా చూశాను. లాస్ట్ 40 మినిట్స్ సినిమా చించేసిందే. మామూలుగా లేదు. అసలు ఇందులో మర్డర్ ఎవరో గెస్ చేయలేకపోయాను. థ్రిల్‌ని చాలా కొత్తగా చెప్పారు. రైటర్ మోహన్ చాలా అద్భుతంగా తీశారు. అందరూ అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఈ సినిమా వంశీకి సెకండ్ హ్యాట్రిక్ అవుతుంది. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్ అన్నారు. ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ, మూడు నెలల క్రితం ఈ సినిమా చూశాను. డైరెక్టర్‌కి హిట్ నుంచి సూపర్ హిట్ చేద్దామని చెప్పాను. డైరెక్టర్ నిర్మాత చాలా కోపరేటివ్. చెప్పిన సజెషన్స్ అన్నిటికీ యాక్సెప్ట్ చేశారు. ప్రోడక్ట్ చాలా బాగా వచ్చింది. ప్రాజెక్ట్‌ని ముందుకు తీసుకువెళ్లే కొద్ది కొన్ని ఛాలెంజెస్ వచ్చాయి.

# 'ఇట్స్ ఓకే గురు' నుంచి లిరికల్ సాంగ్

చరణ్ సాయి, ఉషశ్రీ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న సినిమా ఇట్స్ ఓకే గురు. ఈ చిత్రాన్ని వందర్ బిల్ట్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై సురేష్ అనపురపు, బస్వ గోవర్ధన్ గౌడ్ నిర్మిస్తున్నారు. దర్శకుడు మణికంఠ ఎం రూపొందిస్తున్నారు. త్వరలో ఇట్స్ ఓకే గురు సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి హీరో సిద్ధార్థ్ పాడిన నా శ్వాసే నువ్వై లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. నా శ్వాసే నువ్వై పాటను సంగీత దర్శకుడు మోహిత్ రెహ్మానియక్ బ్యూటిఫుల్‌గా కంపోజ్ చేయగా.. రాహుల్ రెడిన్ఫినిటీ లిరిక్స్ రాశారు. హీరో సిద్ధార్థ్ ఆకట్టుకునేలా పాడారు.



ఈ పాట ఎలా ఉందో చూస్తే నా శ్వాసే నువ్వై పోయావే, నా ప్రాణం నీదంటూ, నా మనసే నీదై పోయిందే, నేనంటే నువ్వంటూ, రోజంతా హంగామా జరిగేలా, ప్రతి పూటా పండగలా పెరిగావే, నాలోని అణువణువు తెలిసేలా మైండంతా మైకెట్టి అరిచావే.. అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట. నటీనటులు: చరణ్ సాయి, ఉష శ్రీ,, సుధాకర్ కోమాకుల తదితరులు, టెక్నికల్ టీమ్: డీవోపీ, ఎడిటర్: సన్నీ.డి, మ్యూజిక్: మోహిత్ రెహ్మానియక్ బీజీఎం: ఎ.జె. ప్రియన్ డైలాగ్స్: కడలి సత్యనారాయణ, చైతన్య లిరిక్స్: లక్ష్మీ ప్రియాంక, రాహుల్ రెడిన్ఫినిటీ, ప్రణవ్ చాగంటి, బ్యానర్: వందర్ బిల్ట్ ఎంటర్ టైన్ మెంట్స్ పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), నిర్మాతలు: సురేష్ అనపురపు, బస్వ గోవర్ధన్ గౌడ్, దర్శకత్వం: మణికంఠ.ఎం

# ఈ నెల 27న 'బ్లడ్' విడుదల

హారర్, సస్పెన్స్, కామెడీ కథా చిత్రాలకు ప్రేక్షకులు పట్టం కడుతున్నారు. ఆ కోవలో విభిన్నంగా తెరక్కెక్కించిన చిత్రం బ్లడ్. గతంలో డేంజర్ లవ్ స్టోరీతో పాటు పలు చిత్రాలను నిర్మించిన అవధూత గోపాల్ దర్శక, నిర్మాతగా తీసిన చిత్రమిది. శ్రీ లక్ష్మీ కనకవర్షిణి క్రియేషన్స్ పతాకంపై గౌరవ్ హీరోగా, గోపాలరావు, నందినీ కపూర్, జబర్దస్త్ వినోదిని, రాకింగ్ రాకేష్, ప్రధాన పాత్రలలో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ప్రెస్ మీట్ మంగళవారం హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో జరిగింది. దీనికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, జబర్దస్త్ అప్పారావులతో పాటు నటుడు విజయభాస్కర్ చిత్రంప్రోమోలను ఒక్కొక్కరు ఒక్కోటి ఆవిష్కరించగా, జబర్దస్త్ వినోదిని, జబర్దస్త్ చిట్టిబాబు, నటులు కొల్హాపూర్ రామచంద్ర గౌడ్, ఆనందభారతి, కొల్హాపూర్ రామకృష్ణ ఐటమ్ సాంగ్‌ను ఆవిష్కరించారు. అతిథి రేలంగి నరసింహారావు మాట్లాడుతూ, అవదూత గోపాల్‌కు సినిమా అంటే ప్రాణం. అందుకే ఆయన మంచి స్క్రిప్ట్ కుదిరినప్పుడల్లా సినిమాలు తీస్తూనే ఉన్నారు. ప్రోమోస్‌తో పాటు ఐటమ్ సాంగ్ కూడా సినిమాను బాగా తీశారనేందుకు ఒక సూచికగా నిలిచాయి అని అన్నారు. మరో అతిథి జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ, అవధూత గోపాల్ తన అభిరుచిని చాటుకుంటూనే ఎందరికో అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. దర్శక, నిర్మాత, అవధూత గోపాల్ మాట్లాడుతూ, ట్రెండ్‌కు అనుగుణంగా తీసిన చిత్రమిది. ఈ నెల 27న చిత్రాన్ని విడుదల చేయబోతున్నాం. ఓ యువతి హత్యకు గురైన నేపథ్యంలో దయ్యంగా మారి, తనకు అన్యాయం చేసిన వారిపై ఏ విధంగా పగ తీర్చుకుందన్న అంశాన్ని ఇందులో చాలా ఆసక్తికరంగా చూపించాం. ఊహించలేని ట్విస్టులు, సస్పెన్స్‌తో చిత్రం ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఇందులో నేను ద్విపాత్రాభినయం చేశాను/ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో చిత్రాన్ని శుక్రవారం విడుదల చేయబోతున్నాం అని చెప్పారు. హీరో గౌరవ్ మాట్లాడుతూ, మా నాన్న ఎంకరేజ్ మెంట్‌తో నేను ఈరంగంలోకి వచ్చాను. ఓ వైపు బిజినెస్‌మెన్‌గా ఉంటూనే, మరో వైపు సినిమాలలో నటిస్తున్నాను. ఇందులోనూ ఓ చక్కటి పాత్రలో నటించాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర నటీనటులు కూడా చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



# కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న మూవీ 'డ్రింకర్ సాయి'

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. జరిగిన ఇంటర్వ్యూలో డ్రింకర్ సాయి సినిమా హైలైట్స్ హీరో ధర్మ తెలిపారు. మాది గుంటూరులోని హనుమాన్‌జంక్షన్. చిన్నప్పటి నుంచి యాక్టింగ్, డ్యాన్స్ అంటే ఆసక్తి ఉండేది. చిరంజీవి పాటలకు డ్యాన్స్‌లు చేసేవాడిని. స్కూల్‌లో ఉన్నప్పుడు నాటకాల్లో నటించాను. అలా క్రమంగా సినిమాల మీద ఇష్టం పెరిగింది. మా తాత ఎగ్జిబిటర్. హనుమాన్ జంక్షన్‌లో థియేటర్ ఉండేది. మా నాన్న కాకాణి బాబు సుహాసిని, శోభన్ బాబు జంటగా పుణ్యదంపతులు సినిమాకు వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా చేశారు. నాకు తెలిసిన అంకుల్ ఒకరు మీ నాన్న ప్రొడ్యూసర్ కదా నీతోనే సినిమా చేయమను అన్నారు. కానీ నాన్నకు నేను ఇండస్ట్రీలోకి వెళ్లడం ఇష్టం లేదు. మాకు కొన్ని థియేటర్స్ ఉన్నాయి. కొన్ని రోజులు ఆ థియేటర్స్‌లో వర్క్ చేశా. రోజూ సినిమాలు చూస్తుండేవాడిని. నన్ను నేను తెరపై ఎప్పుడు చూసుకుందామా అని అనిపించేది. ఇంజినీరింగ్ చదివాక నేను సొంతంగా బిజినెస్ స్టార్ట్ చేశా. లాభాలు చూశాను. ఆ తర్వాత సత్యానంద్ ఇనిస్టిట్యూట్‌లో చేరి యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్నాను. నా అభిమాన నటుడు ప్రభాస్. ఆయన నటన చూస్తే ఎంతో నాచురల్‌గా ఉంటుంది. డ్యాన్సుల్లో చిరంజీవి గ్రేస్ మరే హీరోకు రాదనేది నా అభిప్రాయం. నేను సింధూరం అనే సినిమాలో నటించాను. నేను ఒప్పుకున్న ఫస్ట్ మూవీ డ్రింకర్ సాయినే. అయితే ఫస్ట్ రిలీజ్ అయ్యింది సింధూరం. ఇది నా రెండో మూవీ అయ్యింది. ఈ కథ విన్నప్పుడు ఎగ్జైట్ అయ్యాను. వాస్తవంగా ఒక వ్యక్తి జీవితంలో జరిగిన కథ ఇది. నేను వెళ్లి ఆ వ్యక్తిని కలిశాను. అతని లైఫ్‌లో జరిగిన విషయాలన్నీ తెలుసుకున్నాను. అయితే మా మూవీలో వాస్తవ ఘటనలకు కొంత ఫిక్షన్ కలిపి రూపొందించాం. డ్రింకర్ సాయి సినిమా 2019లో ప్రీ ప్రొడక్షన్ స్టార్ట్ అయ్యింది. లాస్ట్ ఇయర్ షూటింగ్ చేశాం. మొదట అనుకున్న కథకు లాక్ డౌన్‌లో మరికొన్ని మార్పులు చేసి రూపొందించారు మా డైరెక్టర్ కిరణ్ గారు. ఆయన మారుతి దగ్గర రైటర్‌గా వర్క్ చేశారు. ఎంతో డెడికేషన్‌తో ఈ సినిమాను రూపొందించారు. షూటింగ్ కంఫర్ట్‌గా చేశాం.



యంగ్ హీరో ధర్మ

# 27న 'లీగల్లీ వీర్' రిలీజ్

హాట్ టాపిక్‌గా మారుతూ అరుదైన లీగల్ థ్రిల్లర్ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. వీర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, ఢిల్లీ గణేశన్, గిరిధర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మూవీ లీగల్లీ వీర్. రవి గోగుల దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. సిల్వర్ కాస్ట్ బ్యానర్ పై శాంతమ్మ మలికిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ఈ సినిమా ప్రీరిలీజ్ ఫంక్షన్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వీర్ రెడ్డి మాట్లాడుతూ, నాకు ఎటువంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేదు. కరోనా టైమ్‌లో పాడ్ కాస్ట్ చేయాలనే ఆలోచన వచ్చింది. ఆ సమయంలో సినిమా వాళ్ళతో పరిచయం ఏర్పడింది. ఓ మంచి సినిమా చేద్దాం అనుకుని, లీగల్ లాయర్‌ను కాబట్టి నాకు ఈ పాత్ర చేయడం సులభంగా అనిపించింది. ఇంత వరకు మన దగ్గర లీగల్ థ్రిల్లర్ సినిమాలు అంతగా రాలేదు అని అన్నారు. రియల్ కోర్టు డ్రామా ఎలా ఉంటుందో చూపించాలని అనుకున్నామని చెప్పారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. డిసెంబర్ 27 ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు.




ఇక దర్శకుడు రవి మాట్లాడుతూ, వీర్ నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నానని అనిపించింది. అరుదైన సబ్జెక్టు. మా సినిమాను మీడియాతో పాటు ప్రేక్షకులు ఆదరించాలి. అని కోరారు. డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ చౌదరి మాట్లాడుతూ, టీజర్‌కు మంచి బజ్ వచ్చింది. మేము ఈ సినిమాను 70 థియేటర్లలో విడుదల చేస్తున్నాం. డైరెక్టర్ రవి గోగుల మాట్లాడుతూ, అందరు చూడదగిన సినిమా. వీర్ రెడ్డి చాలా నాచురల్‌గా చేశారు. ప్రతి సీన్ మన కళ్ళ ముందే జరిగినట్టు ఉంటుంది. మన చుట్టూ జరిగే వాస్తవిక సంఘటనలా ఉంటుంది. ప్రొడ్యూసర్ శాంతమ్మ మలికిరెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో న్యాయ వ్యవస్థ ఎంతో కీలకం. లా సబ్జెక్టుపై అరుదైన సినిమా తీసుకు వస్తున్నాం. ఈ నెల 27న విడుదలయ్యే ఈ సినిమాను అందరు ఆదరించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. సాంకేతిక బృందం: బ్యానర్: సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ నిర్మాతలు: మల్కిరెడ్డి శాంతమ్మ సంభాషణలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రవి గోగుల సంగీతం: శంకర్‌తమిరి సినిమాటోగ్రాఫర్: జాక్సన్ జాన్సన్, అనూష్ గోరక్ ఎడిటర్: ఎస్.బి ఉద్ధవ్.

# జనవరి 3న 'ప్రేమచరిత్ర-కృష్ణ విజయం'

సూపర్ స్టార్ కృష్ణ అభిమానుల గుండెల్లో దర్శకనిర్మాత మధుసూదన్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు ప్రేమ చరిత్ర కృష్ణ విజయం రిలీజ్ డేట్ ప్రకటన ప్రెస్ మీట్ లోపాల్గొన్న అతిథులు. సూపర్ స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం ప్రేమ చరిత్ర - కృష్ణ విజయం. అంబుజా మూవీస్ - రామ్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై హెచ్.మధుసూదన్ దర్శకనిర్మాతగా రూపొందిన ఈ చిత్రంలో యశ్వంత్-సుహాసిని జంటగా నటించగా, నాగబాబు, ఆలీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం జనవరి 3, సంక్రాంతి కానుకగా విడుదలకానున్న సందర్భంగా పత్రికా సమావేశం నిర్వహించారు. సూపర్ స్టార్ కృష్ణ పర్సనల్ మేకప్ మేన్ మాధవరావు, ప్రముఖ నిర్మాతలు తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, రత్నమయ్య, ప్రముఖ సాహితీవేత్త గీత రచయిత బిక్కి కృష్ణ, సూపర్ స్టార్ కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాదర్ గోరి, ప్రముఖ చిత్రకారిణి శ్రీమతి వాసిరెడ్డి స్పందన, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ, దర్శకనిర్మాత హెచ్.మధుసూదన్, సహనిర్మాత ఎం. శంకర్ ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రేమచరిత్ర - కృష్ణ విజయం కృష్ణ నటించిన చివరి చిత్రంగా చరిత్రలో నిలిచిపోతుందని, కృష్ణను అభిమానించే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని చూడాలని అతిథులు ఆకాంక్షించారు. సూపర్ స్టార్ కృష్ణకు సంక్రాంతితో గల అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. దర్శకనిర్మాత మధుసూదన్ పేరు సైతం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అభినందించారు. దర్శకనిర్మాత మధుసూదన్ మాట్లాడుతూ, సూపర్ స్టార్ కృష్ణతో సినిమా రూపొందించడం తన అదృష్టంగా భావించానని, ఆయన నటించిన ఆఖరి చిత్రం విడుదల కాని చిత్రాల జాబితాలో ఉండకూడదనే పట్టుదలతో ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక హంగులన్నీ అద్దుకున్న ఈ చిత్రం కృష్ణ అభిమానులతోపాటు అందరినీ అమితంగా అలరిస్తుందని మధుసూదన్ ఆకాంక్షించారు. ఎం.ఎం. శ్రీలేఖ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్: శ్రీకాంత్, పి.ఆర్.ఓ: ధీరజ్‌అప్పాజీ, సహ నిర్మాతలు; బండ్రి నాగరాజ్ గుప్తా - బి.వెంకటేష్ శెట్టి - శ్రీపాద హన్ చాటే ఎం. శంకర్, కథ స్క్రీన్ ప్లే - మాటలు - నిర్మాణం - దర్శకత్వం: హెచ్.మధుసూదన్.



దేశవాళీ సీనియర్ మహిళల వన్డేలో.. హరియానాపై

# 5 వికెట్లతేడాతో బెంగాల్ విన్


విధ్వంసం సృష్టించిన షఫాలీ

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) దేశవాళీ సీనియర్ మహిళల వన్డే టోర్నీలో హరియాణాపై 5 వికెట్ల తేడాతో బెంగాల్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో పరుగుల వరద పారింది. తద్వారా లక్ష్య ఛేదనలో కొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. హరియాణా, బెంగాల్ జట్ల మధ్య జరిగిన పోరులో ఈ ఘనత చోటు చేసుకుంది. ఈ మహిళల వన్డే ఓర్నీలో క్వార్టర్ ఫైనల్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హరియాణా 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 389 పరుగులు చేసింది. హరియాణా బ్యాటర్లలో కెప్టెన్ షఫాలీ వర్మ (115 బంతుల్లో 197; 22 ఫోర్లు,11సిక్సు్లు) విధ్వంసం సృష్టించింది. షఫాలీకి సోనియా (61; 5ఫోర్లు, 3సిక్సు్లు), రీమా (58; 8 ఫోర్లు), త్రివేణి (46; 5 ఫోర్లు) అండగా నిలిచారు. తనుశ్రీ సర్కార్ ధనాధన్ సెంచరీ అనంతరం బెంగాల్ 49.1 ఓవర్లలో 5వికెట్లకు 390 పరుగులు చేసిఛేదనలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది. బెంగాల్ ఓపెనర్లు ధారా గుజ్జార్, సస్తి మొండల్ కేవలం9.1 ఓవర్లలోనే 100 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. గుజ్జార్ 49 బంతుల్లో 69, మొండల్ 29 బంతుల్లో 52 పరు గులు బాదారు. ఇక ఆల్ రౌండర్ తనుశ్రీ సర్కార్ ఆకా శమే హద్దుగా చెలరేగి.. 83 బంతుల్లోనే 113 రన్స్ రాబట్టింది. ప్రియాంక బాల 81 బంతుల్లో 88 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చింది.

నేషనల్ ఛాంపియన్‌షిప్ ఎయిర్ రైఫిల్‌లో

# హైదరాబాదీ షూటర్‌కు రజతం



**ఢిల్లీ:** 67వ నేషనల్ చాంపియన్‌షిప్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల విభాగంలో హైదరాబాదీ షూటర్ ధనుష్ శ్రీకాంత్ రజతంతో మెరిశాడు. భోపాల్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల ఫైనల్‌లో మహారాష్ట్రకు చెందిన శాహు తుషార్ మనె స్వర్ణం సాధించాడు. కొద్దిపాటి తేడాతో ధనుష్ రెండో స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో తుషార్ 10.1 పాయింట్లు సాధించగా, ధనుశ్ 9.8తో రజత పతకాన్ని దక్కించుకున్నాడు. కాగా ధనుష్ 16 ఏళ్ల వయసులో అంటే 2019 ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో సాధారణ షూటర్ల ఈవెంట్‌లో పోటీపడి స్వర్ణంసాధించాడు. దీంతోఈ క్రీడల్లో పతకం గెలిచిన తొలి బధిర క్రీడాకారునిగా ధనుష్ చరిత్ర సృష్టించాడు. అదే ఏడాది ఆసియా ఆసియా చాంపియన్‌షిప్‌లో జూనియర్ వ్యక్తిగత, పురుషుల టీమ్, మిక్స్‌డ్ ఈవెంట్లలో మూడు బంగారు పతకాలు నెగ్గాడు. అప్పటి నుంచి కెరీర్‌లో వెనుదిరిగి చూడని ధనుష్ అటు బధిర, ఇటు సాధారణ షూటర్లతో పోటీపడుతూ సంచలన ప్రదర్శనతో దుమ్ము రేపుతున్నాడు. అలాగే గత ఏడాది జర్మనీలో జరిగిన జూనియర్ షూటింగ్ వరల్డ్ కప్‌లో పసిడి పతకం కొల్లగొట్టిన ఈ షూటర్ తదుపరి, కొరియాలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిపలోనూ మరో స్వర్ణాన్ని నెగ్గి తన గన్ పవరేంటో చూపాడు.



# సెమీస్‌కు దూసుకెళ్లిన దబంగ్ ఢిల్లీ

## గుజరాత్ జెయింట్స్‌పై 41-35తో గెలుపు

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీలీగ్ (పీ కేఎల్)-2024, పదకొండో సీజన్లో మాజీ చాంపియన్ దబంగ్ ఢిల్లీ జట్టు ఎదురులేని విజయాలతో సెమీ ఫైనల్స్‌కు దూసుకు వెళ్లింది. పూణెలో జరిగిన లీగ్ మ్యాచ్లో ఢిల్లీ 41-35తో గుజరాత్ జెయింట్టైటాన్స్‌పై గెలుపొంది సెమీస్‌కు అర్హత సాధించింది. కాగా వరుసగా గత 15 మ్యాచ్‌లుగా దబంగ్ ఢిల్లీ ఒక్కటీ ఓడిపోలేదు. వీటిలో పదమూడింట గెలుపొందగా, రెండు మ్యాచ్‌లు టై అయ్యాయి. తద్వారా టాప్-2లో నిలిచి ఢిల్లీ నేరుగా సెమీస్ బెర్తు ఖరారు చేసుకుంది. ఇక గుజరాత్‌తో జరిగిన పోరులో ఢిల్లీ కెప్టెన్, రెయిడర్ అశు మలిక్ 17 సార్లు కూతకెళ్లి 14 పాయింట్లు తెచ్చిపెట్టాడు అతడి సహచరుల్లో ఆల్ రౌండర్ ఆశిష్ 7, రెయిడర్ నవీన్ 6, డిఫెండర్ ఆశిష్ 4 పాయింట్లు సాధించారు. మరోవైపు గుజరాత్ తరఫున ఆల్ రౌండర్ జితేందర్ యాదవ్ (7) ఆకట్టుకోగా, కెప్టెన్ గుమన్ సింగ్ (5), హిమాన్షు (5) రాణించారు. ఇదివరకే టాప్‌లో నిలిచిన హరియాణా స్టీలర్స్‌తో పాటు, ఇప్పుడు రెండో స్థానంలో నిలిచిన ఢిల్లీ నేరుగా సెమీసుకు అర్హత సంపాదించాయి. తర్వాత 3, 4, 5, 6వ స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ ఆడి ఇందులోంచి రెండు జట్లు నాకౌట్కు చేరుకుంటాయి. మరో మ్యాచ్‌లో మ్యాచ్‌లో పుణేరి పల్టన్ 42-32తో తమిళ్ తలైవాస్‌పై గెలిచింది. పుణేరి రెయిడర్లు ఆర్యవర్ధన్ నవలే (10), అజిత్ (7) అదరగొట్టారు. డిఫెండర్లలో గౌరవ్ ఖత్రి(5), అమన్ (4) రాణించారు. తలైవాస్ తరఫున ఆల్ రౌండర్ హిమాన్షు (8), రెయిడర్ సచిన్ (7) పోరాడారు. కెప్టెన్, డిఫెండర్ నితేశ్ కుమార్ 5, అమిర్ హుస్సేన్ 4 పాయింట్లు చేశారు.

అండర్ 19 మహిళల టి20 వరల్డ్ కప్‌కు..

# భారత్ జట్టు ఖరారు



**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025 టోర్నీకి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తమ జట్టును ప్రకటించింది. ఇందుకు సంబంధించి పదిహేను మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మంగళవారం వెల్లడించింది. మలేషియా వేదికగా జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఈ మెగా ఈవెంట్ జరుగనుంది. ఈ టోర్నమెంట్లో భారత జట్టుకు నిక్కీప్రసాద్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, సనికా చాల్కే వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనుంది. ఇక వికెట్ కీపర్ల కోటాలో జి. కమలిని, భవికా అహిరే చోటు దక్కించుకున్నారు. నిక్కీ సారథ్యంలోని భారత జట్టులో ముగ్గురు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలకు స్థానం లభించింది. వీరిలో గొంగడి త్రిష, కేసరి ధృతి, ఎండీ షబ్నమ్ ఉన్నారు. మరోవైపు స్టాండ్ బై ప్లేయర్లుగా ఎస్ నంధాన, జె ఐరా, టి అనధి ఎంపికయ్యారు. కాగా మలేషియాలో జరిగే అండర్19 మహిళల ప్రపంచ కప్ టోర్నీలో మొత్తం పదహారు జట్లు పాల్గొంటాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ఎలో భారత్‌తో పాటు,మలేషియా, శ్రీలంక, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. ఈ టోర్నమెంట్లో భారత్ తమ తొలి మ్యాచలో జనవరి 19 వ తేదీన వెస్టిండీస్‌తో తలపడుతుంది. అనంతరం జనవరి 21న మలేషియా, 23న శ్రీలంకతో భారత్ మహిళా జట్టు మ్యాచ్‌లు ఆడుతుంది. ఇక నాలుగు గ్రూపులలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్ సిక్స్ స్టేజ్‌లో అడుగు పెడతాయి. ఈ దశలో రెండు గ్రూపులలో టాప్2లో నిలిచిన జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. కాగా 2023లో తొలిసారి మహిళల అండర్ 19 టీ20 ప్రపంచ కప్ నిర్వహించగా, భారత జట్టు చాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈసారి కూడా అదే ఫలితం పునరావృతం చేయాలని డిఫెండింగ్ చాంపియన్ పట్టుదలగా ఉంది. ఇక అండర్ 19 మహిళల ప్రపంచ కప్ 2025కి ప్రకటించిన భారత జట్టులో నిక్కీప్రసాద్ (కెప్టెన్), సనికా చాల్కే (వైస్ కెప్టెన్), గొంగడి త్రిష, జి. కమలిని (వికెట్ కీపర్), భవికా ఆహిరే (వికెట్ కీపర్), ఈశ్వరి అవసారే, మిథిలా వినోద్, జోషిత వీజే, సోనమ్ యాదవ్, పరుణిక సిసోడియా, కేసరి ధృతి, ఆయుశి శుక్లా, ఆనందితాకిషోర్, ఎండీషబ్నమ్, ఎస్ వైష్ణవి, స్టాండ్ బై ప్లేయర్లుగా ఎస్ నంధాన, జె ఐరా, టి అనధి ఉన్నారు.






# టీమిండియాకు కఠిన పరీక్ష

## చివరి రెండు టెస్టులు గెలిచినా?

## డబ్ల్యూటిసి ఫైనల్స్ అర్హతపై ఉత్కంఠ

**ఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025 ఫైనల్స్‌లో అర్హత సాధించే విషయమై టీమ్ ఇండియా పరిస్థితి ఉత్కంఠ కలిగిస్తోంది. లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరగనున్న ఈ ఫైనల్ మ్యాచ్‌కు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ వచ్చే ఏడాది జూన్ 11 నుంచి 15 వరకు జరగనుంది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఈ మ్యాచ్‌లో తలపడనున్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది. అలాగే టీమ్ ఇండియా మూడో స్థానంలో నిలిచింది. ఈ మూడు జట్లలో రెండు జట్లు ఈసారి ఫైనల్ ఆడడం దాదాపు ఖాయం. మరి ఆ రెండు జట్లు ఏంటా అనేవి ఈ నెలాఖరులోగా తేలనుంది. ప్రధానంగా భారత్ జట్టు ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుందా లేదా అనేది పెద్ద ప్రశ్న అయింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో రెండుసార్లు ఫైనల్ ఆడిన ఏకైక జట్టుగా టీమ్ ఇండియా నిలిచింది. 2021లో తొలిసారి ఫైనల్‌లోకి అడుగుపెట్టిన టీమ్ ఇండియా ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఓడిపోయింది. దీని తర్వాత, 2023లో, ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై తడబడటం ద్వారా భారత జట్టు టైటిల్ గెలుచుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఇప్పుడు మూడోసారి టీమ్ ఇండియా ఫైనల్లోకి అడుగుపెడుతుందా లేదా అనే దానేది చర్చనీయాంశమైంది. ఆస్ట్రేలియాతో జరిగే చివరి రెండు టెస్టు మ్యాచ్‌ల్లో భారత జట్టు గెలిస్తే ఫైనల్‌లోకి ప్రవేశించడం ఖాయం. శ్రీలంకపై ఆస్ట్రేలియా 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకున్నప్పటికీ, పాయింట్ల పట్టికలో టీమ్ ఇండియా రెండో స్థానాన్ని నిలబెట్టుకుంటుంది. అలాగే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికా జట్టు ఫైనల్స్‌లోకి ప్రవేశించాలంటే కేవలం 1 విజయం మాత్రమే అవసరం. పాకిస్థాన్‌తో జరిగే 2 మ్యాచ్‌ల సిరీస్‌లో విజయం సాధిస్తే దక్షిణాఫ్రికా ఫైనల్‌కు చేరుకోవడం ఖాయం. అంటే ఆస్ట్రేలియాతో టీమ్ ఇండియా 2 మ్యాచ్‌లు గెలిస్తే, దక్షిణాఫ్రికా 1 మ్యాచ్ గెలిస్తే, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్స్‌లో భారత్, దక్షిణాఫ్రికా తలపడతాయి. తద్వారా ఈసారి భారత జట్టుకు దక్షిణాఫ్రికా ప్రత్యర్థిగా అవతరించవచ్చు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న టీమిండియా, మెల్‌బోర్న్, సిడ్నీ వేదికగా జరగనున్న బోర్డర్‌గవాస్కర్ టెస్టు సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిచి రెండో స్థానానికి ఎగబాకాలని తహతహలాడుతోంది. దీంతో ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధిస్తుంది. ఈ నేపథ్యంలో మూడో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయో లేదో వేచి చూడాలి.

# 4 లక్షల కోట్ల డాలర్లకు చేరువగా ఆపిల్ టర్నోవర్


**వాషింగ్టన్, డిసెంబరు 24:** ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ సరికొత్త రికార్డును అందుకోనుంది. మార్కెట్ విలువ 4 లక్షల కోట్ల డాలర్లకు కంపెనీ చేరువలో ఉంది. ఐఫోన్లలో ఏఐ ఫీచర్లను జోడించడం ద్వారా కంపెనీ పనితీరుపై ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపి కంపెనీ షేర్లు రాణించాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ ఇటీవల కాలంలో భారీగా పెరిగింది. కృత్రిమ మేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు ఆపిల్ చేపడుతున్న పలు చర్యల వల్ల నవంబర్ ప్రారంభం నుంచి కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. గత నెల ప్రారంభం నుంచి షేర్లు సుమారు 16 శాతం వృద్ధి చెందడంతో కంపెనీ మార్కెట్ విలువ సుమారు 500 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. దీనితో ఏఐ రేసులో దూసుకెళ్తున్న ఎన్విడియా, మైక్రోసాఫ్ట్‌ను దాటి మరీ మార్కెట్ విలువ ప్రకారం ముందువరుసలో ఉంది. చివరి ట్రేడింగ్ సెషన్ ముగిసే సరికి ఆపిల్ మార్కెట్ విలువ 3.85 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ఈ స్థాయికి మొదటి అమెరికా సంస్థగా ఆపిల్ చేరుకుంది. ప్రోస్టేట్ క్యాట్ వచ్చే యేడాదిలో లిస్టింగ్ దాదాపు అన్ని సంస్థలూ కృత్రిమ మేధను వేగంగా అందిపుచ్చుకోవడంలో నిమగ్నమవుతున్న సమయంలో ఆపిల్ కాస్త వెనక్కి తగ్గింది. దీంతో కంపెనీ తీవ్ర విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. అదే సమయంలో మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్, మెటా కంపెనీలు ఏఐ వినియోగంలో దూసుకెళ్లాయి. ఈ క్రమంలోనే చిప్ తయారీ సంస్థ అయిన ఎన్విడియా భారీగా లాభపడింది. గత రెండేళ్ళలో ఆ కంపెనీ షేరు 800 శాతం పెరిగింది. అదే సమయంలో ఆపిల్ షేర్లు



రెండింతలయ్యాయి. ఈ యేడాదిలోనే ఆపిల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను తన డివైజుల్లో తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే కంపెనీ షేర్లు పెరగడంతో ఆపిల్ పిఇ రేషియో 33.5 మూడేళ్ల గరిష్టానికి చేరింది. ఇక ఎన్విడియా 31.7, మైక్రోసాఫ్ట్ 31.3పిఇరేషియోతో ట్రేడవుతున్నాయి.


# ఐపిఓకు టాటా కెమికల్స్!

**ముంబై, డిసెంబరు 24:** ఇంట్రాడేలో టాటా గ్రూప్‌కి చెందిన అనేక లిస్టెడ్ కంపెనీల షేర్లు మంచి ర్యాలీని నమోదు చేశాయి. అయితే ఒక్కసారిగా టాటా స్టాక్స్ రాకెట్ వేగంతో పుంజుకోవటంపై పెట్టుబడిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో టాటాలకు చెందిన కంపెనీకి సంబంధించిన కీలక పరిణామంపై పెట్టుబడిదారులు దూకుడు కొనుగోళ్లు చేపట్టినట్లు తెలుస్తోంది. నేడు ఇంట్రాడేలో టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ షేర్లు 12 శాతం పెరిగి ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.7305కి చేరుకున్నాయి. ఇదే క్రమంలో టాటా మోటార్స్, టాటా కెమికల్స్ ఒక శాతానికిపైగా పెరిగాయి. అయితే టాటాగ్రూప్ కంపెనీ అయిన్ టాటా కేపిటల్ రానున్న సంవత్సరంలో ఐపీవోను తీసుకురావచ్చనే వార్తలు టాటా స్టాక్స్ పెరుగుదలకు ఆజ్యం పోశాయి. టాటాకేపిటల్ 2025లో తన రూ.15,000 కోట్ల మెగా ఐపీవోను మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు కసరత్తులు ప్రారంభించిందని అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తెలుస్తోంది. చాలాకాలం తర్వాత టాటా గ్రూప్ నుంచి మరో ఐపీవో మార్కెట్లోకి వస్తున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు బెట్టింగ్ వేసేందుకు ఆసక్తిగా ఎదురుచుస్తున్నారు. మనీ కంట్రోల్ నివేదికలోని సమాచారం ప్రకారం కొత్త ఏడాదిలో టాటా గ్రూప్ తన ఫైనాన్షియల్ బిజినెస్ టాటా కేపిటల్‌ను దేశీయ స్టాక్‌మార్కెట్లలో జాబితాకు సన్నాహాలు మెదలయ్యాయని వెల్లడైంది. అయితే ఈ ఐపీవోలో ఫ్రెష్ ఇష్యూతో పాటు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉండనుందని తెలుస్తోంది. ఐపీవో ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు సలహాదారులుగా సిరిల్ అమర్ చంద్ మంగళదాస్, కోటక్ మహీంద్రా కేపిటల్ నియమితులయ్యారు. త్వరలోనే ఈప్రక్రియ కోసం మరిన్ని మర్చంట్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకులను ఎంపిక చేయనున్నట్లుతెలుస్తోంది. ప్రస్తుతం టాటా కేపిటల్‌లో టాటాసన్స్‌కు 92.83శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. మిగిలిన వాటాను మిగిలిన టాటా గ్రూప్ కంపెనీలో, ట్రస్టులు హోల్డ్‌చేస్తున్నాయి. గతంలో రిజర్వుబ్యాంక్ నిబంధన ప్రకారం ఎన్‌బీఎఫ్‌సీ అప్పర్ లేయర్ కింద మార్కెట్లో ప్రత్యేక కంపెనీగా జాబితా చేయాల్సి వస్తోంది.




# ఈ కంపెనీలోనే అతితక్కువ క్లెయిమ్‌ల తిరస్కరణ

**ముంబై, డిసెంబరు 24:** ప్రజల్లో బీమాపై ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతోంది. ఒకప్పటితో పోలిస్తే బీమా పాలసీలు తీసుకునే వారి సంఖ్యా వృద్ధి చెందుతోంది. అయితే, ఫలానా స్నేహితుడు చెప్పాడనో, తెలిసిన కంపెనీ అనో బీమా పాలసీలు తీసుకోవడం సరైనది కాదనేది నిపుణులు చెప్పేమాట. ఒక బీమా సంస్థను ఎంచుకునేటప్పుడు చూసే అంశాల్లో క్లెయిమ్ టు సెటిల్మెంట్ రేషియో కూడా చూడాలంటారు. అంటే తమవద్దకు వచ్చిన వాటిలో ఎన్నింటిని పరిష్కరించాయి? పరిష్కరించిన వాటిలో ఎన్నింటిని తిరస్కరించాయో ఈ రేషియో తెలుపుతుంది. కాబట్టి తక్కువ తిరస్కరణలు కలిగిన కంపెనీని ఎంచుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తుంటారు. అలా, అతి తక్కువ క్లెయిమ్లను తిరస్కరించిన కంపెనీల జాబితాతో ప్రభుత్వరంగ సంస్థ అయిన న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ అగ్రస్థానంలో నిలిచింది. బీమా నియంత్రణ సంస్థ ఐఆర్డీఏఐ సూచనల మేరకు ప్రతి బీమా కంపెనీ తమ క్లెయిమ్ సెటిల్మెంట్లను, తిరస్కరణలకు సంబంధించిన డేటాను తమ వెబ్సైట్లో పొందుపరచాల్సి ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్, మోటార్ ఓన్ డ్యామేజీ ఇన్సూరెన్స్ విభాగంలో న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ ముందువరుసలో నిలిచింది. హెల్త్ ఇన్సూరెన్స్ కేటగిరీలో కేవలం 0.2 శాతం క్లెయిమ్లను మాత్రమే న్యూ ఇండియా తిరస్కరించిందని ఐబీఏఐ పేర్కొంది. ఈ విషయంలో ప్రైవేటు రంగానికి చెందిన హెచ్‌ఎఫ్సీ ఎర్గో 2.9శాతం, ఫ్యూచర్ జనరాలి 3.8శాతం, ఆదిత్య బిర్లా హెల్త్ 3.9శాతం, శ్రీరామ్ 4.6శాతం ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయని తెలిపింది.



# టాక్స్ రిటర్నులకు 31 డెడ్‌లైన్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** గత ఆర్థిక సంవత్సరం 2023-24 (అసెస్మెంట్ ఇయర్ 2024-25)కి సంబంధించి ట్యాక్స్ రిటర్న్ దాఖలు చేసేందుకు గడువు జులై 31తో ముగిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఈ గడువులోపు ఫైల్ చేయని వారికి, ఏదైనా తప్పులు ఉంటే సవరించుకునేందుకు డిసెంబర్ 31, 2024 వరకు అవకాశం ఉంది. దీనినే బిలేటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ అని కూడా అంటారు. ఇందులో నామమాత్రంగా జరిమానాల చెల్లింపులు, బకాయిలపై వడ్డీ చెల్లించి ఐటీఆర్ దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ గడువు మిస్సైయితే ఎలా? ఎలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందో చూద్దాం. రూ.5 లక్షల లోపు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం ఉన్నవారు రూ.1,000, రూ.5,000 కంటే ఎక్కువ ఆదాయం ఉన్న వారు రూ.1,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఇంకా, ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని వివిధ సెక్షన్లు 234 కింద వడ్డీ వసూలు చేయబడుతుంది. అయితే, మీరు డిసెంబర్ 31 గడువును తప్పిస్తే, మీరు భారీమూల్యం చెల్లించవలసి ఉంటుంది. ఈ వ్యవధి తర్వాత ప్రత్యేక అధికారంతో రిటర్న్ పంపినప్పటికీ వాపసు జారీ చేయబడదు. అంటే మీరు పన్నులు చెల్లిస్తారు. నష్టపరిహారంతోపాటు జరిమానాలు, వడ్డీ కూడా చెల్లించాలి. మీరు మీ దరఖాస్తును ఆలస్యంగా సమర్పించినట్లయితే, చేయాల్సిందల్లా కొత్త పన్ను పద్ధతిని ఎంచుకోవడం.




# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఈ ఉదయం లాభాల్లో కాడిన సూచీలు, ఆఖర్లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం, పీఎస్ యూ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. బుధవారం క్రిస్మస్ సందర్భంగా సెలవు కావడంతో మళ్లీ గురువారమే మార్కెట్లు తెరుచుకుంటున్నాయి. సెన్సెక్స్ ఉదయం 78,707.37 పాయింట్లు (క్రితం ముగింపు 78,540.17) వద్ద లాభాల్లో సూచిక. మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,877,36 వద్ద గరిష్టాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. చివరికి 67.30 పాయింట్ల నష్టంతో 78,472,87 వద్ద ముగిసింది. నిఫ్టీ 25.80 పాయింట్ల నష్టంతో 23,727.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 9 పైసలు క్షీణించి 85.20 ఆల్టైమ్ కనిష్ఠానికి చేరింది. డాలరు బలపడడం, దేశీయ స్టాక్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, ఐటీసీ, నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. పవర్గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టైటాన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73.17 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2631 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# రుణపరపతి విధానాలకు సంస్కరణలే కీలకం

**ముంబై, డిసెంబరు 24:** ప్రాధాన్యత రంగాల రుణాలకు (పీఎస్ఎల్) సంబంధించిన విధానాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని పరిశ్రమల సమాఖ్య సీఐఐ ప్రకటించింది. డిజిటల్ సౌకర్యాలు, పర్యావరణహిత ప్రాజెక్టులు, ఆరోగ్య సంరక్షణ, వినూత్న ఉత్పత్తుల తయారీ వర్ధమాన రంగాలు, అత్యధికంగా ప్రభావం చూపగల పరిశ్రమలను కూడా ఈ జాబితాలో చేర్చాలని ప్రతిపాదించింది. కొత్తగా డెవలప్‌మెంట్ ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్ల (డిఎఫఐ) ఏర్పాటు చేసే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యున్నత స్థాయి కమిటీని వేసి అవకాశాలను పరిశీలించాలని సిఐఐ పెర్కొంది. ఇప్పటికి నిర్దిష్ట రంగాల అవసరాలను ప్రస్తుతం ఉన్న సిడ్బీ, నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఆన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్) మొదలైనవి తీరుస్తున్నాయని సిబం వివరించింది. పీఎస్ఎల్ విజయవంతమైనప్పటికీ, అది మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దానికి తగ్గ సవరణలు చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 30 శాతం ఉన్నప్పుడు పీఎల్ విపోయింపు 18 శాతం మంది ప్రస్తుతం ఏ రంగం వాటా 14 అడ్డుకున్నప్పుడు కూడా అని కొనసాగుతోం దని సీబలం వృద్ధికి భారీగా తోడ్పడగలిగి మౌలిక రంగం, సున్నా తయారీకి పీఎస్ఎల్ రంగాగణనంత ప్రాధాన్యత లభించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.